ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

12.7.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 39 | పేజీలు : 20 Pages : 20 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను



జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944
7897222788 - 7897222789



02

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

హిందీ నేర్చుకోవడంతో లాభమే
హిందీ దివస్‌లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్

# యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం



రోహిత్ వేములను అడ్డుకున్న వారికి అందలం

బెదరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బీజేపీ పదవి
దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
ఢిల్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

**న్యూఢిల్లీ :** రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 2 లో

## మాదంతా టీమ్ వర్క్

కర్ణాటక తరహాలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదు
అంతా కలసి ముందుకు సాగుతున్నాం: భట్టి

02



## బలూచీలో దారుణం

9 మంది ప్రయాణికుల కాల్చివేత

.. వివరాలు 4లో

## సత్ఫలితాలు ఇచ్చిన బడిబాట

ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ హర్షం

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బడిబాట కార్యక్రమం సత్ఫలితాన్ని ఇచ్చింది. ఎందరో పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరారు. వివిధ తరగతుల్లో మొత్తం 3.68 లక్షల మంది విద్యార్థులు సర్కారు బడుల్లో చేరారు.



02



## మోహన్ భగవత్ 75 ఏళ్ల రిటైర్మెంట్ వ్యాఖ్యలు

మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు
భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్

.. వివరాలు 4లో



## అర్హులందరికీ రేషన్ కార్డులు

14న ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ

తెల్ల రేషన్ కార్డుదారు లందరికీ సన్న బియ్యం
రాష్ట్ర జనాభాలో 84% మందికి లబ్ధి
ఎస్సి వర్గీకరణ, బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ తోనే
యావత్ భారత దేశంలోనే మొ ట్టమొదటి సారిగా కులగణన
ముఖ్యమంత్రి సభకు సన్నద్ధం కావాలన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్‌రావు



02

కేబినేట్ నిర్ణయాలు.. అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత
కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పలతడక
విమర్శలు గుప్పించిన మాజీమంత్రి



## భద్రాద్రి ఈవోపై దాడి దుర్మార్గం

ఘటనపై బీజేపీ స్పందించకపోవడం దారుణం: కేటీఆర్

02



## ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం

భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా
లక్ష్యాలను ఛేదించడంలో భారత్ అసమాన ప్రతిభ
ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో అజిత్ ధోవల్

.. వివరాలు 4లో

## ఢిల్లీలో వరుసగా రెండో రోజూ ప్రకంపనలు

.. వివరాలు 4లో



## ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు

### హిందుత్వ రక్షణకే బీజేపీలో చేరా

పదవి ఆశించి రాజీనామా చేయలేదు
చివరి శ్వాస వరకు హిందుత్వ కోసం పోరాడుతా
ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పష్టీకరణ

02

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి

ఆర్డినెన్స్ తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నా..



03

బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు.



## బీసీ రిజర్వేషన్లతో నీకేం సంబంధం

నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
కవిత ప్రకటనలపై పీసీసీ చీఫ్ ఎద్దేవా

.. వివరాలు 2లో



## టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

02

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

# సత్ఫలితాలు ఇచ్చిన బడిబాట

## ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ హర్షం



**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బడిబాట కార్యక్రమం సత్ఫలితాన్ని ఇచ్చింది. ఎందరో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. వివిధ తరగతుల్లో మొత్తం 3.68 లక్షల మంది విద్యార్థులు సర్కారు బడుల్లో చేరారు. ఈ విషయంపై సిఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలను జత చేసి ఆయన ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని తెలియజేశారు. పదేళ్ల చీకట్లను పారదోలి... ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు వెలుగుతున్నాయి. పేద బిడ్డల చదువుల గుడులు అక్షర మంత్రోశ్చారణలతో పవిత్రతను సంతరించుకున్నాయి. సర్కారు బడికి గత పాలకులు వేసిన తాళాలు బద్ధలవుతున్నాయ. పాఠశాలల్లో కనిపిస్తోన్న ఈ గుణాత్మక మార్పు తెలంగాణ భవిష్యత్ గమనానికి సంకేతం. ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనం. ఈ అక్షర యజ్ఞంలో చేతులు కలిపిన ప్రతి ఒక్కరికి నా అభినందనలు' అంటూ సిఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

### కేబినేట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత

### కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక: మాజీమంత్రి హరీష్‌రావు



**హైదరాబాద్,జూలై 11 :** కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టులని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్టులను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

# కల్తీకల్లు బాధితుల్లో కిడ్నీ పేషెంట్లు

### కిడ్నీలు పనిచేయని వారు 9మంది.. హెల్త్ బులిటెన్ విడుదల చేసిన నిమ్స్

**హైదరాబాద్,జూలై 11 :** కల్తీకల్లు కారణంగా చికిత్స పొందుతున్న బాధితుల హెల్త్ బులిటెన్‌ను నిమ్స్ వైద్యులు విడుదల చేశారు. చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితులు సంఖ్య పెరుగుతోందని.. కిడ్నీ పనిచేయని వారి సంఖ్య 9 మందికి చేరిందని తెలిపారు. మరో ఇద్దరు బాధితులకు కూడా డయాలసిస్ చేయాల్సి పరిస్థితి ఉన్నట్లు- వెల్లడించారు. చికిత్స పొందుతున్న వారిలో 11 మంది ఆరోగ్యంగా నిలకడగా ఉన్నట్లు- వైద్యులు వెల్లడించారు. ఇంకో 12 మందిని అబ్జర్వేషన్లో ఉంచి చికిత్స అందిస్తున్నామని బులిటెన్లో పేర్కొన్నారు. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు- తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని(గురువారం) తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు- చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

# యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

మొదటి పేజీ తరువాయి

విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం



చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుశీల్ కుమార్కు డిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- అయన వ్యాఖ్యానించారు.

# మాదంతా టీమ్ వర్క్

### పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదు

### అంతా కలసి ముందుకు సాగుతున్నాం: భట్టి

**న్యూఢిల్లీ,జులై :** తెలంగాణలో సమర్థంగా ప్రభుత్వ పనితీరు ఉందని, పథకాల అమలు సాగుతోందని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సిఎం రేవంత్ సహా మంత్రులంతా టీమ్ వర్క్ చేస్తున్నారని అన్నారు. కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి నేతల మాటలు మితిమీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు. రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం. సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది. మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫోర్త్ సిటీ- పనులు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుంది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు. సిగాచీ ప్రమాదంపై విచారణకు ఆదేశించాం. ఇటీ-వల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు' అని భట్టి విక్రమార్క తెలిపారు.

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు




మొదటి పేజీ తరువాయి

చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ వివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్‌నారు.. 31 శాతం సినిమాలు హిందీలో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన రాజ్యసభ డిప్యూటీ-ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

# భద్రాద్రి ఈవోపై దాడి దుర్మార్గం

### ఘటనపై బీజేపీ స్పందించక పోవడం దారుణం: కేటీఆర్



**హైదరాబాద్,జులై11 :** భద్రాద్రి ఇవోపై దాడిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఖండించారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని పురుషోత్త పట్నం లో ఉన్న భద్రాద్రి దేవస్థాన భూముల్లో జరుగుతున్న ఆక్రమణలను, పక్కా భవన నిర్మాణాలను అడ్డుకునేందుకు వెళ్లిన ఆలయ కార్యనిర్వహణ అధికారిణి పైనా, 30 మంది సిబ్బందిపైనా ఆ గ్రామస్తులు మంగళవారం కర్రలతో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. భద్రాద్రి ఆలయ ఈవోపై దాడి జరిగిన ఘటనపై బీజేపీ రాచమంద్రా నోరు తెరవరేం..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రాములోరి భూములను ఆక్రమించుకుంటోంటే మాటైనా మాట్లాడరేం? మీ భాగస్వామి ప్రభుత్వం చెరలో ఉన్నాయని వదిలేస్తున్నారా? లేక ఈసారి మొత్తం భద్రాద్రినే గంపగుత్తగా వారి చేతిలో పెడదామనుకుంటున్నారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఓట్ల కోసమే చేసే మీ రామజపాలను, సీట్ల కోసమే వేసే మీ దొంగ నాటకాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. మోదీతో మాట్లాడతారో, మీ దోస్తు దగ్గర మోకరిల్లుతారో మీ ఇష్టం.. భద్రాద్రిని కాపాడండి.. ఆక్రమణల చెర నుంచి విడిపించండి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

### కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్



**తిరుమల,జూలై11 :** టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 12 జూలై 2025 హైదరాబాద్


# అర్హులందరికీ రేషన్ కార్డులు

**14న ముఖ్యమంత్రి చేతుల మీదుగా పంపిణీ**
**తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం**
**రాష్ట్ర జనాభాలో 84% మందికి లబ్ది**
**ఎస్సి వర్గీకరణ, బి.సి లకు 42 శాతం**
**రిజర్వేషన్లు కాంగ్రెస్ తోనే**
**యావత్ భారత దేశంలోనే**
**మొ ట్టమొదటి సారిగా కులగణన**
**ముఖ్యమంత్రి సభకు సన్నద్ధం**
**కావాలన్న మంత్రి ఎన్.ఉత్త మ్**



**సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన నిరుపేద లం దరికీ తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయనున్నామని రాష్ట్ర నీటిపారు దల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రక టించారు. తెల్ల రేషన్ కార్డుదారు లందరికీ ఒక్కొక్కరికి 6 కిలోల చొ ప్పున ఉ చితంగా నాణ్యమైన సన్న బియ్యం అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అ త్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తె ల్ల రేషన్ కార్డుల పంపిణీని సూర్యపే ట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి లో ఈ నెల 14 న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న విషయం విదితమే. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ము ఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ల తో పాటు మంత్రివర్గ సహచరులు హాజరుకానున్న తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను ఆ యన శుక్రవారం పరిశీలించారు. అనంతరం జరుప తలపెట్టిన బహి రంగ సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించడంతో పాటు తిరుమల గిరి కేంద్రంలో జరిగిన నియోజకవర్గ స్థా యి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నా హక సమావేశంలో సహచర మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ తో రాష్ట్ర జనాభా లో 84% మంది లబ్ధిదారులకు ప్ర యోజనం చేకూరనుందన్నారు. తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్ర క్రియ ఓ చారిత్రాత్మక నేపద్యం అని అది తనకు జన్మనిచ్చిన తుంగతుర్తి నియోజకవర్గం నుండే ప్రారంభం కా వడం మహదానందంగా ఉందన్నా రు. అంతకు ముందు ఉగాది పర్వ దినం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రా రంభం అయిన సన్న బియ్యం పం పిణీ కార్యక్రమం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నుండి కావ డం తనకు గొప్ప అనుభూతిని మి గిల్చిందన్నారు. నిరుపేద లకు ఆహార భద్రత కల్పిం చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకే దక్కుతుందన్నా రు. సోనియా గాంధీ చేసిన చట్టాన్ని రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సమ యంలో ఇచ్చిన మాటను నిలబెట్టు కున్నామన్నారు. అర్హులైన వారం దరికీ తెల్ల రేషన్ కార్డుల మంజూరు తో పాటు లబ్ధిదారులకు ఒక్కొక్క రి కి 6 కిలోలు నాణ్యమైన సన్న బి య్యం ఉచితంగా పంపిణీ చేయ డా నికి మించిన సంతృప్తి ఏముంటుం దని ఆయన ప్రశ్నించారు. నిరుపేద లకు కడుపు నిండా అన్నం పెట్టాలి అన్నదే ప్రభుత్వ సంకల్పమని అం దుకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉ చితంగా పంపిణీ చేయడమే త గి న నిర్ణయమని ఆలోచించి అమలు లోకి తెచ్చామన్నారు. ఆందుకు సరిపడా సన్న బియ్యం ది గుబడిని ప్రోత్సాహించేందుకు గాను వ్యవసాయ చరిత్రలోనే ముందెన్న డూ లేని విదంగా సన్న బియ్యం పం డించిన వారికి క్వింటా ఒక్కింటికీ 5 00 రూపాయలు బోనస్ ఇచ్చి మరీ సన్న బియ్యం దిగుబడిని పెంపొం దించామన్నారు. పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో కొత్త తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయక పోగా ఉన్న రేష న్ కార్డులలో కొత్త సభ్యుల చేరికను కుడా చేపట్ట లేకపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన మీదట నే బలహీన వర్గాల నుండి వస్తున్న కులగణన డిమాండ్ కు పచ్చ జెం డా ఊపి పారదర్శకంగా పూర్తి చేశా మన్నారు. యావత్ భారత దేశం లోనే కులగణన చేపట్టిన ఏకైక రా ష్ట్రం తెలంగాణయో అని అది కుడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రా ష్ట్రమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భోనగిరి లోకసభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక శాస నస భ్యులు మందుల సామ్యో ల్, యం. ఎల్.సి శంకర్ నాయక్,డిసిసి అధ్య క్షులు చెవిటి వెంకన్న యాదవ్, సంజీవ్ రెడ్డి పాల్గొ న్నారు.

### సభ సక్సెస్ కు సన్నద్ధం కావాలి

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీతో పాటు తిరుమ లగిరి లో జరుపతలపెట్టిన ముఖ్య మంత్రి సభ విజయవంతానికి లీ డర్,క్యాడర్ సన్నద్ధం కావాలని మం త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపుని చ్చారు.నియోజకవర్గ పరిధిలోని మండల కాంగ్రెస్ అద్యక్షులు,గ్రామ కమిటీ అధ్యక్షులు ఇతర బాద్యుల తో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పాల్గొననున్న సభ ఏర్పాట్లను ఆ యన పరిశీలించారు.

## బీసీ రిజర్వేషన్లతో నీకేం సంబంధం



**నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు**
**కవిత ప్రకటనలపై పీసీసీ చీఫ్ ఎద్దేవా**

**హైదరాబాద్,జులై 11 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ–పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు కవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు–కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళు_న్నట్టు– చెప్పారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

### పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు

**హైదరాబాద్,జులై 11 :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని, అందుకే రాజీనామా చేసినట్టు పేర్కొన్నారు.తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతమంది పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు మద్దతు ప్రకటించిన ముగ్గురు కౌన్సిల్ మెంబర్స్‌ను బెదిరించారని ఆయన అప్పట్లో ఆరోపించారు. తనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేయనివ్వలేదని.. ప్రెసిడెంట్ ను ఎవరిని చేయాలో ముందే నిర్ణయించుకున్నప్పుడు ఎన్నికలు ఎందుకు..? అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు.

### హిందుత్వ రక్షణకే బీజేపీలో చేరా

**పదవి ఆశించి రాజీనానామా చేయలేదు**
**చివరి శ్వాస వరకు హిందుత్వ కోసం పోరాడుతా**
**ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పష్టీకరణ**



**హైదరాబాద్,జులై 11 :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాజాసింగ్ స్పందించారు. హిందుత్వాన్ని రక్షించాలనే లక్ష్యంతో బీజేపీలో చేరానని.. ఏ పదవి, అధికారం ఆశించి రాజీనామా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు హిందూ సమాజ హక్కుల కోసం తన గళం వినిపిస్తూనే ఉంటానని రాజాసింగ్ ట్వీట్ చేశారు. సరిగ్గా 11 సంవత్సరాల క్రితం నేను భారతీయ జనతా పార్టీలో చేరాను. ప్రజలకు సేవ చేయడం, దేశానికి సేవ చేయడం, హిందుత్వాన్ని రక్షించడం అనే లక్ష్యంతో నేను బీజేపీలో చేరాలని నిర్ణయించుకున్నాను. బీజేపీ నన్ను నమ్మి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గోషామహల్ నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. ఇందుకు బీజేపీ నాయకత్వానికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నా రాజీనామాను ఆమోదించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు– చేయాలనే కలతో పగలు, రాత్రి పని చేస్తున్న లక్షలాది మంది బీజేపీ కార్యకర్తల బాధను నేను ఢిల్లీకి తెలియజేయలేకపోవచ్చు. నేను ఈ నిర్ణయం ఏ పదవి, అధికారం లేదా వ్యక్తిగత ఆసక్తి కారణంగా తీసుకోలేదని స్పష్టం చేయాలనుకుంటు–న్నాను. నేను హిందుత్వానికి సేవ చేయడానికి పుట్టాను. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పని చేస్తూనే ఉంటాను. హిందుత్వం, జాతీయత, సనాతన ధర్మాన్ని రక్షించడానికి నేను ఎల్లప్పుడూ పూర్తి భక్తి, నిజాయితీతో పని చేస్తాను. నా చివరి శ్వాస వరకు సమాజ సేవ, హిందూ సమాజ హక్కుల కోసం నా గొంతుకను వినిపిస్తూనే ఉంటాను. జై శ్రీ రామ్' అంటూ రాజాసింగ్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ప్రశాంతవాతావరణంలో బోనాలు

**ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష.. 13న సిఎం ప్రత్యేక పూజలు**



**హైదరాబాద్,జులై 11 :** ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ. గొప్పగా చేసుకుందాం. బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటు–న్నాం. 13న తెల్లవారుమున 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు– చేశాం. భక్తులు క్యూ లైన్‌లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు– చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నాం. భక్తులకు తాగునీరు అందించేందుకు జీహెచ్‌ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు– చేస్తున్నారని చెప్పారు. ఉజ్జయిని మహాకాళి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన తలసాని.. మాజీ ఎమ్మెల్యే ప్రసూనతో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు సరదాగా మాట్లాడారు. సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ మహంకాళి ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనదారులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గంలోనే వాహనదారులు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీసులు. జులై 13న సీఎం రేవంత్ రెడ్డి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు– పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు– చేసిన ప్రజల సహకారం అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు– చేశామన్నారు. లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవని చెప్పారు. ప్రజల మంచికొరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బోనాల పండగ సందడి కొనసాగుతోంది..రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బోనాల పండగ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకుంటారు. నెలరోజుల పాటు– జరిగే ఈ ఉత్సవాలతో నగరంలో అధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటు–ంది. గోల్కొండ, లాల్ దర్వాజ, ఉజ్జయిని అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆదివారం జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలతో పాటు– వైన్స్ లు కూడా క్లోజ్ చేయాలని ఆదేశించారు.

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

### రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి



**హైదరాబాద్,జులై 11 :** బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్–9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## హామీని అమలు చేస్తున్న ప్రభుత్వం మాది: పొన్నం

**హైదరాబాద్,జులై 11 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు– బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# మానవ వనరుల వినియోగంలో వైఫల్యం!

జనాభా పెరుగుదల అన్నది అభివృద్ధికి సూచిక కానేకాదు. జనాభా వల్ల వనరులు తగ్గుతాయి. ఆర్థిక భారం పడుతుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో జనాభా వల్ల ఖజానాపై అత్యధిక భారం పడుతుంది. ఎందుకంటే వీరందరికి పెన్షన్లు ఇవ్వాలి. కిలోరూపాయి బియ్యం పథకం అమలు చేయాలి. ఇంట్లో ఎందరు ఉంటే అంతమందికి బియ్యం ఇవ్వాలి. ఎందరుంటే అంతమందికి పెన్షన్లు ఇవ్వాలి. వీరుమాత్రం దర్జాగా ప్రభుత్వ పథకాలతో కాలక్షేపం చేస్తూ బలాదూర్‌గా తిరుగుతున్నారు. ఇప్పటికే ఏ రంగంలోనయినా కూలీల కొరత తీవ్రంగా ఉంది. జనాభా ఉన్నాకూలీలు దొరకని దేశం ఒక్క భారత్ మాత్రమే అయివుంటుంది.

జనాభాను ఉపయోగించి వస్తూత్పత్తి చేసి, ఎగుమతులు చేయడం ద్వారా పటిష్ట ఆర్థిక విధానాలు అమలు చేసే ప్రణాళికలు భారత దేశంలోని ప్రభుత్వాల వద్ద లేవు. చైనాలాంటి దేశాలు అధిక జనాభాను కూడా ఆర్థిక ఉత్పత్తికి కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నాయి. ప్రజలందరికి పని కల్పించి, వారితో వస్తూత్పత్తిని ప్రోత్సహిస్తున్నారు. దాంతో విదేశాలకు ఎగుమతులు పెంచి ఆర్థికంగా బలపడుతున్నారు. కానీ భారత్‌లో అది సాధ్యం కావడం లేదు. ఇప్పటికే వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. పనులు చేసేందుకు ఎవ్వరూ ముందుకురావడంలేదు. పనిచేయకున్నా పస్తులుండే పరిస్థితులు లేవు. ఎందుకంటే ప్రభుత్వం ఏదోరకంగా ఏదో ఒక పథకంతో ఆదుకుంటోంది. లేదా రాజకీయ పార్టీల జెండాలు మోస్తే వారే మందు, బిర్యానీలు సరఫరా చేస్తుంటారు. ఇలా మానవవనరులను వృథా చేసుకుంటున్న ఏకైక దేశం భారత్ మాత్రమేనని చెప్పడంలో వెనకాడాల్సిన పనిలేదు. దీనికంతటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అందువల్ల వారు పనిచయడానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వ పథకాలు ఏవేవి వస్తున్నాయో లెక్కలు కట్టి మరీ రాబట్టు కుంటున్నారు. దీంతో వారు కాయకష్టం చేయడానికి ఇష్టపడడం లేదు. భారతదేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా ప్రతిరంగంలోనూ కార్మికుల కొరత ఉంది. అందరూ వైట్ కాలర్జాబ్‌లే చేయాలనుకుంటున్నారు. స్వయం ఉపాధి రంగాలపై శ్రద్ధ చూపడం లేదు. ఆయా రంగాలకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాలు ఉండడం లేదు. ఉదాహరణకు కోళ్ల పెంపకానికి డిమాండ్ ఉంది. అలాగే పాడిపరిశ్రమకునిత్యం డిమాండ్ ఉంది. గొర్రెలు, చేపల పెంపకానికి కూడా డిమాండం ఉంది. ఈ రంగాల్లో స్వయం సమృద్ధితో ఉపాధి పొందవచ్చు. కానీ యువత అందుకు సిద్దంగా లేదు. ఈ క్రమంలో జనాభా పెరగాలని రష్యా లాంటి దేశాలు ఆరాటపడు తున్నాయి. భారత్ లాంటి దేశాలు వద్దు బాబోయం అంటున్నాయి. కొన్ని దేశాలు ఇప్పటికే అధిక జనాభాతో సతమతమవుతూ..జనాభా నియంత్రణ చర్యలు పాటిస్తున్నాయి. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణను కఠినంగా అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు ఆ నిబంధనను సడలిస్తున్నాయి. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. జనాభా పెరగాలని ఏపి సిఎం చంద్రబాబు లాంటి వారు కోరుకుంటున్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యమిస్తుండగా, దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు కారణమని తెలుస్తున్నది. జనాభా పెరగాలంటున్న చంద్రబాబు లాంటి వారివద్ద సరైన ప్రణాళికలు లేవు. ఉన్న జనాభాను ఎలా వినియోగించుకోవాలో తెలియదు. ఇప్పటికే ఖజానా భారంగా మారినా ఊరూరా పెన్షన్ల పంపిణీని జాతరలా కొనసాగి స్తున్నారు. ఇదంతా

కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తున్నదే తప్ప మరోటి కాదు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే దేశంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు. వస్తూత్పత్తని పెంచవచ్చు. వ్యవసాయక దేశమైన భారత్‌లో తిండిగింజలను పండించవచ్చు. వనరులను ఉపయోగించుకుని వ్యవసాయంలో ఆర్థిక విప్లవం తీసుకుని రావచ్చు. కానీ ఇలా ఆలోచన చేసే నేతలు దేశంలో లేరు. 140 కోట్ల జనాభాతో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణంపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది. వనరులను దెబ్బతీస్తుంది. పర్యావరణ విధ్వంసానికి కారణం అవుతుంది. అయితే సమర్థవంత మైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జనాభాను ఉపయోగించుకోవడం అన్నది నేతల సమర్థతకు పరీక్ష లాంటిది. అధిక జనాభా ఉన్నా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో అభివృద్ధిపథంలో దూసుకు పోతున్నాయి. అందుకు చైనా మన కళ్లముందు కనిపిస్తున్న ఉదాహరణ. అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రపంచంలో జనసాంద్రత పరంగా సింగపూర్ మూడో స్థానంలో ఉంది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు కాగా, చదరపు కిలోమీటర్‌కు 8,595 మంది నివసిస్తున్నారు. అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా ఉంది. జనసాంద్రత పరంగా చైనా ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని అమలు చేసి, దాదాపు 40 కోట్ల జనాభాను నియంత్రించింది. ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతం గా ఉపయోగించింది. ఫలితంగా చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో 35 ఏళ్లలోపు యువ జనాభా 65 శాతం ఉంది. ఈ జనాభాను పనివిధానంలోకి మారిస్తే అద్భుతాలు సాధించవచ్చు. ఇది సరైన ప్రణాళికతో ఆర్థిక వృద్ధికి దోహదపడు తుంది. ఎగుమతి ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా యువ జనాభాను ఉత్పాదక శక్తిగా మార్చవచ్చు. అయితే ఇప్పటి వరకు ఏ రాష్ట్రం లేదా కేంద్రం ఇలాంటి ఆలోచనలు చేయలేదు. ప్రజాస్వామ్యంలో ఓటు ప్రధానం కనుక అటువైపే ప్రణాళికలు ఉంటున్నాయి. ఈ దుస్థితి పోవాలంటే జనాభాను తగ్గించుకోక తప్పదు.

# ఇంధన సరఫరా స్విచ్‌లు ఆఫ్ అయ్యాయా

## ఎయిరిండియా ప్రమాదంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం

**వాషింగ్టన్ :** ఎయిర్ ఇండియా విమానం ఏఐ-171 ప్రమాదంలో ఇంధన సరఫరా స్విచ్‌లను ఆఫ్ చేసినట్లు సందేహాలను వ్యక్తంచేస్తూ అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. విమానం గాల్లోకి ఎగిరే సమయంలో స్విచ్‌లు సాధారణంగానే ఉన్నట్లు వాల్‌స్ట్రీట్ చెబుతోంది. అవి ఎలా ఆఫ్ అవుతాయనే విషయాన్ని నిపుణులు స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. వీటిని ఉద్దేశపూర్వకంగా ఆపారా..? తిరిగి ఆన్ చేయడానికి ప్రయత్నించారా అనే అంశాన్ని వారు స్పష్టంగా చెప్పలేకపోతున్నారని వెల్లడించింది. స్విచ్‌లు ఆఫ్ అయితే మాత్రం ర్యాట్ ఎందుకు యాక్టివేట్ అయిందో చెప్పే అవకాశం ఉంది. అమెరికా అధికారుల అంచనాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని వెల్లడించింది. విమానంలోని జీఈ సంస్థకు చెందిన రెండు జెట్ ఇంజిన్లు సక్రమంగానే పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఇంధనం సరఫరా చేసే స్విచ్‌లు ఆఫ్ అయి ఉంటాయని అమెరికా నిపుణులు అభిప్రాయపడుతున్నట్లు- పేర్కొంది. దీంతో టేకాఫ్ అయిన వెంటనే హఠాత్తుగా విమానం థ్రస్ట్‌ను కోల్పోయి ఉండొచ్చని పేర్కొంది. సాధారణంగా విమానం ఇంజిన్లను స్టార్ట్ చేయడం లేదా షట్‌డౌన్ చేయడానికి, కొన్ని అత్యవసర సందర్భాల్లో రీసెట్ కోసం వాడుతుంటారు. మరోవైపు భారత్‌కు చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రస్తుతం దీనిపై దర్యాప్తు చేస్తోంది. ప్రాథమిక నివేదిక అతిత్వరలో విడుదల కావచ్చన్న అంచనాలు ఉన్నాయి. అమెరికా నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ ప్రస్తుతం భారత దర్యాప్తునకు సహకారం అందిస్తోంది. అయితే, భారత ప్రభుత్వం ఇతర దేశాలకు డేటాను షేర్ చేయడంలో అభిప్రాయబేధాలున్నట్లు- వాల్‌స్ట్రీట్ చెబుతోంది. ఈ ప్రమాదంపై అమెరికా అధికారులు ఆ పత్రికతో మాట్లాడుతూ విమానం మోడల్, లేదా జీఈ ఇంజిన్లతో దుర్ఘటనకు సంబంధం లేదని దర్యాప్తు సూచిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు ఎఫ్ఏఏ లేదా బోయింగ్, జీఈలు ఎటువంటి సర్వీస్ బులెటిన్‌ను విడుదల చేయలేదన్నారు. మరోవైపు వైమానిక రంగానికి చెందిన పత్రిక 'ది ఎయిర్ కరెంట్' కూడా ఈ ప్రమాద దర్యాప్తు మొత్తం ఇంధన కంట్రోల్ స్విచ్‌ల చుట్టూనే తిరిగినట్లు పేర్కొంది. దర్యాప్తు ముందుకుసాగే కొద్దీ చేరే కొత్త సమాచారంతో



ఈ అంచనాలు, అభిప్రాయాలు మారుతుంటాయని వెల్లడించింది.

ఈ ప్రమాదంపై ఇప్పటివరకు జరిపిన విశ్లేషణ, దర్యాప్తు ఆధారంగా ఏఏఐబీ ప్రాథమిక నివేదిక రూపొందించింది. దాన్ని కేంద్ర పౌరవిమాన మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత ఇతర అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. జూన్ 12న ఈ దుర్ఘటన చోటుచేసు కోగా.. ఆ మరుసటిరోజే ప్రమాదంపై దర్యాప్తునకు ఏఏఐబీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు-చేసింది. దీనికి ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ నేతృత్వం వహిస్తుండగా.. ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, అమెరికాకు చెందిన నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ప్రమాదానికి గురైన విమానం నుంచి సేకరించిన బ్లాక్‌బాక్స్‌లను ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

# రష్యా నుంచి చమురు దిగుమతులు

**ఓ రకంగా ప్రపంచ ఆర్థికానికి మేలు జరిగింది**

**కేంద్ర పెట్రోలియ శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి**




**న్యూఢిల్లీ :** రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్ ప్రపంచానికి మేలు చేసిందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి తెలిపారు. ఓరకంగా భారత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మేలు చేసిందని అన్నారు. లేదంటే అంతర్జాతీయ మార్కెట్లో ధరలు ఆకాశన్నంటేవని తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగిస్తున్న రష్యాపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ మాస్కో నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై అప్పట్లో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపై భారత్ ఎప్పటికప్పుడు స్పష్టతనిస్తూనే ఉంది. తాజాగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి దీనిపై మరోసారి స్పందించారు. రష్యా చమురును ఎన్నడూ ఆంక్షల పరిధిలోకి తీసుకురాలేదు. కేవలం దాని ధరపై మాత్రమే పరిమితి విధించారు. ప్రపంచ చమురు సరఫరా గొలుసు ఎలా ఉంటుందన్న వాస్తవం చాలామందికి తెలుసు. రష్యా నుంచి డిస్కౌంట్లో వచ్చిన చమురును భారత్ కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ మార్కెట్లకు మేలే జరిగింది. లేదంటే చమురు ధరల మోత మోగేదని పురి అన్నారు. సాధారణంగా రష్యా రోజుకు 9 మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేస్తోంది. ప్రపంచంలోని అతిపెద్ద ముడిచమురు ఉత్పత్తిదారుల్లో మాస్కో ఒకటి. ఇక, ప్రపంచవ్యాప్తంగా రోజుకు 97 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అవుతోంది. ఆంక్షల కారణంగా ఇందులో 9 మిలియన్ బ్యారెళ్ల సరఫరా ఒక్కసారిగా ఆగిపోతే.. ప్రపంచ వినియోగంలో 10శాతం తగ్గించుకోవాల్సి వస్తుంది. అది అసాధ్యం. అప్పుడు సరఫరా తగ్గడంతో బ్యారెల్ చమురు ధర 120-130 డాలర్లకు పెరిగేదని కేంద్రమంత్రి వివరించారు. ఎనర్జీ మార్కెట్‌ను అర్థం చేసుకోలేనివారే ఇలాంటి అంశాలపై మాట్లాడతారని ఆయన దుయ్యబట్టారు.

# అహంకారమే పతన హేతువు!


**(ఆధ్యాత్మిక చింతన )**

ప్రతి వ్యక్తీ గొప్పవాడు కావాలని కలలు కంటుంటాడు. కొందరు విశేషంగా ధనం సంపాదించి, తాము గొప్పవారమనే భ్రమతో గర్విస్తారు. మరికొందరు హోదా లభించగానే అధికార దర్పం, అహంకారం ప్రదర్శిస్తారు. ఇది సహజం. కానీ, అందరికన్నా గొప్పవాడు కావాలని కొందరు ఆరాటపడతారు. అలా కావటానికి చేతనైన అన్ని రకాల విధానాలూ అనుసరిస్తారు. అడ్డదారులు తొక్కుతారు. అవినీతికి సిద్ధపడతారు. అనాయాసంగా, నిస్సంకోచంగా అబద్దాలు ఆడతారు. ఇది కూడా ఆధిక్యతాభావం వల్లనే! కొందరు తమకంటే అందరూ తక్కువ స్థాయిలోనే ఉండాలని కోరుకుంటారు. తమకన్నా ఎవరు మించిపోతున్నా భరించలేరు. అసూయతో కుమిలిపోతారు. వారిమీద కక్షగా ఉంటారు. అవకాశం లభిస్తే, ఏదో విధంగా, తమకన్నా అధికులకు అపకారం చేస్తారు. వారికి కష్టనష్టాలు కలిగినప్పుడు, లోలోపల సంతోషపడుతూ, పైకి కపట సానుభూతి ప్రకటిస్తారు. దుర్యోధనుడికి సుయోధనుడు అనే మరొక పేరు ఉంది. నిజానికి అతడు అసూయాధనుడు. పాండవుల ఔన్నత్యాన్ని, ఆధిక్యతను సహించలేక పోతుండేవాడు. బాల్యం నుంచే పాండవుల పట్ల అసూయ, ద్వేషం కలిగి ఉండేవాడు. అసూయ అగ్ని వంటిది. ద్వేషమూ అంతే. ఏ కర్ర నిప్పు ఆ కర్రనే కాల్చినట్టు, ఎవరు అసూయాపరులో, వారినే అసూయాద్వేషాలు దహిస్తాయి. ఇది నిత్య సత్యం.

# కొత్త పుంతలు తొక్కుతున్న ఆవిష్కరణలు

**జపాన్‌లో అద్భుత ఇంటర్నెట్ ఆవిష్కరణ**

**టోక్యో :** ఆవిష్కరణలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎప్పుడు ఎలాంటి ఆవిష్కరణలు వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏఐతో ప్రపంచం అంతా మారిందనుకుంటున్న వేళ అన్నింటా అద్భుతాలు ఆవిష్కృతం అవుతున్నాయి. బుల్లెట్ రైళ్లు, అత్యుత్తమ ఎయిర్‌పోర్టులు చూస్తున్నాం. రోబోలతో మొత్తం ప్రపంచ గతి మారుతోంది. వైద్యరంగంలోనూ ఆవిష్కరణలుకొత్త పుంతలు తొక్కిస్తున్నాయి. ఈ క్రమంలో అధునాతన సదుపాయాల్లో ముందుండే జపాన్ ఇప్పుడు మరో అద్భుతాన్ని ఆవిష్కరించింది. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్‌ను ఆ దేశ పరిశోధకులు అభివృద్ధి చేశారు. సెకనకు 1.02 పెటాబిట్స్ స్పీడ్‌తో పనిచేసే ఈ ఇంటర్నెట్‌తో.. కేవలం రెప్పపాటులో నెట్‌ఫ్లిక్స్ లైబ్రరీలో ఉన్న డేటా మొత్తాన్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని నిరూపించారు. అమెరికాలో ఉన్న సగటు ఇంటర్నెట్ కనెక్షన్ల కంటే ఇది 3.5 మిలియన్ రెట్ల వేగవంతమైనదని అంటున్నారు. ప్రత్యేక ఫైబర్ ఆప్టిక్ కేబుల్ సాయంతో జపాన్ ఈ వేగవంతమైన నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసింది. ఇందుకోసం పరిశోధకులు ట్రాన్స్‌మిటర్లు, రిసీవర్లు, 19



లూపింగ్ సర్క్యూట్లను వినియోగించారు. ఈ లూపింగ్ సర్క్యూట్ ఒక్కోటి 86.1 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ లూప్స్ నుంచి సిగ్నళ్లు వెళ్లి డేటాను అందిస్తాయి. దీని సాయంతోనే సెకనుకు 1808 కిలోమీటర్ల దూరం వరకు డేటాను పంపించేందుకు వీలు లభిస్తుందని తెలిపింది. ప్రస్తుతానికి ఈ ఇంటర్నెట్ గృహ వినియోగదారులకు అందుబాటులోకి వచ్చే అవకాశాలు కన్పించట్లేదు. ప్రభుత్వాలు, డేటా సెంటర్ ఆపరేటర్లు, టెలికాం సంస్థలు దీన్ని వినియోగించుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 6జీ నెట్‌వర్క్, తర్వాతితరం సముద్రగర్భ కేబుళ్లకు ఈ జపాన్ ఇంటర్నెట్ ఓ మోడల్‌గా నిలవనుంది. జపాన్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ తమ వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇక భారత్‌లోని సగటు ఇంటర్నెట్ స్పీడ్‌తో పోలిస్తే దీని బ్రౌజింగ్, డౌన్‌లోడింగ్ వేగం 16 మిలియన్ రెట్లు ఎక్కువని తెలిపింది. ఎన్ఐసీటీలోని ఫొటోనిక్ నెట్‌వర్క్ లాబోరేటరీ టీమ్, సుమితోమో ఎలక్ట్రిక్ అండ్ యూరోపియన్ పార్ట్‌నర్స్‌తో కలిసి జపాన్ ఈ ఇంటర్నెట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఇంటర్నెట్‌తో కేవలం ఒక్క సెకనులోనే ఇంగ్లీష్ వికీపిడియా మొత్తాన్ని 10వేల సార్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. సాధారణంగా ఈ వికీపిడియా స్టోరేజీ 100 జీబీ వరకు ఉంటు-ంది. ఇక, కొత్త ఇంటర్నెట్‌తో ఒక్క సెకనులోనే 8కే రిజల్యూషన్‌తో ఉన్న వీడియోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని జపాన్ పరిశోధకులు చెబుతున్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY
శనివారం 12 జూలై 2025 హైదరాబాద్



# ఆపరేషన్ సింధూర్‌పై విదేశీ మీడియా దుష్ప్రచారం

**భారత్‌పై పాక్ దాడికి ఒక్క ఆధారమైనా చూపగలరా**

**లక్ష్యాలను ఛేదించడంలో భారత్ అసమాన ప్రతిభ**

**ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో అజిత్ ధోవల్**



**చెన్నై :** ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ చేసిన దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందని విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాక్ దాడుల్లో భారత్‌కు నష్టం కలిగిందనే విషయాన్ని రుజువు చేయడానికి ఏ ఒక్క ఆధారాన్ని అయినా చూపాలని సవాలు విసిరారు. చెన్నైలోని ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవంలో డోభాల్ మాట్లాడుతూ, పాకిస్థాన్ లోపలకు వెళ్లి విజయవంతంగా 9 ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం దాడులు జరిపిందని, ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని చెప్పారు. ఉగ్రవాదులు ఎక్కడున్నారనే కచ్చితమైన సమాచారంతో ఈ దాడులు జరిపామని చెప్పారు. భారతదేశ ఇంటెలిజెన్స్, కార్యాచరణ కచ్చితత్వాన్ని ఈ మిషన్ చాటిచెప్పిందని అన్నారు. కేవలం 32 నిమిషాల్లో ఈ ఆపరేషన్ పూర్తి చేసినట్టు చెప్పారు. భారతదేశ వ్యూహాత్మక ఆపరేషన్ విశ్వసనీయతను ప్రశ్నించే వారు భారత్ వైపు నష్టం జరిగిందని చెప్పే ఒక్క ఫోటోనైనా చూపించాలని సవాలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం పాక్‌లోని ఉగ్రస్థావరాలను ఎలా ధ్వంసం చేసిందనే విషయాలను వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ రక్షణ సాంకేతికతను వినియోగించి దాయాదికి ముచ్చెమటలు పట్టించామని అన్నారు. సోషల్ మీడియాలో విదేశీ వార్తాసంస్థలు ఆపరేషన్ సిందూర్‌పై ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలను డోభాల్ కొట్టిపడేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ అది చేసింది.. ఇది చేసిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసిందని మండిపడ్డారు. ఆ దేశంలో ఉగ్రస్థావరాలు ఎక్కడెక్కడ ఉన్నాయనే అత్యంత కచ్చితమైన సమాచారంతోనే భారత సైన్యం దాడులు నిర్వహించిందన్నారు. పాకిస్థాన్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి కానీ.. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా లేదని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై దేశ సైన్యం చిన్నగీత కూడా పడనివ్వలేదని అన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను, యుద్ధ పరిస్థితులను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణ రంగానికి అవసరమైన సాధన సంపత్తిని దేశీయంగానే రూపొందిస్తోందని డోభాల్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాల ద్వారా ప్రయోగించిన బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్ భూభాగాల లోపలి వరకూ వెళ్లి ఆ దేశానికి చెందిన పలు వైమానిక స్థావరాలను దెబ్బతీశాయ న్నారు. పాకిస్థాన్ సైన్యం ఢిల్లీ లక్ష్యంగా ప్రయోగించిన ఫతాహ్-11 బాలిస్టిక్ క్షిపణులను భారత బలగాలు... గగనతల రక్షణ వ్యవస్థ ఎస్-400తో మధ్యలోనే సమర్థమంతంగా పేల్చివేశాయని తెలిపారు.

## వంతెన కూలిన ఘటన

**17కు చేరిన మృతుల సంఖ్య**

**గాంధీనగర్,జులై 11 :** గుజరాత్‌లోని వడోదర జిల్లాలో మహిసాగర్ నదిపై గంభీర వంతెన కూలిపోయిన ఘటనలో మృతుల సంఖ్య 17కి పెరిగింది. మరో ముగ్గురు వ్యక్తుల కోసం సహాయక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో పద్రా పట్టణానికి సమీపంలోని గంభీర గ్రామం వద్ద ఈ సంఘటన జరిగింది. ఆనంద్, వడోదర జిల్లాలను కలిపే నాలుగు దశాబ్దాల నాటి వంతెనలోని ఒక భాగం ఒక్కసారిగా కుప్పకూలింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా మాట్లాడుతూ..ఇతర ఏజెన్సీల నుండి 10 బృందాలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయి. ట్రక్కుతో సహా పలు వాహనాలు నది గర్భ బురదలో చిక్కుకున్నాయి. దీంతో వాహనాలను బయటకు తీసుకొచ్చేందుకు కష్టంగా మారింది. ఇప్పటివరకు 17 మంది బాధితుల మృతదేహాలను వెలికితీశారు. మరో ఐదుగురు గాయపడిన వ్యక్తులు ప్రస్తుతం కోలుకుంటు-న్నారు. త్వరలో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవుతారని చెప్పారు. వంతెన కూలిపోయిన ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ గురువారం రాష్ట్ర రోడ్లు, భవనాల విభాగానికి చెందిన నలుగురు ఇంజనీర్లను సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేయబడిన వారిలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ఎమ్ నాయకవాలా, డిప్యూటీ- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యుసి పటేల్, ఆర్టి పటేల్, అసిస్టెంట్ ఇంజనీర్ జెవి షా ఉన్నారు. ఈ ఘటనతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వంతెనలను వెంటనే తనిఖీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

## కోయంబత్తూరు పేలుళ్ల కేసు

**ఎట్టకేలకు ప్రధాన నిందితుడి పట్టివేత**

**బెంగళూరు,జులై 11 :** 1996 కోయంబత్తూరు బాంబు పేలుళ్ల కేసులో దాదాపు మూడు దశాబ్దాలుగా తప్పించుకుని తిరుగుతున్న ప్రధాన నిందితుడు, సీరియల్ కిల్లర్ సాదిక్ రాజా అలియాస్ -టైలర్ రాజాను ఎట్టకేలకు అరెస్టు చేశారు. కర్ణాటకలోని విజయపురలో తప్పుడు గుర్తింపుతో నివసిస్తున్న అతన్ని కోయంబత్తూరు పోలీసులు పట్టు-కున్నారు. చామరాజనగర్ జిల్లాలోని గుండ్లుపేటకు చెందిన సాదిక్ రాజా 1996 పేలుడు తర్వాత పరారీలో ఉన్నాడు. పోలీసు వర్గాల ప్రకారం.. నిందితుడు ఒకే చోట ఉండకుండా పలు రాష్ట్రాలకు మారుతూ తప్పించుకు తిరిగాడు. మొదట తమిళనాడు నుండి బెంగళూరుకు, తరువాత హుబ్బళ్లికి, చివరికి విజయపురలో స్థిరపడ్డాడు. గత 12 సంవత్సరాలుగా, అతను కూరగాయల వ్యాపారిగా పనిచేస్తూ, మారు పేరుతో నివసిస్తూ, తక్కువ ప్రొఫైల్ జీవితాన్ని గడిపాడు. అతను హుబ్బళ్లిలో ఒక స్థానిక మహిళను కూడా వివాహం చేసుకున్నాడు. ఇది అతను సమాజంలో కలిసిపోవడానికి మరింత సహాయపడింది. సాదిక్ రాజా 1996 కోయంబత్తూరు పేలుడులో పాల్గొనడమే కాకుండా.. మధురై, నాగూర్ పేలుళ్లతో సహా ఇతర ప్రధాన సంఘటనలలో కూడా పాత్ర పోషించాడని దర్యాప్తులో వెల్లడైంది. అతనిని గుర్తించకుండా ఉండటానికి.. తన పేరు, గెటప్, నివాసాన్ని మారుస్తూ తిరిగినట్లు-పోలీసులు నిర్ధారించారు. చివరికి.. కోయంబత్తూరు పోలీసులు పక్కా విశ్వసనీయ నిఘా సమాచారం ఆధారంగా రంగంలోకి దిగి అరెస్టు చేశారు. చివరి దశ వరకు విజయపురలోని స్థానిక పోలీసులకు కూడా వివరాలను దాచిపెట్టి, ఈ ఆపరేషన్ అత్యంత రహస్యంగా నిర్వహించారు. తమిళనాడు ఉగ్రవాద నిరోధక దళం, కోయంబత్తూరు నగర పోలీసుల సంయుక్త బృందం ఈ ఆపరేషన్‌కు నాయకత్వం వహించింది. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఒక సీనియర్ పోలీసు అధికారి మాట్లాడుతూ.. 'అరెస్టు నుంచి తప్పించుకునేందుకు సాదిక్ తన పేరు, నివాసాన్ని మార్చుకుంటూనే ఉన్నాడు. సంవత్సరాల తరబడి ట్రాక్ చేసిన తర్వాత, మేము చివరికి అతను ఉండే ప్రాంతాన్ని గుర్తించాం. విచారణ, ఇతర నిందితుల నుండి వచ్చిన ఇన్‌పుట్‌ల ద్వారా అతన్ని పట్టు-కున్నాం' అని చెప్పారు. సాదిక్ రాజాను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ కోసం తమిళనాడుకు తరలించారు. 29 ఏళ్లుగా తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని పట్టు-కోవడంలో కీలక పాత్ర పోషించిన 2023లో స్థాపించబడిన ఉగ్రవాద నిరోధక దళాన్ని ముఖ్యమంత్రి ఎం కె స్టాలిన్ అభినందించారు.

## హామీని నిలబెట్టుకున్న నేత రేవంత్ రెడ్డి

**42శాతం బిసి రిజర్వేషన్లతో సామాజనిక న్యాయం**

**దేశంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది**

**రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ప్రశంసలు**



**ఖమ్మం,జులై 11 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకున్న నాయకుడిగా నిలిచాడని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తారు. ఇది రాజకీయ నిర్ణయం కాదని, సామాజికంగా గొప్ప మార్పునకు నాంది అని అభివర్ణించారు. అలాగే, ఇవ్వాళ నాకు చాలా గర్వంగా ఉంది. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రజలందరికీ గర్వపడే రోజులు ఇవని రేణుక పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సామాజిక న్యాయం సాధ్యమవుతోందని తెలిపారు. ఎవరెవరో మాటలు చెప్పారు కానీ.. చేసి చూపించింది మాత్రం సీఎం రేవంత్ రెడ్డి అంటూ ఆమె స్పష్టం చేశారు. గురువారం జరిగిన కేబినెట్ తీసుకున్న 42శాతం బీసీ రిజర్వేషన్ నిర్ణయం వల్ల వారికి రాజకీయాల్లోనే కాదు.. ఉద్యోగాల్లోనూ మెరుగైన అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఒక్క సంతకంతో మహిళల జీవితాలను మార్చారు. ఆయన తీసుకున్న నిర్ణయాలతో భర్తలు కూడా గౌరవం చూపించారు. ఇప్పుడు రాహుల్ గాంధీ హయంలో బీసీలకు చరిత్ర సృష్టించే నిర్ణయం తీసుకున్నారు. 42 శాతం రిజర్వేషన్ దేశానికే మార్గదర్శిగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ నిర్ణయం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. నాకు దేశవ్యాప్తంగా మెసేజ్‌లు వస్తున్నాయి. ప్రజలు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు. న్యాయం చేయగలిగే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని రేణుకా చౌదరి అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీపై ఆమె విమర్శలు గుప్పించారు. వాళ్లు పూటకోసారి పార్టీ పేరు మారుస్తుంటారు. కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలి.. ఎందుకంటే వాళ్లు అలాగే ఉన్నప్పుడు మేము అధికారంలో ఉంటాం. బీఆర్ఎస్‌లో గ్రూపులు ఉన్నాయి. ఎమ్మెల్సీ కవిత గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని వ్యాఖ్యానించారు. ఇన్ని సంవత్సరాలు నాయకులు చెప్పినవి సొల్లు కబుర్లే.. కానీ ఇప్పుడు రాష్ట్రానికి అసలైన సీఎం లభించడమే గొప్ప విషయం. రేవంత్ రెడ్డి చేసిన నిర్ణయం దేశానికి మార్గం చూపుతుంది. చేతి గుర్తు అన్నది దేశాన్ని ముందుకు నడిపే సత్తా ఉన్న చిహ్నం అని అన్నారు.

## కర్నాటక ప్రభుత్వం కీలక నిర్ణయం

**స్కూలు విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం**

**వెల్లడించిన డిప్యూటి సిఎం శివకుమార్**



**బెంగళూరు,జులై 11 :** కర్ణాటక ప్రభుత్వం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. కర్ణాటక పబ్లిక్ స్కూల్స్ సహా ప్రభుత్వ పాఠశాలల్లో లోయర్ కిండర్ గార్టెన్ నుండి ప్రీ-యూనివర్శిటీ- కోర్సు వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసును ప్రకటించింది. శుక్రవారం ఉప ముఖ్యమంత్రి శివకుమార్ ఉచిత బస్సుపై ప్రకటన చేశారు. మారుమూల, వెనుకబడిన ప్రాంతాల పిల్లలకు ప్రయాణ ఖర్చులను తగ్గించడం, పాఠశాల హాజరును పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. ఈ సేవ విద్యార్థులు విద్యను పొందడాన్ని సులభతరం చేయడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు, సమయపాలన, మొత్తం విద్యా పనితీరును మెరుగుపరు-స్తుందని ప్రభుత్వం విశ్వసిస్తుందని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదిగా.. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది! ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కర్ణాటక ప్రభుత్వ పాఠశాలల్లో రఔఏ నుండి ÷ఖఈ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత బస్సు సర్వీసును ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని డిప్యూటీ- సిఎం శివకుమార్ చెప్పారు.

## బలూచీలో దారుణం

**9 మంది ప్రయాణికుల కాల్చివేత**

**లాహోర్ :** బస్సులో ప్రయాణిస్తున్న వారిలో తొమ్మిది మందిని కిందకు దించి దారుణంగా కాల్చి చంపారు. ఈ సంఘటన పాకిస్తాన్‌లోని అల్లకల్లోల బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో చోటుచేసుకుంది. ప్రావిన్స్‌లోని జోబ్ ప్రాంతంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ప్రయాణీకుల బస్సు నుండి పంజాబ్‌కు చెందిన తొమ్మిది మంది ప్రయాణికులను దింపి.. తిరుగుబాటు-దారులు కాల్చి చంపారని అసిస్టెంట్ కమిషనర్ జోబ్ నవీద్ ఆలం తెలిపారు. క్వెట్టా నుండి లాహోర్‌కు వెళ్తున్న బస్సును ఆపి ప్రయాణికుల ఐడి కార్డులను తనిఖీ చేసి.. వారిలో తొమ్మిది మందిని కిందకు దింపి కాల్చి చంపారు. మృతులు పంజాబ్ ప్రావిన్స్‌లోని వివిధ ప్రాంతాలకు చెందినవారిగా గుర్తింపు. తొమ్మిది మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారని ఆయన అన్నారు.

## మోహన్ భగవత్ 75 ఏళ్ల రిటైర్మెంట్ వ్యాఖ్యలు

**మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు**

**భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్**

**న్యూఢిల్లీ :** రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవుతాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రి-టైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ-) ఎంపీ సంజయ్-రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు. దేశ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటోంది. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని సంఘ్ భావిస్తోందని నాడు రౌత్ వ్యాఖ్యానించారు. అయితే, దీన్ని భాజపా కొట్టిపారేసింది. ఇప్పుడు భాగవత్ వ్యాఖ్యలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.

## ఢిల్లీలో రెండో రోజూ ప్రకంపనలు

**న్యూఢిల్లీ :** ఢిల్లీలో మరోసారి భూకంపం వచ్చింది. శుక్రవారం ఢిల్లీ ఎన్ సీఆర్ లో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో జనం ఇండ్లలోంచి బయటికి పరుగులు పెట్టారు. భూకంప హర్యానాలోని ఝుజ్జర్ కేంద్రంగా 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని నేషనల్ సెంటర్ ఆఫ్ సిస్మోలజీ (కఈ÷ూ) తెలిపింది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఈ వారంలో ఈ ప్రాంతాన్ని తాకిన రెండవ భూకంపం ఇది. గురువారం కూడా దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం జనానాలను భయభ్రాంతులకు గురి చేసింది. ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, భివానీ, ఝుజ్జర్, బహదూర్‌గఢ్ సహా అనేక నగరాల్లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. భూకంపం హర్యానాలోని ఝుజ్జర్ కేంద్రంగా భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైనట్లు- అధికారులు అంచనా వేశారు.

## యానాంలో చిక్కిన పులస

**కేజీ 15 వేలు పలికిన ధర**

**కాకినాడ :** పుస్తెలు అమ్మైనా సరే.. పులస తినాలి' అనే నానుడి గోదావరి జిల్లాలో బాగా వినిపిస్తుంటుంది. 'పులస' చేప దొరకడం చాలా అరుదు కాబట్టే.. జీవితంలో ఒక్కసారైనా పులసను తినాలని భావిస్తుంటారు. నదీ ప్రవాహానికి అతి వేగంగా ఎదురీదడం ఈ చేప ప్రత్యేకత. అంతేకాదు ఈ చేప ఎంతో రుచికరంగా కూడా ఉంటుంది. అందుకే వేలంలో ఎంత ధర పెట్టడానికైనా జనాలు వెనుకాడరు. ఇప్పటికే ఎన్నో పులస చేపలు రికార్డు ధరలో అమ్ముడుపోయాయి. గోదావరి నదికి వరదలు వచ్చే సమయంలో పులస చేపల సీజన్ ఆరంభం అవుతుంది. ఈ ఏడాది కూడా గోదావరికి వరద నీటి తాకిడి పెరిగింది. దాంతో పులస చేపల సీజన్ మొదలైంది. ఎర్ర నీరు ఉధృతంగా రావడంతో పులసలు ఎదురీదుతూ వస్తున్నాయి. ఇప్పటికే గోదావరి తీరానికి సమీపంలో ఉండే యానాం ప్రాంతంలో తొలి పులస చేప చిక్కింది. మూడు రోజుల క్రితం యానాం ఫిష్ మార్కెట్‌లో పులస రూ.4000 ధర పలికింది. శుక్రవారం మరో పులస చేప మత్స్యకారులకు దొరికింది. పులస ప్రియులు వేలంలో పోటీ- పడ్డారు. దాంతో కేజీ ధర రూ.15000 పలికింది. యానాంలో పులసల సందడి మొదలవడంతో మత్స్యకారుల పంట పండుతోంది.

## బతుకుదెరువు కోసం గల్ఫ్‌కు వెళ్లి మృత్యువాత

**నిజామాబాద్,జులై 11 :** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన నీరడి భోజన్న (45) బతుకుదెరువు కోసమని 15 రోజుల క్రితం గల్ఫ్ దేశానికి వెళ్లాడు. అక్కడ మృత్యువు అతనిని అనారోగ్యంతో కాటేసింది. తమ ఇంటి పెద్ద మృత్యువాత పడిన విషయాన్ని విన్న కుటు-ంబ సభ్యులు రోదనలతో విలపిస్తున్నారు. మృతునికి భార్య, కూతురు ఉన్నారు. మృతుడి తల్లి రోదిస్తూ దేశం కాని దేశంలో అనారోగ్యంతో మరణించిన తమ కొడుకు మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎంఎల్ఎ డాక్టర్ భూపతిరెడ్డి చొరవ చూపాలని వేడుకొంది. మృతుడు ఆర్థిక పరిస్థితుల వల్లనే దుబాయ్ బాట పట్టాల్సి వచ్చిందని అతని భార్య రోదిస్తూ తెలిపింది.. ప్రభుత్వం స్పందించి తమ కుటు-ంబానికి న్యాయం చేసేవిధంగా సహకరించాలని కుటు-ంబ సభ్యులు వేడుకొంటు-న్నారు. కాగా, ఇందల్వాయి మాజీ సర్పంచ్ బాధిత కుటు-ంబ ఆర్థిక పరిస్థితులను చూసి 5 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..





# బీసీల పక్షపాతి.. సీఎం రేవంత్

### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట:** ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్పెషల్ ఆర్డినెన్స్ కు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతిగా నిలిచారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కొనియాడారు. ప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కేబినెట్ ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతగా.. శుక్రవారం యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ ఆలోచనలను రాష్ట్రంలో పక్కాగా అమలు చేస్తూ బీసీలకు పెద్దన్నగా అండగా నిలుస్తున్న సీఎం రేవంత్ కు బీసీల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీలు బీసీలకు హామీలిచ్చి కాలం వెల్లదీశాయే తప్ప హామీలు నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. కానీ అందుకు భిన్నంగా మాటలే కాదు చేతల్లో చూపిస్తూ ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం రేవంత్ కు మాత్రమే దక్కిందన్నారు. ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని సీఎం రేవంత్ మరోసారి నిరూపించారని కొనియాడారు. ముఖ్యమంత్రి రెడ్డి సామాజికవర్గానికి చెందినవారైనా.. బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ, బీసీల పాలిట వరంగా రేవంత్ రెడ్డి మారారని తెలిపారు. బీసీ రిజర్వేషన్లతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి నిరూపితం అయిందని చెప్పారు. గత ప్రభుత్వాలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుని ఒదిలేశాయే తప్ప ఏనాడు బీసీల వైపు నిలవలేదన్నారు. పార్టీలో, ప్రభుత్వంలో బీసీలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి బీసీ సామాజిక వర్గం ఎల్లప్పుడూ అండగా ఉండాలని ఆకాంక్షించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన బీసీ బాంధవుడిగా మారిన సీఎం రేవంత్ కు బీసీల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ భరత్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బిక్షపతి, మాజీ కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మంగ కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# గుట్ట జూనియర్ కళాశాలలో వ్యాసరచన పోటీలు




**యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మేరా యువభారత్ తెలంగాణ(భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ) ఫ్రెండ్స్ యూత్ సొసైటీ & గంగాధర్ యూత్ సొసైటీ సమక్షంలో మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచ జనాభా దినోత్సవం గురించి వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. అదేవిధంగా వ్యాసరచన పోటీలో గెలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మంజుల మేడం గారు మరియు యాదాద్రి భువనగిరి జిల్లా మేరా యువ భారత్ వాలంటీర్ అంబేద్కర్ గారు మరియు గ్లోబల్ యూత్ ప్రెసిడెంట్ బుగ్గ శ్రీకాంత్ మరియు యూత్ మెంబర్స్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాంబాబు సార్ మరియు కళాశాల అధ్యాపక బృందం మరియు ఇతర నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన కాళికామాత బోనాల ఉత్సవాలు



**నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని సంతోష్ నగర్ లోని కాళికామాత దేవాలయంలో శుక్రవారం కాళికామాత బోనాల ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి ఆదివారం వరకు ఆషాడ బోనాల ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాలకు సంబంధించి ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు పూజా కార్యక్రమాలతో పాటు అమ్మవారికి కూరగాయల అలంకరణ, 12న అమ్మవారి ఉత్సవ విగ్రహ శోభాయాత్ర, 13న బోనాలు ఉంటాయని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, అధ్యక్షుడు గర్రె మురళీమోహన్ తెలిపారు.

# బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ కృషి అభినందనీయం

### మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు



**యాదగిరిగుట్ట:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు. శుక్రవారం తన బర్త్ డే సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం వద్ద నారసింహుడి పాదాలకు ప్రత్యేక పూజలు చేసి అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి బర్త్ డేను సెలబ్రేట్ చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఇందుకు ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో బలహీన వర్గాల ఎమ్మెల్యేలను కేబినెట్ లోకి తీసుకోవడమే మంచి ఉదాహరణ అని పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే.. సీఎం హోదాలో మొదటగా స్పందించి వర్గీకరణ అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి దేశంలో రేవంత్ రెడ్డి మాత్రమేనని కొనియాడారు. రాజ్యాంగబద్ధంగా ఎస్సీ ఎస్టీలకు దక్కాల్సిన అన్ని అంశాల్లో అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రికి దళిత సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని, భవిష్యత్తులో అన్ని విషయాల్లో రేవంత్ కు అండగా ఉంటామని స్పష్టం చేశారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని, సోనియా గాంధీ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక సామాజిక బాధ్యతగా ఖాళీగా ఉన్న మూడు కేబినెట్ బెర్తులను సైతం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించాలని సీఎం రేవంత్ కు విజ్ఞప్తి చేశారు. పార్టీలో పేద తరగతి నాయకత్వం బలంగా ఉంటే క్యాడర్ లో పని చేయాలనే కసి, పట్టుదల మరింత పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలహీన వర్గాల శక్తిగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని, తద్వారా భవిష్యత్తులో పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి దోహదపడుతుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన ప్రజారంజకంగా ఉందని, మరింత గట్టిగా పని చేయడానికి సీఎం రేవంత్ కు కాంగ్రెస్ అధిష్టానం మరింత ఫ్రీడం ఇవ్వాలని సూచించారు.



**తుదిశ్వాస వరకు ఆలేరు ప్రజల కోసమే పనిచేస్తా**

గత 40 ఏళ్లుగా అండగా ఉంటూ రాజకీయ భిక్ష పెట్టిన ఆలేరు ప్రజల బాగు కోసం తుదిశ్వాస వరకు పని చేస్తానని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు తెలిపారు. వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ఆలేరు నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ప్రస్తుతం పూర్తిగా కమర్షియల్ గా మారిపోయిన రాజకీయాల్లో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు రాజకీయ భిక్ష పెట్టి ఇంతటివాడిని చేసిన ఆలేరు ప్రజలకు ఏమిచ్చినా రుణం తీర్చుకోలేనని, శేషజీవితం మొత్తం ఆలేరు ప్రజల బాగు కోసమే కేటాయిస్తానని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత లేకుండా చూడాలి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదగిరిగుట్ట:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత ఏర్పడకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. గ్రామాల్లో ఇసుక అందు బాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను శు క్రవారం కలెక్టర్ పరిశీలిం చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తాపీ మేస్త్రీలు లబ్ధిదారుల నుండి ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకో కుండా.. కమిటీ నిర్ణయించిన రేట్లకు ఇండ్లు కట్టాలని సూచించారు. విలేజ్ సెక్రటరీ, ఇందిరమ్మ ఇండ్ల ఏఈలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను ఎప్పటిక ప్పుడు పరిశీలిస్తూ, ఫొటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచిం చారు. త్వరగా ఇంటి నిర్మాణాలు ఫినిష్ చేసుకుంటే లబ్ధిదారుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేస్తామని తెలిపారు. స్లాబ్ దశ పూర్తి చేసుకున్న లబ్ధిదారులు మిగతా పనులను వెంటనే



కంప్లీట్ చేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, తహశీల్దార్ దేశ్యానాయక్, అధికారులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్.. నవ్య క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం

**ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న కార్యక్రమం**

**రోగుల కోసం లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం**

**నకిరేకల్ మున్సిపల్ కమిషనర్.. రంజిత్ కుమార్**

**నకిరేకల్ :** లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ జన్మదినం సందర్భంగా నకిరేకల్ పట్టణంలో ప్రారంభించిన అల్పాహారం కార్యక్రమం కొనసాగుతున్నది. నిరంతరం ఈ కార్యక్రమం చేపట్టే దిశలో భాగంగా శుక్రవారం నకిరేకల్ లయన్స్ క్లబ్.. నవ్య క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు ముజఫర్ జ్ఞాపకార్థం వారి సతీమణి కుమారి వారి కుమారులు సమీర్.. సమీ లు నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల అటెండెన్స్ కు సుమారు 100 మందికి అల్పాహారం అందించారు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ రంజిత్ కుమార్ ప్రారంభించారు.

క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కందాల పాపిరెడ్డి జిల్లా గ్యాట్ లీడర్ ఎర్ర శంభులింగారెడ్డి ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్రావు ట్రస్ట్ కార్యదర్శి ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి బాణాల రాంరెడ్డి నవ్య క్లబ్.. సెంటినియల్




క్లబ్ అధ్యక్షులు రమాదేవి.. ప్రేమ్ నాథ్ రెడ్డి లయన్స్ క్లబ్ కార్యదర్శి సూర్యచంద్రరావు.. కోశాధికారి అండే వెంకన్న క్లబ్ ప్రతినిధులు కోటగిరి రమేష్ టీ ప్రభాకర్ రావు వరకాంతం నారాయణరెడ్డి దుస్సా సత్యనారాయణ నామిరెడ్డి కృష్ణారెడ్డి సామంతపురి మురళి వు ప్పల సంతోష్ మునీందర్ రావు శివకోటి ఆంజనేయులు పోతుల శ్యామ్ ఆసుపత్రి డాక్టర్ సుశ్రుత క్లబ్ పి ఆర్ ఓ వడ్లకొండ రామసాయిలు లయన్స్ క్లబ్.. నవ్య.. సెంటినీయల్ క్లబ్ సభ్యులు పలువురు పాల్గొన్నారు

నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
శనివారం 12 జూలై 2025 హైదరాబాద్


# ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు

**ఐదు వికెట్లు ఖాతాలో వేసుకున్న బుమ్రా ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌట్**




లార్డ్స్ టెస్టులో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో రెండో రోజు 387 పరుగులకు ఆలౌటైంది. స్టార్ బ్యాటర్ రూట్ (104 పరుగులు) సెంచరీ సాధించాడు. బ్రెండన్ కార్స్ (56) జెమీ స్మిత్ (51) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. టీమ్ఇండియాలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా అదరగొట్టాడు. ఐదు వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. నితీశ్ కుమార్ రెడ్డి, మహ్మద్ సిరాజ్ తలో 2, రవీంద్ర జడేజా 1 వికెట్ పడగొట్టారు. ఓవర్ నైట్ స్కోర్ 251-4తో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ మరో 136 పరుగులు జోడించి చివరి ఆరు వికెట్లు కోల్పోయింది. ఇందులో బుమ్రా 4 వికెట్లు తీయగా, సిరాజ్ 2 వికెట్లు దక్కించుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభమైన కొద్ది సేపటికే బెన్ స్టోక్స్ (44) ఔటయ్యాడు. దీంతో ఇంగ్లాండ్ సగం వికెట్లు కోల్పోయింది. ఇక వ్యక్తిగత స్కోర్ 99తో రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన రూట్ మరో 5 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే కెరీర్‌లో 37వ టెస్టు సెంచరీ నమోదు చేశాడు. సెంచరీ తర్వాత కాసేపటికే రూట్‌ను కూడా బుమ్రానే పెవిలియన్ చేర్చాడు. రూట్ ఔటైన తర్వాతి బంతికే ఆల్ రౌండర్ క్రిస్ వోక్స్‌ను సైతం బుమ్రా బుట్టలో వేసుకున్నాడు. దీంతో 271 పరుగులకు ఇంగ్లాండ్ 7 వికెట్లు కోల్పోయింది. కానీ ఆ తర్వాత స్మిత్- కార్స్ మంచి పార్ట్‌నర్‌షిప్ చేయడంతో ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ మళ్లీ నిలబడింది. దీంతో 353-7తో మంచి స్థితిలోనే ఇంగ్లాండ్ లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. లంచ్ తర్వాతి ఓవర్లోనే స్మిత్‌ను సిరాజ్ ఔట్ చేశాడు. ఆ వెంటనే జోఫ్రా ఆర్చర్‌ను బుమ్రా అద్భుత బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక చిలర్లో బషీర్?తో కలిసి కార్స్ కాసేపు పోరాడాడు. ఈ క్రమంలోనే హాఫ్ సెంచరీ కంప్లీట్ చేశాడు. కాసేపటికి కార్స్‌ను సిరాజ్ ఔట్ చేసి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. దీంతో పేస్?కు అనుకూలమైన ఈ పిచ్‌పై 9 వికెట్లు ఫాస్ట్ బౌలర్లే పడగొట్టారు. ఒక వికెట్ స్పిన్నర్ (జడేజా)కు దక్కింది. తొలి రోజు ఒకే వికెట్ దక్కించుకున్న బుమ్రా, రెండో రోజు ప్రమాదకరంగా మారాడు. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే రెండు కీలక వికెట్లు స్టోక్స్, రూట్‌ను పెవిలియన్‌కు పంపి టీమ్ ఇండియాను గేమ్?లోకి తీసుకొచ్చాడు. కాసేపటికే డేంజరస్ హ్యారీ బ్రూక్ (11)ను సూపర్ బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఇక లంచ్ తర్వాత ఆర్చన్‌ను పెవిలియన్ చేర్చి ఐదో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు.

## 'రాణించిన కేఎల్ రాహుల్

**రెండో రోజు ముగిసిన ఆట**

లార్డ్స్: ఇంగ్లాండ్తో జరుగుతున్న మూడో టెస్టులో రెండో రోజు ఆట ముగిసింది. ఓవర్ నైట్ స్కోర్ 251/4తో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లాండ్ 387 పరుగులకు ఆలౌట్ అయింది. రూట్ (104) శతకం చేయగా, బ్రైడన్ కార్స్ (56), జేమీ స్మిత్ (51) అర్ధశతకాలు చేశారు. భారత బౌలర్లలో బుమ్రా 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్కు దిగిన భారత్ ఆట ముగిసే సమయానికి 145/3 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ (53), రిషభ్ పంత్ (19) క్రీజులో ఉన్నారు. కరుణ్ నాయర్ (40), జైస్వాల్ (13), గిల్ (16) పరుగులు చేశారు.






# ఆసియా కప్ 2025 రద్దు అయ్యే అవకాశం!!?

సెప్టెంబర్‌లో జరగాల్సిన ఆసియా కప్ 2025 మరింత ఇబ్బందుల్లో పడింది. ఇప్పుడు టోర్నమెంట్ రద్దు అయ్యే అవకాశం ఉంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి, శ్రీలంక క్రికెట్ కీలక అడుగు వేసి జులై 24న ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకూడదని నిర్ణయించుకున్నాయి. టెలికాం ఆసియా స్పోర్ట్ నివేదిక ప్రకారం, ఈ ఆరు దేశాల టోర్నమెంట్ ప్రారంభానికి రెండు నెలల కన్నా తక్కువ సమయం మిగిలి ఉన్న సమయంలో రెండు బోర్డులు ఈ నిర్ణయం తీసుకున్నాయి. సమావేశం ప్రణాళిక ప్రకారం జరుగుతుందని %ూజజ% ధృవీకరించినప్పటికీ, భారత్, శ్రీలంక లేకపోవడం ఈ టోర్నమెంట్ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభం కావచ్చు, కానీ అంతకు ముందు, జూలై 24న ఢాకాలో జరగనున్న ఏసీసీ సమావేశంలో బీసీసీ, శ్రీలంక క్రికెట్ పాల్గొనకపోవడం వల్ల టోర్నమెంట్ జరగడంపై ప్రశ్నలు తలెత్తాయి. ఏసీసీ సమావేశం ఢాకాలో జరగడంపై బీసీసీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ ప్రస్తుతం ఏసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు.

భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటనను నిరవధికంగా వాయిదా వేయాలని బీసీసీఐ ఇటీవల బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)ని ఒప్పించింది. ఈ పర్యటన ఆగస్టులో జరగాల్సి ఉంది. కానీ ఏసీసీ ఢాకాలో తన సమావేశాన్ని నిర్వహించింది, ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితి బాగా లేనందున బీసీసీఐ సంతోషంగా లేదు. ఆసియా కప్ నిర్వహణపై బీసీసీఐ మౌనం వహించడం స్పాన్సర్లను, ప్రసారకర్తలను గందరగోళానికి గురి చేసిందని నివేదికలు చెబుతున్నాయి. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) హైబ్రిడ్ మోడల్‌పై అంగీకరించిందని, దీని కింద పాకిస్తాన్ వేరే దేశంలో ఏదైనా అంతర్జాతీయ టోర్నమెంట్‌లో భారత్‌తో మ్యాచ్‌లు ఆడుతుందని నివేదిక పేర్కొంది. భారతదేశం ఇప్పటికీ ఈ టోర్నమెంట్‌ను నిర్వహించాలని యోచిస్తోందా అని తెలుసుకోవడానికి ఏసీసీ అధికారికంగా బీసీసీఐని విచారించింది. సభ్య దేశాలన్నీ తమ ఏర్పాట్లను ఖరారు చేసుకోవడానికి 15 రోజుల సమయం ఇచ్చామని ఏసీసీ అధికారి ఒకరు తెలిపారు. ఏదైనా సభ్య దేశం స్వయంగా హాజరు కాకూడదనుకుంటే, వారు ఆన్‌లైన్‌లో పాల్గొనవచ్చు. కానీ సమావేశం ఢాకాలో మాత్రమే జరుగుతుంది. అయితే, భారత్, శ్రీలంక దీనిపై ఆసక్తి చూపలేదు. యాదృచ్ఛికంగా బీసీసీఐ, శ్రీలంక క్రికెట్ ఆగస్టులో పరిమిత ఓవర్ల సిరీస్‌ను నిర్వహించాలని యోచిస్తున్నాయి. బీసీసీఐకి మూడు-నాలుగు బోర్డుల నుంచి ప్రతిపాదనలు వచ్చాయని ఆ అధికారి తెలిపారు. మేం దానిని పరిశీలిస్తున్నాం. భారత జట్టు రెండు-మూడు నెలలు ఖాళీగా కూర్చోవాలని బోర్డు కోరుకోదు. ఆసియా కప్ ఆతిథ్య హక్కులను నిలుపుకోవాలని బీసీసీఐ భావిస్తున్నప్పటికీ, టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నమెంట్‌కు సన్నాహాలను ఖరారు చేసే ముందు ప్రభుత్వ ఆమోదం కోసం వేచి ఉంది. ఈ సంవత్సరం పాకిస్తాన్ హాకీ జట్లకు ఆతిథ్యం ఇవ్వడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, అయితే క్రికెట్ వేరే విషయం అని అధికారి తెలిపారు. ఏసీసీ శ్రద్ధ చూపకపోతే, బీసీసీఐ కూడా ఆసియా కప్ నుంచి వైదొలగవచ్చు.


# దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి

**ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే.. మనం సెలవుల కోసం విదేశాలకు రాలేదు**

**గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు**



గత ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా ఘోర పరాభవాన్ని చవిచూడడంతో బీసీసీఐ కొన్ని కఠిన నిబంధనలను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అందులో జట్టు విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు ఎక్కువ సమయం కుటుంబానికి కాకుండా ఆటకే కేటాయించాలని బీసీసీఐ స్పష్టం చేసింది. ప్రస్తుతం టీమిండియా ఇంగ్లండ్ జట్టుతో టెస్ట్ సిరీస్ ఆడుతోంది. ఈ టెస్ట్ సిరీస్ కు ముందు గంభీర్ తన తల్లికి అనారోగ్యం దృష్ట్యా స్వదేశానికి వచ్చి వెంటనే ఇంగ్లాండ్ చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమిండియా ప్రధాన కోచ్ బీసీసీఐ నిబంధనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఛతేశ్వర్ పుజారాతో జరిగిన ఇంటర్వ్యూలో కీలక అభిప్రాయాలను పంచుకున్నాడు. ఆటగాళ్లకు కుటుంబం ముఖ్యమే అయినా.. దేశ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డాడు. మనం సెలవుల కోసం విదేశాలకు రాలేదని.. దేశం కోసం ఆడేందుకు వచ్చామని అన్నారు. ఏదైనా పర్యటనకు వెళ్లినప్పుడు డ్రెస్సింగ్ రూమ్‌లో చాలా తక్కువ మందితో ఆడాల్సి ఉంటుందని.. వారితో పని చేసి దేశం గర్వపడేలా చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు. కుటుంబానికి సమయం కేటాయించాలి.. కానీ దేశం కోసం ఆడేందుకు వచ్చినప్పుడు దృష్టి అంతా ఇక్కడే ఉండాలన్నారు. తన వరకు ఈ లక్ష్యమే ఎక్కువ అని గంభీర్ చెప్పుకొచ్చాడు. మనకు ప్రతిరోజు పోరాటమేనని.. దేశం కోసం ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు ఇది తప్పదన్నాడు. మన విజయాలలో కుటుంబాల పాత్ర కూడా ఎక్కువగా ఉంటుందన్నాడు. ఆటగాళ్ల దృష్టంతా పూర్తిగా ఆటపైనే ఉండాలని ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అభిప్రాయపడ్డారు. గతంలో ఈ బీసీసీఐ నిబంధనపై స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ విభిన్నంగా స్పందించాడు. కాస్త అసహనం కూడా వ్యక్తం చేశాడు. దీని వల్లే కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయి ఉంటాడని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. సురేష్ రైనా ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, విదేశీ పర్యటనలకు కుటుంబ సభ్యులను అనుమతించకూడదని భారత జట్టు యాజమాన్యం విధించిన నిషేధమే కోహ్లీ, రోహిత్ టెస్టు క్రికెట్ నుండి రిటైర్ అవ్వడానికి కారణమని పేర్కొన్నాడు. ఇది మళ్లీ వివాదానికి దారితీసింది. ప్రస్తుతం బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఉండి ఉంటే మరిన్ని రికార్డులు సృష్టించేవారని చాలా మంది విమర్శిస్తున్నారు.



# హెచ్‌సీఏ అవకతవకల వ్యవహారంలోకి ఈడీ ఎంట్రీ

**ప్రాథమిక సమాచారం ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ**

హెచ్‌సీఏ వివాదం కీలక మలుపు తిరిగింది. అవకతవకల వ్యవహారంలోకి ఈడీ ఎంట్రీ అయింది. ప్రాథమిక సమాచారం ఇవ్వాలని సీఐడీకి ఈడీ లేఖ రాసింది. ఇప్పటికే ఈడీ దగ్గర హెచ్‌సీఏకు చెందిన రెండు కేసులు ఉన్నాయి. జగన్ మోహన్ రావు వ్యవహారంతోపాటు బీసీసీఐ నిధుల దుర్వినియోగంపై ఈడీ విచారణ చేపట్టింది. కోట్ల రూపాయల నిధుల గల్లంతు, కాంట్రాక్ట్ ఇచ్చిన వ్యవహారంపై విచారణ ఈడీ చేపట్టనుంది. ఇప్పటికే హెచ్‌సీఏ అక్రమాల్లో అరెస్టైన అధ్యక్షుడు జగన్మోహన్ రావు సహా ఐదుగురికి 12 రోజుల పాటు రిమాండ్ విధించింది మల్కాజ్‌గిరి కోర్టు. పోలీసుల రిమాండ్ రిపోర్ట్‌లో షాకింగ్ నిజాలు వెలుగుచూశాయి. 2024 మే కంటే ముందు రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఘటనలకు సంబంధించి తెలంగాణ క్రికెటర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి జూన్ 9న ఫిర్యాదు చేశారు. %ఎజూ% ఎన్నికల్లో నిలబడటానికి జగన్మోహన్ రావు అక్రమ ప్రవేశం పొందాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడమే కాకుండా అధ్యక్షుడిగా గెలవడానికి నకిలీ పత్రాలు, తప్పుడు అటెస్టెడ్ సంతకాలు ఉపయోగించాడు జగన్మోహన్‌రావు. %ఎజూ%లో నిధుల దుర్వినియోగం జరిగినట్లు %జ×ణ% గుర్తించింది. %ూ=ఎ%తో వివాదం తర్వాత ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ విచారణ రిపోర్టును సీఐడికి అందజేశారు అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి. జగన్మోహన్ రావుపై 465, 468, 471, 403, 409, 420 రెడ్ విత్ 34 సెక్షన్ల కింద కేసు నమోదైంది. మాండ్ రిపోర్ట్‌లో మరిన్ని కీలక విషయాలు ఉన్నాయి. జగన్మోహన్‌రావు గౌలిపురా క్రికెట్ క్లబ్ పేరును శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ పేరుగా మార్చారని ఆరోపణలున్నాయి. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ డాక్యుమెంట్స్ సంతకాలతో క్లబ్ యజమాని సంతకాలు సరిపోలడం లేదు. సంతకాల ఫోర్జరీపై బలమైన ఆధారాలు సీఐడీకి లభించాయి. %ఎజూ%లో నెలకొన్న అక్రమాలు, తప్పుడు పద్ధతులు నిధుల దుర్వినియోగాన్ని వెలుగులోకి తెచ్చిన సీఐడీ%ొ% నిధులను దుర్వినియోగం చేసినట్టు గుర్తించింది. ఈ కేసులో ఏ1గా జగన్మోహన్‌రావు, ఏ3గా శ్రీనివాసరావు, ఏ4గా సునీల్, ఏ5గా రాజేందర్, ఏ6గా జి.కవిత ఉన్నారు. శ్రీ చక్రక్లబ్‌కు గౌలిపుర క్రికెట్ క్లబ్ అని కూడా పేరు ఉంది. గౌలిపుర క్రికెట్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి కృష్ణ యాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన వ్యవహారంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ గురువారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో %జ×ణ% అధికారులు కేసు నమోదు చేశారు. ఫోర్జరీ చేసిన గౌలిపుర క్రికెట్ క్లబ్ డాక్యుమెంట్ల ద్వారానే జగన్మోహన్ రావు అడుగుపెట్టారు. అప్పట్లోనే జగన్మోహన్ రావు పోటీ చేయడాన్ని మిగతా సభ్యులు వ్యతిరేకించినప్పటికీ అధ్యక్షుడు కాకుండా ఆపలేకపోయారు.

# వైభవ్ టీమిండియాలో అరంగేట్రం చేయడం కష్టమే..



భారత క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ.. ఇంగ్లాండ్‌తో జరిగిన యూత్ వన్డే క్రికెట్‌లో పేలుడు బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. ఆతిథ్య ఇంగ్లాండ్ అండర్-19తో జరిగిన ఈ సిరీస్‌లో వైభవ్ 5 మ్యాచ్‌ల్లో 355 పరుగులు చేశాడు. ఇందులో 29 సిక్సర్లు, 30 ఫోర్లు ఉన్నాయి. ఇంతటి పేలుడు బ్యాటింగ్ చేసినప్పటికీ, వైభవ్ సూర్యవంశీకి ప్రస్తుతం టీమిండియాలో చోటు దక్కడం కష్టమే. వైభవ్ సూర్యవంశీ.. భారత సీనియర్ జట్టుకు ఎంపిక కావడానికి మరో ఏడాది వేచి చూడాల్సి ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఐసీసీ కొత్త నియమం. వైభవ్ సూర్యవంశీకి ఇప్పుడు 14 సంవత్సరాలు. ఐసీసీ నిబంధనల ప్రకారం, జాతీయ జట్టుకు ఆడే ఆటగాడికి కనీసం 15 సంవత్సరాలు నిండాలి. 2020లో, ఐసీసీ అంతర్జాతీయ క్రికెట్ కోసం కనీస వయస్సు నియమాన్ని రూపొందించింది. దీని ప్రకారమే జాతీయ ఆటగాళ్ళను ఎంపిక చేస్తారు. వైభవ్ సూర్యవంశీ ప్రస్తుత వయస్సు 14 సంవత్సరాలు. అంటే వచ్చే ఏడాది మార్చి 27 నాటికి అతనికి 15 సంవత్సరాలు నిండుతాయి. అప్పుడే అతను జాతీయ జట్టుకు అర్హత సాధిస్తాడు. గతంలో అంతర్జాతీయ క్రికెట్ ఆడటానికి కనీస వయోపరిమితి ఉండేది కాదు. దీని కారణంగా, పాకిస్తాన్‌కు చెందిన హసన్ రాజా కేవలం 14 సంవత్సరాల 227 రోజుల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ప్రస్తుత పరిస్థితిలో, వైభవ్ సూర్యవంశీ ఈ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం కష్టం. కానీ ప్రస్తుతం భారత టీ20 జట్టులో చోటు కోసం భారీ సంఖ్యలో ఆటగాళ్లు ఎదురుచూస్తున్నారు. అందువల్ల, బీసీసీఐ అలాంటి అభ్యర్థన చేసే అవకాశం లేదు. దీని కారణంగా, వైభవ్ సూర్యవంశీ భారతదేశం తరపున అంతర్జాతీయంగా అరంగేట్రం చేయడానికి కనీసం ఒక సంవత్సరం వేచి ఉండాల్సి ఉంటుంది.

ప్రభాత
నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






## తమన్ స్టూడియోలో ప్రభాస్ సందడి

### రాజాసాబ్సాంగ్స్ కంపోజింగ్‌పై ఆసక్తి

రెబల్ స్టార్ ప్రభాస్, మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'ది రాజా సాబ్'. హార్రర్, కామెడీ, రొమాంటిక్ కథాంశంతో రానున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధిలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్స్ మీడియా ఫ్యాక్టరి బ్యానర్ పై విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. తాజాగా రెబల్ స్టార్ ప్రభాస్ తమన్ మ్యూజిక్ సిట్టింగ్స్ లో దిగిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయితే తమన్ అందించిన సాంగ్స్ ప్రభాస్ కు నచ్చలేదని అందుకే స్వయంగా డార్లింగ్ దిగాడని కెమెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్. వాస్తవానికి రాజాసాబ్ సినిమాకు తమన్ ఎప్పడో సాంగ్స్ కంపోజ్ చేసి ఇచ్చేసాడు. అందులో కొన్ని సాంగ్స్ ను షూట్ కూడా చేసారు. ఆ తర్వాత స్క్రిప్ట్ లో వచ్చిన కొన్ని మార్పుల కారణంగా ముందు కంపోజ్ చేసిన సాంగ్స్ అన్నిటిని పక్కన పెట్టేసారు. ఇప్పడు మరలా తమన్ తో సాంగ్స్ ను కంపోజ్ చేపిస్తున్నారు. తమన్ అందుకోసం వర్క్ స్టార్ట్ చేసాడు. ఈ నేపథ్యంలోనే తమన్ స్టూడియోకు ప్రభాస్ వెళ్లి సరదాగా కాసేపు ఉండి వచ్చాడు. అంతే తప్ప వర్క్ నచ్చక కాదు. తమన్ సాంగ్స్ ఫినిష్ చేసాక సాంగ్స్ షూట్ చేసేందుకు షెడ్యూల్ ఎ÷-లాన్ చేస్తున్నారు మేకర్స్. తమన్ వర్క్ పట్ల మారుతీ చాలా అండ్ టీ-మ్ హ్యాపీ గా ఉన్నారు. జెట్ స్పీడ్ లో జరుగుతున్న రాజాసాబ్ ఈ ఏడాది డిసెంబర్ 5న థియేటర్స్ లో అడుగుపెట్టనున్నాడు.



## పెళ్లంటే జీవితకాలపు బాధ్యత

### నటి శృతిహాసన్ ఆసక్తికర విషయాలు వెల్లడి

తన వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ అభిమానులతో పంచుకునే నటి శ్రుతి హాసన్ పెళ్లి విషయంలోనూ ఆసక్తికర విషయాలను వెల్లడించారు. పెళ్లిపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. వివాహం అనే ఆలోచన కూడా తనకు భయాన్ని కలిగిస్తుందన్నారు. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి జీవితమంతా కష్టపడ్డాను. ఆ గుర్తింపును ఓ కాగితం ముక్కతో ముడిపెట్టాలనే ఆలోచన కూడా భయంకరంగా అనిపిస్తుంటుంది. వివాహ బంధాన్ని.. ఆ వ్యవస్థలో ఉన్న విలువలను నేను గౌరవిస్తాను. కానీ, వాటిని ధ్రువీకరించడానికి ఓ చట్టపరమైన కాగితం అవసరం లేదని నా అభిప్రాయం. నా జీవితంలో ఒకసారి నేను వివాహానికి చాలా దగ్గరగా వెళ్లాను. కానీ, అది ముడి పడలేదు. ఇద్దరు మనుషులు ఒక్కటవ్వాలంటే వారి అభిప్రాయాలు కలవాలి. అయినా, పెళ్లి అనేది ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన విషయం కాదు. అది జీవితకాలపు బాధ్యతని అన్నారు. మరికొన్ని రోజుల్లో 'కూలీ'తో పలకరించనున్న ఆమె.. ఈ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించారు. రజనీకాంత్‌తో కలిసి వర్క్ చేసిన అనుభవంతో పాటు తన కెరీర్ గురించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ హీరోగా వచ్చిన 'గబ్బర్ సింగ్'లో అవకాశం వచ్చినప్పుడు కొన్ని కారణాల వల్ల నేను నటించలేనని చెప్పాను. హరీశ్ శంకర్ నన్ను ఒప్పించారు. ఆ పాత్రలో నన్ను కాకుండా మరో నటిని ఊహించుకోలే నన్నారు. కానీ, ఆ సినిమా నా కెరీర్ మొత్తాన్ని మార్చేసింది. నేను నటించిన ఎన్నో సినిమాలు మంచి సక్సెస్‌ను సాధించినప్పటికీ తొలి విజయాన్ని ఇచ్చింది మాత్రం తెలుగు పరిశ్రమే. పవన్ ఎప్పుడూ వ్యవసాయం గురించి, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వారి గురించే మాట్లాడుతుండేవారు. ఆయనకు రాజకీయ రంగం కూడా సరిపోతుంది.మా నాన్న, రజనీకాంత్ ఇద్దరూ తమిళ ఇండస్ట్రీక్రి రెండు కళ్ల లాంటి వాళ్లు. రజనీకాంత్ సూపర్ స్టార్. ఇన్ని రోజులు మా నాన్న దృష్టికోణంలోనే ఆయన నాకు తెలుసు. 'కూలీ' సినిమాలో ఆయనతో వర్క్ చేస్తున్నప్పుడు పూర్తిగా తెలుసుకున్నాను. సెట్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉంటారు. తన చుట్టూ ఉండేవాళ్లు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. ఆయన ఎనర్జీకి ఎవరూ సరితూగరు. ఆయనతో కలిసి నటించే అవకాశం వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. ఇండస్ట్రీలో ఎంతోమంది గొప్ప నటులు ఉన్నారు. ఎవరి ప్రత్యేకతలు వారికి ఉంటాయి. అమితాబ్ బచ్చన్ , కమల్ హాసన్, రజనీకాంత్.. వీరందరినీ ఒకరితో ఒకరిని పోల్చలేం అని శ్రుతి వివరించారు.



## రేణూదేశాయ్ సర్జరీ గురించి నెట్టింట ఆసక్తి

2009లో పవన్ కల్యాణ్‌ను ప్రేమ వివాహం చేసుకున్న రేణు దేశాయ్, అకీరా నందన్, ఆద్య అనే ఇద్దరు పిల్లలకు తల్లయ్యారు. 2012లో వీరి వివాహ బంధానికి బీటలు వారాయి.. విడాకుల అనంతరం రేణు సినిమాలకు కూడా దూరమయ్యారు. అప్పటినుంచి తల్లిగా తన పాత్రను పోషిస్తూ పిల్లలకే ప్రత్యేక సమయం కేటాయించారు. అయితే రేణూ దేశాయ్‌కి సంబంధించిన ఓ వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. రేణూ దేశాయ్ తాజాగా తన ఇన్‌స్టా స్టోరీలో కూతురు ఆద్యతో దిగిన పిక్ షేర్ చేస్తూ.. సర్జరీ తర్వాత నా ముద్దుల కూతురితో కలిసి డిన్నర్ డేట్‌కి బయటకు వెళ్లాను అంటూ క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఈ పోస్ట్ తర్వాత రేణూ దేశాయ్‌కి సర్జరీ జరగడమేంటి, ఆమెకు ఏమైందని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఇక రేణూ దేశాయ్ దాదాపు 20 ఏళ్ల విరామం తర్వాత రవితేజ నటించిన 'టైగర్ నాగేశ్వరరావు' సినిమాలో నటించారు. హేమలత లవణం పాత్రలో కనిపించినా.. ఆ సినిమా ఫెయిల్ కావడంతో ఆమె మళ్లీ సినిమాలపై ఆసక్తి చూపడం లేదు. రేణు దేశాయ్ ఇప్పుడు జంతు హక్కుల కోసం పోరాడుతున్న ప్రముఖ సామాజిక కార్యకర్తగా మారారు. మూగజీవాల సంక్షేమానికి సొంతగా ఎన్జీవో కూడా ప్రారంభించారు. ఈ సంస్థకు ఉపాసన కొణిదెల అంబులెన్స్ సదుపాయం అందించడం విశేషం. ఇక ఇదిలా ఉంటే రేణ ఇటీవల రెండో పెళ్లిపై ఓపెన్ అయింది. అకీరా, ఆద్యే నన్ను పెళ్లి చేసుకోమని ప్రోత్సహిస్తున్నారు. నువ్వు ఎవరితో హ్యాపీగా ఉంటావో వాళ్లని పెళ్లి చేసుకో అంటున్నారు. మరో రెండేళ్లో నా పిల్లలకి పూర్తి అవగాహన వస్తుంది. అప్పుడు తప్పకుండా ఓ వ్యక్తిని పెళ్లి చేసుకుంటానని పేర్కొంది రేణూ.



## సాయిపల్లవి సీతకి సరిపోదంటూ విమర్శలు

ఇండియన్ సినిమా హిస్టరీలో భారీ బడ్జెట్ తో రాబోతోంది రామాయణ మూవీ. రణ్ బీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా, సాయిపల్లవి సీతగా కనిపిస్తున్నారు. నితేష్ తివారీ డైరెక్షన్ లో వస్తోంది. దాదాపు రూ.900 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను బాలీవుడ్ నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ సాయిపల్లవిని పనిగట్టుకుని కొందరు నార్త్ యూట్యూబ్ ఛానెళ్లు, కొందరు బాలీవుడ్ మీడియా వాళ్లు ట్రోల్స్ చేస్తున్నారు. సాయిపల్లవి సీత పాత్రకు సరిపోదంటూ తెగ పోస్టులు పెడుతున్నారు. కాజల్ రావణుడి భార్యగా, రకుల్ శూర్పనకగా నటిస్తున్నారంటూ ఒక ప్రచారం అయితే

నడుస్తోంది. దీంతో కాజల్ లాంటి అందమైన భార్య ఉండగా రావణుడు అందంగా లేని సాయిపల్లవి కోసం పరితపించడం ఏంటని వెకిలి పోస్టులు పెట్టేస్తున్నారు. పైగా గో వధ చేసే వారిపై గతంలో సాయిపల్లవి సానుభూతి చూపించింది కాబట్టి ఆమెను సీత పాత్రకు తీసుకోవడం ఏంటని ట్రోల్స్ చేస్తున్నారు. కానీ సాయిపల్లవి సీత పాత్రకు న్యాయం చేస్తుందని ఆమె ఫ్యాన్స్ అంటున్నారు. ఎందుకంటే సీతమ్మ పాత్రలో చేయాలంటే అద్భుతమైన నటన వచ్చి ఉండాలని.. అది సాయిపల్లవికే ఉందంటున్నారు. పైగా ఇతర హీరోయిన్లలాగా సాయిపల్లవి ఎలాంటి ఎక్స్ పోజింగ్, బోల్డ్ పాత్రలు చేయలేదని.. కాజల్, రకుల్ అలాంటి పాత్రలు చేశారని చెబుతున్నారు. సీతమ్మ పాత్రలో చేయడానికి ఉండాల్సిన అన్ని అర్హతలు సాయిపల్లవికి ఉన్నాయంటున్నారు. అందం ముఖ్యం కాదని.. అభినయమే ముఖ్యం అంటూ ఆమెకు మద్దతు ఇస్తూ నార్త్ మీడియాను ఏకి పారేస్తున్నారు.



## సర్దార్ 2 25న విడుదల

2012లో ప్రేక్షకుల ముందుకు వచ్చి నవ్వులు పంచిన సినిమా 'సన్ ఆఫ్ సర్దార్'కి కొనసాగింపుగా తెరకెక్కిన చిత్రం 'సన్ ఆఫ్ సర్దార్ 2'. అజయ్ దేవగణ్, మృణాల్ ఠాకూర్ ప్రధానపాత్రల్లో నటించిన ఈ సీక్వెల్ జులై 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా టీమ్ దీని ట్రైలర్‌ను విడుదల చేసింది. పంజాబీ అమ్మాయిగా సర్దార్‌తో కలిసి నవ్వులు పంచుతోంది మృణాల్. విజయ్ కుమార్ అరోరా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

## 18నుంచి అమెజాన్ ప్రైమ్‌లోకి కుబేర

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా జులై 18 నుంచి స్ట్రీమింగ్ కానుంది. గత కొన్ని రోజులుగా దీని ఓట టీ- విడుదలపై ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ.. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ అమెజాన్ ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశంలోనే అత్యంత సంపన్నుడైన గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ సీఈవో నీరజ్ మిత్ర (జిమ్ సర్భ్) ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా నిలవాలని కలలు కంటుంటాడు. ఆ కల కోసం ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సాగర్ ప్రాజెక్ట్‌ను వినియోగించుకోవాలనుకుంటాడు. రూ.లక్ష కోట్ల డీల్ కుదుర్చుకుంటాడు. ఆ మొత్తం డబ్బులో రూ.50 వేల కోట్లు బ్లాక్‌లో.. మిగిలిన డబ్బు వైట్‌లో ఇవ్వాలని నీరజ్‌కు సిద్ధప్ప షరతు విధిస్తాడు. ఈ పనిని సమర్థంగా చేయడం కోసం జైల్లో ఉన్న మాజీ సీబీఐ అధికారి దీపక్ తేజ్ (నాగార్జు)ను బయటకు తీసుకొస్తాడు. ఈ పని కోసం దీపక్ బిచ్చగాళ్లను ఎంచుకుంటాడు. ఈ పని పూర్తి కాగానే ఆ నలుగురు బిచ్చగాళ్లను చంపేయాలని నీరజ్ ప్లాన్ చేయగా.. వారిలో ఒకడైన దేవా (ధనుష్) తప్పించుకుంటాడు. మరి వీళ్ల చేతికి దేవా దొరికాడా? తన ఖాతాలో ఉన్న వేల కోట్ల డబ్బును దేవా ఏం చేశాడన్నది మిగిలిన కథ. శేఖర్ కమ్ముల మూవీ కావడంతో ఆసక్తి పెరిగింది. అయితేఅనుకున్నంతగా ఇది సక్సెస్ సాధించలేదన్నది వేరు విషయం.




Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

శనివారం
12 జూలై 2025




# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



**నేటి సాక్షి,దేవరకద్ర జులై 11 :** నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంమని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధు-సూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చిన్నచింతకుంట మండలం పెద్ద వడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.20 లక్షల నిధులతో చేపట్టిన పాఠశాల మౌలిక వసతులు, డ్యూయల్ డెస్కులు తోపాటు నూతనంగా నిర్మించిన సైన్స్ కంప్యూటర్ ల్యాబ్ లను శుక్రవారం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రసంగించారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు సమకూర్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఒకటే మార్గం అన్నారు. అందుకే ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు ఎమ్మెల్యే మాట్లాడి అన్ని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారితో కాసేపు గడిపి సరదాగా ఫోటోలు దిగారు. పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి కరచాలనం చేయడానికి విద్యార్థులు పోటీపడ్డారు. దీంతో ఎమ్మెల్యే ఎంతో సమయమనంతో విద్యార్థులందరిని పలకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం

- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్
- జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ ఎంఓ డాక్టర్ జగదీశ్వర్



**నేటి సాక్షి మహబూబాబాద్, నరసింహులపేట భూక్యా రవినాయక్ (జులై 11) :** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని 2025 జూలై 11వ తేదీన ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ రవి రాథోడ్, జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్ లు సంయుక్తంగా ప్రారంభించిన ర్యాలీ, జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి నుంచి నెహ్రూ సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ జనాభా నియంత్రణ అవసరాన్ని గురించి ప్రజల్లో చైతన్యం పెంచడం ద్వారా ఆరోగ్య వంతమైన సమాజాన్ని నిర్మించ వచ్చునని తెలిపారు. ప్రతి సంవత్సరం జూలై 11న "ప్రపంచ జనాభా దినోత్సవం" గా జరుపు కుంటున్నామని జనాభా పెరుగుదల ప్రపంచ సవాళ్లకు మూలమని పెరిగిపోతున్న జనాభా సమస్య (జనాభా విస్ఫోటనం) దాని వల్ల కలిగే నష్టాల గురించి (నిరుద్యోగం, పౌష్టిక ఆహార లోపం, ఆకలి చావులు) విద్యార్థులకు, యువతకు, ప్రజలకు, సమావేశాల ద్వారా, సమాజాన్ని చైతన్యము చేయడం ద్వారా, ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా, జనాభాను స్థిరీకరించడం జరుగుతుందని, అందుకే ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూలై 11న ఒక నినాదం ద్వారా ప్రపంచ ప్రజలకు సందేశం ఇవ్వడం జరుగుతుందని తెలుపుతూ , కుటుంబ నిర్వహణ, సురక్షిత మాతృత్వం, ఆరోగ్యపూరిత జీవన శైలిపై వివిధ సందేశాలతో ర్యాలీ కొనసాగింది. జనాభా నియంత్రణపై అవగాహన కల్పించేందుకు పంచాయతీ స్థాయిలో కూడా సమగ్ర కార్యక్రమాలు ఈ నెల 18 వ తేదీ వరకు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జిల్లా జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ జనాభాను అరికట్టడం ద్వారా వనరులను సక్రమమైన పద్ధతులలో వినియోగిస్తూ, యువతారానికి ఉద్యోగ, ఉపాధి కల్పిస్తూ, దేశాన్ని అభివృద్ధి పదములో నడుపుటకు ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొంటూ, అర్హులైన దంపతులు బిడ్డకు ,బిడ్డకు మధ్య ఎడం కోసం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించి, మరొక ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వవచ్చని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక ఐఎంఏ హాల్ లో జరిగిన సమావేశానికి జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన జరిగిన సమావేశములో కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, వైద్యాధికారులు, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆశా నోడల్ ఆఫీసర్ సక్కుబాయి, ఆరోగ్య విద్యాభోధకులు కె.వి. రాజు, శారధ, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, లోక్య, మనోహర, అరుణ్, అనిల్ ఆరోగ్య కార్యకర్తలు. ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

## విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలు చేరుకోవాలి-ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహేశ్వరీ జనరల్ స్టోర్ ఆధ్వర్యంలో రంగా సరిత-కిరణ్, రంగా లక్ష్మీప్రసన్న-కిషోర్ ల చేతుల మీదుగా శుక్రవారం కంప్యూటర్ సైన్స్ 80 మంది విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్( ప్రతి విద్యార్థికి 5 నోట్ బుక్స్ మరియు పెన్ను) ల పంపిణీ చేసినట్లు కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేసిన దాతలకు శాలువాలతో సన్మానం చేసి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, కష్టపడి చదివి, ఉన్నత ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించిన విద్యార్థులకు, ఇంజనీరింగ్ కళాశాలలో ఉచిత ప్రవేశాలు పొందే అవకాశం ఉంటుందని తెలియజేశారు. కష్టపడి చదివి కళాశాల పేరును నిలబెట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, స్వయంపాకల ప్రవీణ్ కుమార్, సల్మా మహమూద్, మధుసూదన్ మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో పేట సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 11 :** నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద గ్రామంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దామరగిద్ద మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంక్ నుండి హైస్కూల్ వరకు సిసి రోడ్డు లేక వర్షం వస్తే నీళ్లన్నీ రోడ్డుమీదికే వస్తున్నాయి దీనివల్ల పిల్లలు నీళ్లల్లో నానుకుంటూ స్కూల్ లకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. అట్లానే కనకరాయిని గుడి దగ్గర డ్రైనేజీ లేక నీళ్లన్నీ రోడ్డు మీదకి వచ్చి దుర్గంధం వెదజల్లుతుంది అట్లాగే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 30 లక్షలు సీసీ రోడ్లకు డ్రైనేజీలకు వచ్చి నాలుగైదు నెలలు గడుస్తున్న పనులు ప్రారంభించలేదని వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది. వెంబడే సిసి రోడ్లు డ్రైనేజీలు వేసి ఇబ్బందులను తొలగించాలని కోరడం జరిగింది దీనికి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారు స్పందిస్తూ ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జోషి, మోహన్, మహేష్, కనుకప్ప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నను చంపిన తమ్ముడు



**నేటి సాక్షి భూమయ్య మెదక్ :** కుల్చారం మండలం లో కొల్చారం: మానవ సంబంధాలు మంటగలుస్తున్నాయి. ఆర్థిక విషయాలతో అన్నదమ్ములే కొట్టుకొని చస్తున్నారు. ఇలాంటి సంఘటన శుక్రవారం మధ్యాహ్నం కొల్చారం మండలం అమ్సానపల్లి కల్లు డిపో వద్ద జరిగింది. సంఘటన జరిగిన సమయంలో ప్రత్యక్ష సాక్షులు తీసిన వీడియో కొల్చారం మండలంలోని పలు గ్రూపులలో వైరల్ గా మారింది. అంసాన్పల్లి వసురం తండా కు చెందిన రామావత్ మంఖ్య (45) ను అతని సోదరుడు మోహన్కు గ్రామంలోని కళ్ళు డిపో వద్ద మద్యం మత్తులో ట్రాక్టర్ అద్దె డబ్బులు విషయంలో గొడవ జరిగింది. దీంతో మోహన్ కళ్ళు సీసా తో మంఖ్య మెడపై పొడిచి చంపాడు .చనిపోయిన తర్వాత కూడా మంఖ్య తలకు చేతి రుమాలతో ఉరివేసి హిస్టారీతిగా కొట్టిన వీడియో మండలంలో వైరల్ గామారింది ఇంకా పూరి వివరాలు తెలియాల్సి ఉంది

# తిరుపతి లో ఓపెన్ చెస్ టోర్నమెంట్

## పోస్టర్ ను ఆవిష్కరించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** జులై 20 వ తేదీ ప్రపంచ చదరంగ దినోత్సవం సందర్భంగా, తిరుపతి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, S.V. మెడికల్ కాలేజీ నందు తిరుపతి ఓపెన్ చెస్ టోర్నమెంట్ జరగనున్నది. దీనికి సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం తుడా చైర్మన్, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాలర్స్ దివాకర్ రెడ్డీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఓపెన్ చెస్ టోర్నమెంట్ నందు తిరుపతి జిల్లా కు చెందిన క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు, అన్ని వయసుల స్త్రీ, పురుషులు పాల్గొనవచ్చునని తెలియజేశారు. విద్యార్థులు ప్రతిరోజు చెస్ ఆడడం వలన తెలివితేటలు పెరగతాయని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో చర్చించి త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చెస్ పై శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా చెస్ అసోసియేషన్ ప్రతినిధులు, బాలాజి చౌదరీ, శ్రీనివాస సూరి, వెంకట్, అనిల్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

## మరికల్,ధన్వాడలో ర్యాలీ



**నేటిసాక్షి నారాయణపేట, జులై 11 :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మరికల్, ధన్వాడ మండల కేంద్రాలలో శుక్రవారం నాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో కనుక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాఘవేందర్ రెడ్డి, వాడ మండల డాక్టర్ అనూష, ఎం పి హెచ్ ఈవో కథలప్ప, సువర్ణ, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులుగా ఇందిరాగాంధీ చౌరస్తాలో మోటార్ సైకిల్

## హెల్మెట్ వాహనం గలదు



**నేటి సాక్షి, నారాయణపేట, జులై 11:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో గల టీ స్టాల్ దగ్గర గత మూడు రోజుల నుండి టీఎస్ 13,ఇ బీ 0240 గల మోటార్ సైకిల్ హెల్మెట్ సహా వాహనం నిలిచి ఉంది. టీ స్టాల్కు వచ్చేవారు గత మూడు రోజుల నుండి వాహనం ఇక్కడనే వదిలిపెట్టి పోయారని వాపోతున్నారు. ఇట్టి విషయంపై శుక్రవారం పోలీసులకు ప్రజలు సమాచారం అందించారు.

# శ్వాస ఉన్నంతవరకు వైఎస్ఆర్సిపి పార్టీలోనే

- మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి చొరవతోనే కటికపల్లిపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి
- కటిక పల్లి సర్పంచ్ మార్కొండయ్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** నా ప్రాణం ఉన్నంతవరకు వైఎస్ఆర్సిపి పార్టీలోనే కొనసాగుతా అని.. కొంతమంది నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని... ఓరి ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన నాలో తుది శ్వాస ఉన్నంతవరకు వైఎస్ఆర్సిపి పార్టీలోనే కొనసాగుతాయని కటికపల్లి సర్పంచ్ మార్కొండయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువారం గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు కటికపల్లి పంచాయతీ లో సుపరిపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నా ఇంటి వద్దకు వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావును స్థానిక సర్పంచ్ గా నేను మర్యాద పూర్వకంగా కలిసి, సాలువుతో సన్మానించడం కానీ కొంతమంది వ్యక్తులు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తనకు రాజకీయ బిక్ష పెట్టిన మాజీ మంత్రివర్యులు డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, గంగాధర నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి, చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి, రుణపడి ఉంటానని అన్నారు. నాలో తుది శ్వాస ఉన్నంతవరకు... జగనన్నను సీఎం చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ థామస్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావును కోరాను అని అన్నారు. వీటిని జీర్ణించుకోలేని కొంతమంది వ్యక్తులు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు కటికపల్లి పంచాయితీ గ్రామాల్లో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి కృషిచేసి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం లో ఇంచార్జ్ కృపాలక్ష్మిని భారీ మెజారిటీతో గెలిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా క్రియాశీలక కార్యదర్శి కుప్పయ్య, నియోజకవర్గం నాయకుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైఎస్ఆర్సిపి లీగల్ ఉపాధ్యక్షులుగా పసుపల సుధాకర్



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** వైఎస్ఆర్సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా రేఖలచేను గ్రామానికి చెందిన పసపల సుధాకర్ రెడ్డి నియమిస్తూ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది శుక్రవారం రామచంద్రపురం లో విలేకరులతో ఆయనమాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి లీగల్సేల్ ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి చంద్రగిరి నియోజకవర్గ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హర్షిత్ రెడ్డికి మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు అందరి సమన్వయం తో పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేస్తాను అన్నారు కార్యకర్తలకు న్యాయ సలహాలు సందేహాలు ఎప్పటికప్పుడు నా ఫోన్ నెంబర్ 8500022622,.. 8500098855, సంప్రదిస్తే పార్టీ కొసం నాయకులు కార్యకర్తలకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పాటూరు మధు తదితరులు పాల్గొన్నారు

# నిందితునికి సంవత్సరం జైలు శిక్ష

## రూ, 1000 రూపాయలు జరిమానా



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 11 :** నారాయణపేట జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ (జఫ్సీమ్) బి. సాయి మనోజ్ గారు నిందితుని పై నేరము నిరూపణ అయినందున ఒక సంవత్సరం జైలు శిక్ష, 1000/-రూపాయల జరిమానా విధించడం జరిగింది అని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఉట్కూరు మండలం, పెద్ద జట్రం గ్రామానికి చెందిన నరసప్ప s/o రాజన్న, వయస్సు 45 సం. లు అనే వ్యక్తి పని నిమిత్తం నారాయణపేటకు రాగా అదే గ్రామానికి చెందిన బూడిది రాములు s/o కిష్టప్ప వయస్సు 35 సం. లు ఊరిలో పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని ఒక హెూటల్ ముందల నిలబడి ఉన్నా నర్సప్ప ను బండరాయితో తల పై కొట్టగా తలకు బలమైన గాయమైనందున నారాయణపేట పోలీస్ స్టేషన్లో తేది:24.05.2016 నాడు ఫిర్యాదు ఇవ్వగా అప్పటి పేట ఎస్సై సాయికుమార్ కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ నమోదు చేయగా ప్రస్తుత సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కోర్టు ఏఎస్ఐ కృష్ణయ్య గౌడ్, సీడో అరవింద్ కుమార్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్ గారు కోర్టులో వాదనలు వినిపించగా గౌరవ జఫ్సీమ్ ప్రిన్సిపాల్ జడ్జిగారు ఈ రోజు తీర్పు వెలువరించడం జరిగింది. నిందితునికి కోర్టులో శిక్ష పడినందున ఎస్పీ పోలీస్ అధికారులను, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభినందించారు.

# పొలిటికల్ సైన్స్ లో డాక్టరేట్ పట్టా పొందిన రాకం విష్ణు

## సన్మానించిన ఎంపీడీవో నరసింహమూర్తి



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి జులై 11:** కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవం లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందిన రాకం విష్ణు నల్ల పిల్లి పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నల్లబెల్లి ఎంపీడీవో నరసింహమూర్తి సమక్షంలో శాలువతో సన్మానించారు. వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈదునూరి రవీందర్ రెడ్డి, నక్కిరెడ్డి మహేందర్ ,నల్లబెల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉడుత రాజేందర్, బానోత్ కృష్ణ ఎంపీడీవో ఆఫీసులో శాలువాతో సన్మానించి ఇలాగే అందరికి ఆదర్శంగా ఉండి మంచి మార్గంలో ముందుకు సాగాలంటూ అభినందించారు . ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టిఎస్ రాష్ట్ర బాధ్యులు గౌని చంద్రశేఖర్, డి శ్రీధర్ బాబు, రామస్వామి, సిహెచ్ రాజేందర్ జిల్లా బాధ్యులు ఎస్ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బాలు, ఉపాధ్యాయులు బానోతు బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై,బెల్టుల పంపిణీ



**నేటి సాక్షి (కరీంనగర్) :** వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయిలేని కరుణాకర్ రెడ్డి పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులందరికీ టై బెల్ట్ ల పంపిణీ చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగంపేట చంద్రశేఖర్ రావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకతతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, రాగి జావా,మధ్యాహ్న భోజనం లాంటి అనేకరకాల వనరులు ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. గ్రామస్తులందరూ ఆలోచించి పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపత్, అనిల్ కుమార్,విమల అంగన్వాడి టీచర్ శ్రీవాణి మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు నర్సమ్మ,తిరుమల తదితరులు పాల్గొన్నారు

# డ్రోన్ తో పిచికారి..అధిక దిగుబడులకు దారి




**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి జులై 11:** నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామంలో వ్యవసాయ శాఖ, ఇఫ్కో వారి ఆధ్వర్యంలో డ్రోన్ తో నానో యూరియా నానో డి ఏ పి మందులు పిచికారి డెమో ప్రదర్శించరు. ఇట్టి కార్యక్రమం లో ఇఫ్కో, వ్యవసాయ అధికారులు రైతులకు డ్రోన్, నానో యూరియా , డి ఏ పి పిచికారి ద్వారా కలిగే ప్రయోజనాలు, సాంకేతిక పరిజ్ఞానం గురించి అధికారులు వివరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు. దామోదర రెడ్డి మాట్లాడుతూ రైతులు డ్రోన్ ద్వారా పిచికారి చేసి అధిక దిగుబ డులు పొందాలని,డ్రోన్ ద్వారా పంట కి కావల్సిన మందు సమపాళ్లలో అందుతుందని, డ్రోన్ ద్వారా తక్కువ సమయం లో నే తక్కువ ఖర్చు తో కచ్చితమైన ఫలితాలు పొందచ్చని చెప్పారు. ఇఫ్కో మార్కెటింగ్ ఆఫీసర్ విశాల్ షిండే మాట్లాడుతూ డ్రోన్ యొక్క పని విధానం,డ్రోన్ వాడకం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తక్కువ ధరకే డ్రోన్ సర్వీస్ ని అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రజిత బన్న , ఏఈఓ శ్రీకాంత్ ,ఇఫ్కో ప్రతినిధి జీవన్ ,ఎరువుల దుకాణాల ప్రతినిధులు ,రైతులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని బీఆర్ఎస్

## ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ధ్వజం..



**నేటి సాక్షి, దేవరకద్ర జులై 11:** గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆరోపించారు. దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మదనాపురం మార్కెట్ యార్డులో శుక్రవారం హమాలీ సంఘం భవన నిర్మాణం కోసం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కార్మికుల గురించి ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. నిరంతరం చెమటోడ్చే కార్మికుల కష్టాలను గుర్తించి వారు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా ప్రస్తుతం భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వాకిటి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి అద్దాల పంపిణీ



**నేటి సాక్షి, నారాయణపేట, జిల్లా 11 :** నారాయణపేట జిల్లాలోని మాగనూర్ మండలం వద్వాడ్ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి సహకారంతో లయన్స్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి శస్త్ర చికిత్స చేసుకున్న వారికి అందజేత మఖ్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం వద్వాడ్ గ్రామంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా దాదాపు 35మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్ నగర్ లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి వద్వాడ్ గ్రామానికి చేరుకున్న వారికి శుక్రవారం రోజు ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కంటి శస్త్ర చికిత్సలు చేసుకున్న వారు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్న శ్రీహరి అన్న సేవా సమితి కి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర మంత్రివర్యులు తెలపడం జరిగింది , కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్ , అసముద్దీన్, బోయ నరసింహ , రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యం గౌడ్, ఖాజాద్దీన్ వద్వాట్ గ్రామం నాయకులు రవీందర్, రాఘవరెడ్డి, గోపాల్ రెడ్డి, జానప్ప, రాములు ,ఈదప్ప తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
12 జూలై 2025


# నిరాశ్రయుడైన వృద్ధ వికలాంగునికి ఆశ్రయం

## కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన సందర్భంగా నిరాశ్రయుడైన వృద్ధ వికలాంగునికి ఆశ్రయం కల్పించిన బీజేపీ నాయకులు



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి జూలై 11:** నల్లబెల్లి మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా రైతు వేదిక సమీపంలో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ నివాసం లేని వృద్ధ వికలాంగునికి బిజెపి మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఆశ్రయం కల్పించారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ మాట్లాడుతూ బండి సంజయ్ జన్మదిన సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సూచనమేరకు చెట్టు కింద జీవనం సాగిస్తున్న జున్ను సుదర్శన్ రేకుల షెడ్డు నిర్మించి ఆశ్రయాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఎటు కదలలేని స్థితిలో ఉన్న వృద్ధ వికలాంగుని ప్రభుత్వం అందిస్తున్న వికలాంగుల పెన్షన్ ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వృద్ధ వికలాంగుడైన జున్ను సుదర్శన్ వికలాంగుల పెన్షన్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు, యువమోర్చ మండల నాయకులు తిమ్మాపురం శివ, మండల ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్ ,సింగిరెడ్డి యాదగిరి ,మండల కార్యదర్శి మర్రి నాగరాజు,ముచ్చింపుల గ్రామ పార్టీ అధ్యక్షులు ఊటుకూరు చిరంజీవి, పార్టీ సీనియర్ నాయకులు వల్లే పర్వతాలు,బోట్ల ప్రతాప్, ధర్మారం క్రాంతి, నాగపురి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ఒక కీలక పథం

## యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం



**నేటి సాక్షి, నారాయణపేట, జూలై 11 :** శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ ధన్వాడ లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు పాఠశాల విద్యా శాఖ సంయుక్తంగా అమలు చేస్తున్న యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం లో భాగంగా, మన పాఠశాలలో పలు పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టబడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో పర్యావరణంపై అవగాహన పెంచడం, బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రోగ్రాం కింద, ఔషధ మొక్కల తోట ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల విద్యార్థులకు ఆయుర్వేద ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై అవగాహన ఏర్పడుతోంది. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులలో ప్రకృతి పట్ల గౌరవభావాన్ని పెంచే విధంగా ఉండగా, సమాజానికి కూడా ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి "నేడు కొమ్మలు నాటితే రేపటి తరం జీవించగలదు" అనే సందేశాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎర్త్ లీడర్లు, హెచ్ఎం శ్రీ నరసింహ చారి, సైన్స్ టీచర్స్ సౌభాగ్యాలక్ష్మి, వెంకటమ్మ ఉపాధ్యాయ బృందం, మరియు సిజిఆర్ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. పిల్లలు స్వయంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం, నీటి పరిరక్షణ మార్గాలను పరిశీలించడం చూస్తుంటే భవిష్యత్ మన చేతుల్లో సురక్షితంగా ఉందనే నమ్మకం కలుగుతోంది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న పాఠాలకే కాకుండా, జీవిత పాఠాలను కూడా పొందుతున్నారు.

# బిటి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలి

## కొండాపూర్ నుండి చెర్లపల్లి గ్రామం వరకు బిటి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలి





**నేటి సాక్షి, నారాయణపేట, జులై 11 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని కొండాపూర్ నుండి చర్లపల్లి వరకు నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డు విషయము పేట ఎమ్మెల్యే కు ఇట్టి రోడ్డు అధ్వానంగా తయారయ్యింద చర్లపల్లి గ్రామ యువకుడు మొగులయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇట్టి రహదారిపై సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి మారుమూల గ్రామం అయినటువంటి చర్ల పల్లెకు రోడ్డు వేయించ గలరని కోరుకుంటున్నాము మన ఎమ్మెల్యే పర్ణీకమ్మ గారికి దృష్టికి తీసుకురావడం జరిగినది. వర్షాల వల్ల రోడ్లు తెగిపోయి బస్సు సౌకర్యం సైకిల్ మోటార్స్ సౌకర్యము లేక మరి వారం రోజులైనా ఊరుని వదిలి వెళ్లే పరిస్థితి లేక నానా ఇబ్బందులు ఎదుర్కొన్నాము కావున గ్రామ సెక్రెటరీ గారైన కృష్ణయ్య గారికి రోడ్డు విషయం వీట్ రోడ్డు విషయం అడగడం జరిగింది. అధికారులకు మన ఊరు ఇబ్బందుల గురించి తెలపగలరని మరి కోరుకుంటూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు చర్లపల్లి మొగులయ్య కోరారు.

# ఎమ్మెల్యే సొంత ఊరిలో ఒక గుంత పూడ్చి లేని సర్కార్

## ధన్వాడ గ్రామ పంచాయతీ సెక్రటరీని నిలదీసిన మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 11 :** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో గత రెండు నెలలుగా కంసన్ పల్లి రోడ్డుకు మధ్యలో గుంత పడి ప్రజలు అవస్థ పడుతుంటే ఎవరికి కనిపించడం లేదా ఇదే విశయమై బీఆర్ఎస్ అధ్వర్యంలో పంచాయతీ కార్యలయంలో కార్యదర్శిని కలిసి సమస్యను విన్నవించి నిలదీయడం జరిగింది పంచాయతీలో నిదుల కొరత ఉ ఒదంటు గ్రామ కార్యదర్శి బీఆర్ఎస్ నాయకులకు సమాచారం చెప్పుకొచ్చారు కాగా ఎమ్మెల్యే చిట్టేం పర్ణిక రెడ్డి గారు గతంలో ధన్వాడ వచ్చినప్పుడు ధన్వాడ మా ఊరు ఇక్కడ ఏ సమస్య కూడా పెండింగ్ లో ఉంచరాదు ఏ చిన్న సమస్యా జరిగినా వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే గారు ప్రజల ముందు ఆదేశాలిస్తే రెండు నెలలైనా ఈ గుంత పరిస్థితి ఎమ్మెల్యే గారికి కనిపించలేదా. ఎమ్మెల్యే గారి మాటలు కేవలం ప్రజలముందు మైకు ముందు మాత్రమే గొప్పలు చెప్పారు మరి ఇక్కడ గుంత ఏర్పాడి రెండు నెలలౌతున్నా రెండు లక్షలు గుంత మరమ్మత్తుకు ఎమ్మెల్యే గారు మంజూరు చేయడం చేతకాదా లేకా అధికారులు మాకెందుకులే అనుకున్నారా.? సమస్యలు పరిష్కారించాలని అధికారుల వద్దకు వేళ్తుంటే అధికారులు మాత్రం మాతో ఏం డబ్బులు లేవని చేతులెత్తేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే కాంగ్రెస్ సర్కార్ ఏం చేస్తుందో అధికారుల మాటల ద్వారానే తెలుస్తోంది ఎమ్మెల్యే సొంత ఊరిలో ఒక గుంత పూడ్చి లేని సర్కార్ ఉందంటే అది ఎమ్మెల్యేకే సిగ్గుచేటు కాదా అంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు సమస్యలు పరిష్కారించాలని బీఆర్ఎస్ నాయకులు అధికారులను అడుగుతుంటే చేతులెత్తేస్తే మరి సమస్యలు ఎవరు పరిష్కారిస్తారు. అధికారులు ఎవరు పట్టినట్లు ఉంటే ఎలా. గ్రామ పంచాయతీ దగ్గర నిధులు లేకపోతే కనీసం తాత్కాలిక మరమ్మత్తులు ఐనా చేయించాలి కానీ ఎవరూ పట్టనట్లు ఉంటే గ్రామాన్ని ఎవరు పట్టంచుకోలని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరగా రేపు తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపడతామని గ్రామ పంచాయతీ సెక్రటరీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లేష్ గౌడ్,ే క. శివారెడ్డి , వడ్ల శాంతి కూమార్, ఇర్ఫాన్, చెట్టు కింద రాము, అంజీ, మెకానిక్ భాను, కృష్ణ దాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి.. పొన్నారి.. చిట్టెమ్మ నిన్నెవరు కొట్టారమ్మ



**నేటి సాక్షి, దేవరకద్ర జూలై 11 :** దేవరకద్ర నియోజకవర్గంలో గత కొన్ని రోజులు జరుగుతున్న పలు కార్యక్రమాలు, సమావేశాలలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ప్రజలతో మమేక మవుతున్నారు. చిన్నారులతో ప్రేమతో మసులుకుంటున్నారు. ప్రతిరోజు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పలు సమావేశాలలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో జరుగు సమావేశాలలో కార్యక్రమాలకు హాజరైన ప్రజలతో ఆత్మీయతతో పలకరిస్తున్నారు. చిన్నారులతో ప్రేమతో వ్యవహరిస్తున్నారు. దీంతో అందరి దృష్టిని జిఎంఆర్ ఆకర్షిస్తున్నారు. ఎమ్మెల్యే హోదాలో ఉండి ప్రజలతో మమేకమవుతున్న జిఎంఆర్ ను పలువురు అభినందిస్తున్నారు. సమావేశాలలో ఆయన మసలుకుంటున్న తీరును అభినందిస్తున్నారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని మదనాపురం మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ఓ సమావేశానికి హాజరైన ఓ చిన్నారిని ఏకంగా తన ఒడిలో కాసేపు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కూర్చోబెట్టుకున్నారు. ఈ విధంగా ఆయా సమావేశాలలో చిన్న, పెద్ద తారతమ్యం భేదం లేకుండా ప్రతి ఒక్కరిని పలకరిస్తున్నారు. తమ వద్దకు వచ్చిన వారిని ఎంతో ఓపికతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. దీనిని చూసి ప్రతి ఒక్కరూ అదే జిఎంఆర్ మార్క్ అని అంటున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన అమరేశ్వర్ రెడ్డి



**నేటి సాక్షి, దేవరకద్ర జూలై 11 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం గుడిబండ లో శుక్రవారం బాధితులకు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌని అమరేశ్వర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును అందజేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం బాధితులకు ఈ చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌని అమరేశ్వర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. నరసింహారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఎం శ్రీనివాసులు, జి.సంజీవ, జి.రంజిత్ రెడ్డి గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జలశక్తి అభియాన్ కేంద్ర బృందం పర్యటన



**నేటి సాక్షి,వేమనపల్లి :** జలశక్తి అభియాన్ పనుల పరిశీలినలో భాగంగా కేంద్ర బృందం శుక్రవారం మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. భూగర్భ జలలా శాస్త్రవేత్త కొల్లి రాంబాబు బృందం ఉపాధి హామీలో జరిగిన నీటి సంరక్షణ పనులు,ఇంకుడు గుంతలు,కమ్యూనిటీ సోక్ ఫిట్స్,ఫారం ఫండ్,ఊటకుంట తదితర పనులు పరిశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో జరిగిన నీటి సంరక్షణ పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలో ఎక్కువగా నీటి సంరక్షణ పనులను చేసి భూగర్భ జల వనరులను పెంచాలని తెలియజేశారు. డీఆర్డీఓ నోడల్ ఆఫీసర్ సదానందం,సురేష్ ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్,ఎంపిడిఓ కుమారస్వామి,ఎంపీవో శ్రీనివాస్ రెడ్డి,ఉపాధిహామీ టెక్నికల్ సభ్యుడు సత్యనారాయణ,మధు,డిఆర్ పి రాజ్ కుమార్,వారి వెంట మండల ఏపీవో మధుకర్ ఆయా గ్రామపంచాయతీల టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు,క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడును పరామర్శించిన మంత్రి



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 11 :** హైదరాబాద్ కోఠి ఈ ఎన్ టీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా మక్తల్ కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ అక్కల సత్యనారాయణ గారిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి గారు, కల్లు గీత సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్ గారు మరియు ముఖ్య నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

## పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 11 :** రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన సందర్భంగా కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 30 మంది బాలా కార్మికులను పట్టుకోగా అందులో 22 మంది బాలురు, 08 బాలికలను ఆపరేషన్ ముస్కాన్ టీం పట్టుకోవడం జరిగిందని వారిని సంరక్షణ గృహాలకు తరలించడం జరిగింది అని తెలిపారు. అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా వారికి కౌన్సెలింగ్ ఇచ్చి విద్యార్థులను స్కూల్లోకి పంపించడం జరుగుతుందని మరియు పనిలో పెట్టుకున్న వారికి జరిమానా విధించడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతాది అని తెలిపారు.నారాయణపేట జిల్లాలో ఎవరైనా 18 సంవత్సరాలు లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైందని దానిని అనుభవించటం ప్రతి పౌరుని యొక్క హక్కు అని కొంత మంది క్షణికావేశంలో కొందరు పిల్లలు తొందరపాటుతో చిన్న చిన్న విషయాలకి తల్లిదండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకుని కొంత మంది వారిని ప్రమాదకర పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా చిన్న పిల్లల్ని పనులకు పంపించిన, వెట్టిచాకిరి చేయించిన వారి సమాచారాన్ని ప్రజలు 1098 కి గాని



లేదా112, డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

# వైభవంగా వాసవి మాత పల్లకి సేవ

## అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

**నేటి సాక్షి, దేవరకద్ర జులై 11 :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు హరి శంకర శర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. దేవాలయంలో 1 వ బృందం బిల్లకంటి స్వప్న బృందం ఆధ్వర్యంలో ఉదయం 8:30 గంటలకు అమ్మవారికి అభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అలాగే రాత్రి 7 గంటలకు అమ్మవారి శ్రీ చక్రాలకు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. 7:30 గంటలకు లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. రాత్రి 8:30 గంటలకు అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 9:00 గంటలకు అమ్మవారికి మహా మంగళ హారతి కార్యక్రమం నిర్వహించి తదుపరి



తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బిల్ల కంటి స్వప్న బృందం ఆధ్వర్యంలో అల్పాహారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కల్వ కన్నయ్య శెట్టి,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణి,జిల్లా విశ్వహిందూ పరిషత్ (మాజీ )అధ్యక్షులు గుద్దేటి చంద్రయ్య, యువజన సంఘం నాయకుడు దోమ హరికాంత్ లతోపాటు స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బురదమయంగా మారిన రోడ్డు నడిచేది ఎలా

## హామీలు ఇచ్చి రోడ్డు బాగు చేయడం మర్చిపోయిన నాయకులు

**నేటిసాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 11 :** కొమురం భీం జిల్లా.వాంకిడి మండల కేంద్రంలోని బంబార గ్రామ పంచాయతీ లోని రాజీవ్ నగర్ గ్రామానికి ప్రధాన రహదారి మొత్తం గుంతలు, బురదమయంతో ఉ ఒడడంతో రాజీవ్ నగర్ గ్రామ ఆదివాసి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నిత్యం ప్రజలు వాంకిడి మండలానికి వెళ్తుంటారు కానీ ఇలా గుంతలు, బురధమయంతో ఉండడంతో పాటు బైక్ లు, ఆటోలు, టాటా ఏసీ, బోలోరో లాంటి వాహనాలు రాక పోకలు నిలిచాయి దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రాజీవ్ నగర్ ఆదివాసీ ప్రజలు మాట్లాడుతూ మా ఊరి రోడ్డుకి పూర్తిగా మరమ్మత్తులు చేసి మెరుగైన సౌకర్యాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎందరో నాయకులు మారిన రోడ్డు నిర్మాణం మాత్రం చేపట్టడం లేదని ఇకనైనా నాయకులు అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే మండలానికి సంబంధించిన పనులు ఏవైనా ఉంటే వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర పరిస్థితులలో అంబులెన్సులు రావడానికి కూడా ఇబ్బంది కలుగుతుంది. ఎన్నికలకు ముందు వచ్చిన నాయకులు ఓట్లు వేసుకొని మేము అధికారంలోకి వస్తే రోడ్డు భాగు చేస్తామని చెప్పిన వారే తప్ప అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకునే నాధుడే లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. మా ఊరి పాఠశాలకు ఉపాద్యాయులు రావాలన్న కూడా చాలా



ఇబ్బంది పడుతున్నారు. ఇలాగైతే మ పిల్లల చదువులు ఎం కావాలి అని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా రాజీవ్ నగర్ గ్రామ ప్రజల ఇబ్బందులను పట్టించుకోని రోడ్డు బాగు చేయాలని రాజీవ్ నగర్ గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆవాజ్ రాష్ట్ర మూడో మహాసభలను జయప్రదం చేయండి

- పి డి ఎస్ యు గంజిపేట రాజు
- బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు,
- ఆవాజ్ ఆహ్వాన కమిటీ సభ్యులు.

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల జిల్లా కేంద్రంలోని హరిత హెూటల్ యందు ఆవాజ్ రాష్ట్ర మూడవ మహాసభల బహిరంగ సభకు క్రిస్టియన్ పాస్టర్ల, క్రిస్టియన్ ప్రజల సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ సంఘీభావ సదస్సు నిర్వహించిన సమావేశం లో పి డి ఎస్ యు గంజిపేట రాజు హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి, మతసామరస్యానికి లౌకికవాదమే పునాదిగా ఉంటుందని, అలాంటి లౌకికవాదాన్ని రాజ్యాంగంలో లేకుండా చేయాలని బిజెపి,ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తున్నాయని, ఐక్యంగా కుట్రలను బహిర్గతం చేయాలని గంజిపేట రాజు పిలుపునిచ్చారు.ఆవాజ్ రాష్ట్ర మూడో మహాసభలు రాజ్యాంగంలో లౌకికవాదం, సోషలిజం అనే పదాలని తొలగించాలని ఆర్ఎస్ఎస్ డిమాండ్ చేయడం వారి కుటిల నీతికి అద్దం పడుతుందని అన్నారు.వేల సంవత్సరాలుగా భారతదేశంలో అనేక ధర్మాలను విశ్వసించే ప్రజలు కలిసిమెలిసి జీవిస్తున్నారని, బౌద్ధం, జైన, సిక్కు తదితర మతాలు ఇక్కడే పుట్టి ఇతర దేశాలకు విస్తరించాయని, ఇస్లాం,క్రిస్టియన్ మతాలను ఈదేశ ప్రజలు ఆదరించారని అన్నారు.ప్రజలు తమకు నచ్చిన ధర్మాన్ని ఆచరించే హక్కు భారత రాజ్యాంగం



కల్పించిందని, భారత ప్రభుత్వానికి ఏ మతం పట్ల గాని పక్షపాతం లేకుండా నిరపేక్షంగా ఉండాలని రాజ్యాంగం నిర్దేశించిందని,ఆ రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ద్వారా దేశాన్ని మరింత పటిష్టంగా,సమైక్యంగా ముందుకు తీసుకపో గలుగుతామని అన్నారు.మతం పేరుతో రాజకీయాలు చేస్తూ, మత విద్వేషాలను నిత్యం రగిలించి, ఓట్లుగా మలుచుకుని అధికారాన్ని చేపట్టడానికి బిజెపి, సంఘ పరివార్ శక్తులు నిరంతరం ప్రజల మధ్య విభజన సృష్టిస్తున్నాయని విమర్శించారు. ఈ మహాసభలలో లౌకిక వాదం,రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభల సందర్భంగా ప్రజలు ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అవాజ్ కమిటీ రాష్ట్ర జిల్లా నాయకులు మరియు వివిధ పార్టీల నాయకులు తదితరులు హాజరయ్యారు.

# అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం తూర్పువాడ మున్నూరుకాపు కులస్తులు ముత్తడి పోచమ్మ అమ్మవారికి బోనాలు తీస్తున్న సందర్భంగా శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మవారి దయవల్ల అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని వారు అమ్మవారిని వేడుకున్నారు. వారి వెంట మున్నూరు కాపు సంఘం నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, తోట రాజు, కొండ శేఖర్, బొద్దిల మహేష్, కూరగాయల ఆగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ ఖమ్మం గణేష్, మాజీ కౌన్సిలర్ తూము మధు తదితరులు ఉన్నారు.

# నవ చైతన్య యూత్ నూతన కార్యవర్గం

**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో నవ చైతన్య యూత్ సభ్యులు శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దొనకంటి దిలీప్, ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్, క్యాషియర్ గా గుండోజి గంగాధర్లతో పాటు పది మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు దిలీప్ మాట్లాడుతూ సభ్యుల సహాయ, సహకారంతో యూత్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# పగతి బోనాల జాతర

## గోరింటాకు వేడుకలతో కళకళలాడిన ప్రాంగణం



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆషాడమాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రగతి స్కూల్ విద్యార్థుల బోనాల జాతర శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి బోనాల నృత్యాలు ఆకట్టుకున్నాయి. సుమారు 300 మంది విద్యార్థినిలు సంప్రదాయ బద్ధమైన దుస్తుల్లో విచ్చేసి,బోనాలను ఎత్తుకొని పట్టణంలో పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా పోతురాజుల వేశధారణ, శివసత్తుల విన్యాసాలు, పెద్దపులుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి. అనంతరం ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## రాయికల్ పోలీస్టేషన్ లో పోస్టర్ ఆవిష్కరణ



**నేటిసాక్షి, రాయికల్ :** సైనిక గ్రూప్ ఆఫ్ ఫౌండర్స్ ఆదేశాల మేరకు ప్రతి జిల్లాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జగిత్యాల జిల్లా రాయికల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సుధీర్ రావు ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే పోస్టర్ ను ఆవిష్కరించారు. త్వరలో రాయికల్ మండల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గంజాయి, మత్తు పదార్థాలు, బెట్టింగ్ యాప్స్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తునట్లు జగిత్యాల జిల్లా ఇంచార్జ్ పంచతి బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, పంచతి నరేష్, మహమ్మద్ అస్లాం, కొడిమ్యాల శేఖర్, తోట హరీష్, పంచతి రాజేందర్, పంచతి రాజశేఖరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల



**నేటి సాక్షి,నారాయణపేట, జులై 11 :** ముఖ్యమంత్రి సొంత జిల్లాలో నారాయణపేట నియేజకవర్గ ఎమ్మెల్యే గారి సొంత ఊరి బడిలో పందుల విహారం పందుల నిలయంగా మారిన ప్రభుత్వ పాఠశాల పట్టించుకోని అధికారులు.. విద్యార్థులకు మధ్యాన భోజనం సరిగ్గా పెట్టడం లేదని విలపిస్తున్న విద్యార్థులు.మెనూ ప్రకారం వారానికి మూడు కోడి గుడ్లు ఎక్కడ, ఇది ప్రభుత్వ వైఫల్యమా లేకా నిర్వాహకుల లోపమా.త్రాగు నీరు లేక బోరు నీటినే త్రాగుతున్నా విద్యార్థులు. ధన్వాడ మండల కేంద్రములో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఈ రోజు ధన్వాడ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశిలించారు.ఈ సందర్భంగా మోను ప్రకారం శుక్రవారం గుడ్డు పెట్టాలి కానీ గుడ్డుకు బదులుగా అరటిపండు ఇచ్చారని పట్టణ అధ్యక్షులు డీ.మల్లేష్ గౌడ్ మండిపడ్డారు విద్యార్థులకు భోజనం కూడా సరిగ్గా పెట్టలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.తినడానికి డైనింగ్ హాల్ ఉన్నా అది నిరుపయోగంగా ఉందని, విద్యార్థులు ఆరుబయట చెట్ల కింద భోజనం చేస్తున్నారని భోజనం చేసే సమయంలో విద్యార్థుల పక్కన పందులు కుక్కలు, మేకలు తిరగుతుండటం పట్ల బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల పట్ల శ్రద్ధా తీసుకుంటామని కార్పొరేట్ బదులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతామని ముఖ్యమంత్రి గారు గొప్పలు చెప్పడం తప్పా తన సొంత జిల్లాలో పాఠశాల లో మాత్రం పని చేయడం లేదని బీఆర్ ఎస్ యువ నాయకులు నాయకులు ఇర్ఫాన్ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ కే.శివారెడ్డి,బీసి సెల్ అధ్యక్షులు వడ్ల శాంతి కూమార్, ఎస్ సెల్ నాయకులు చెట్టు కింద రాము, అంజీ, మైనారిటీ నాయకులు నాసర్, బీఆర్ఎస్ పార్టీ యువనాయకులు కృష్ణ దాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

- బిసిలకు 42% రిజర్వేషన్ కల్పించుటకు ఆర్డినేన్స్ జారీ
- తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు ఎనుములరేవంత్ రెడ్డి కి చిత్రపటానికి పాలాభిషేకం



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ వై ఎస్ రాజశేఖరరెడ్డి చౌరస్తాలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు ఆర్డినేన్స్ జారికి సీఎం నిర్ణయాన్ని స్వాగతీస్తు గద్వాల నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు తెలుగు గోవింద్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్ మాట్లాడుతూ మన ప్రియతమ నేత బీసీ పక్షపాతి, బడుగుబలహీన వర్గాల ఆశజ్యోతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ చూడకుండా వదిలేయకుండా బీసీలకు న్యాయం జరగాలన్న సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర రిజర్వేషన్లలో బిసిలకు 42% పెంచుతు ఆర్డినేన్స్ ను వెలువడించిన ఘన నాయకులు సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు ఎల్లకాలం పూర్తి మద్దతును తెలుపుతామని ఈ శుభ సందర్భంగా పాలాభిషేకం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమ్మ ఆలయ చైర్మన్ వెంకట్ రాములు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి గోన్పాడు మాజీ సర్పంచ్ మజీద్ మాజీ ఎంపీటీసీ రామన్ గౌడ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ మురళి నరహరి శ్రీనివాస్ నరహరి గౌడు శ్రీనివాసులు పూడూరు కృష్ణ జమ్ములమ్మ ఆలయ మాజీ చైర్మన్ సతీష్ జమ్మలమ్మ ఆలయ డైరెక్టర్ పాలెం వెంకటేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు నాయకులు ధర్మానాయుడు గంట రమేష్ వంట భాస్కర్ సంఘాల నరసింహులు బంగి సుదర్శన్ బొట్టు సుధాకర్ రామాంజనేయులు దవులు అన్వర్ మోబిన్ నాగేందర్ యాదవ్ నాగుల్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ కొత్త గణేష్ మోహన్ యాదవ్ఎంపీ ప్రవీణ్ రామకృష్ణ జమ్మిషేడి ప్రవీణ్ ప్రీతం ఇంకా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదాం



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** మల్దకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుదామని బాసు హనుమంతు నాయుడు అన్నారు. శుక్రవారం గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశానికి బాసు హనుమంతు నాయుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అంతక ముందు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాసు హనుమంతు నాయుడు ని భారీ ర్యాలీతో,పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.. అదే విధంగా, శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ఆశీస్సులను పొందారు... బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం, బాసు హనుమంతు నాయుడు గారి సమక్షంలో మండలంకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ. స్థానిక ఎన్నికలకు సమయం ఆసన్నమైందని.. గ్రామంలో బీఆర్ఎస్ దళం తమ గళం విప్పాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యకర్తలు సమిష్టిగా కష్టపడితే రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమన్నారు. ఓట్లు పెట్టి ప్రజలకు మాట ఇచ్చి ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందనీ, ప్రభుత్వంపై నమ్మకం కోల్పోతున్నారన్నారు. కాగా కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతను జనాల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని, ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టులా బుద్ధి చెప్పాలి అంటే స్థానిక సంస్థల్లో మన బలం బలగాన్ని పెంచుకోవాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.అందుకుగాను ప్రతి కార్యకర్త సైనికుల్లా, సమన్వయం తో పనిచేయాలని సూచించారు.కేసీఆర్ పథకాలు ప్రజల మదిలో యాదిగా, నిండుగా మెండుగా నిలిచి ఉన్నాయని, కాంగ్రెస్ కార్యకర్తలకు చెప్పుకోవడానికి ఏ ఒక్క పథకం సంపూర్ణంగా అమలు చేసింది లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, జి.రాఘవేంద్ర రెడ్డి, పటేల్ జనార్దన్ రెడ్డి,రాజా రెడ్డి, చక్రధర్ రావు, శ్రీనివాస్ గౌడ్, మోనేష్, డి.శేఖర్ నాయుడు, గంజిపేట రాజు, సోమశేఖర్ రెడ్డి, జాంపల్లి భరత్ సింహారెడ్డి, తిరుమలేష్, ఎస్.రాము నాయుడు, చక్రధర్ రెడ్డి, రామకృష్ణ, రాయపురం వీరేష్, శ్రీరాములు, వెంకటేష్ నాయుడు, రాజు నాయుడు, వీరేష్ గౌడ్, రంగప్ప గౌడ్, గాజుల కృష్ణారెడ్డి, పుణ్యమూర్తి,ముని మౌర్య, నాగరాజు, గోవర్ధన్, గంగాధర్, Dr .నాయుడు, కామేష్, మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

# బీసీ రిజర్వేషన్ 42% పెంపు పట్ల హర్షం

## జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 42% పెంపు చేస్తూ మంత్రి వర్గ సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత రెడ్డి,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ లకు రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్గన్నికి తెలంగాణ రాష్ట్ర బిసి సమాజం నుండి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పెంపు చారిత్రాత్మక నిర్ణయమని,బీసీల రాజకీయ ఎదుగులదలకు ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశంలోనే సంచలనం,తెలంగాణ రాష్ట్ర నిర్ణయం దేశంలోని అన్ని రాష్ట్రాలకు దిక్సూచి,బీసీలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ పెంచుతూ మంత్రి వర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. అలాగే బీసీ రిజర్వేషన్ 42% పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ గారికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు...



# వైఎస్సార్ సిపి రైతు విభాగం కమిటీ ఉపాధ్యక్షులుగా గురుస్వామి రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల)** :రామచంద్రాపురం వైఎస్సార్ సిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా అనుబంధ విభాగాలకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది అందులో భాగంగా మండలంలోని చుట్టు గుంట రామాపురం గ్రామానికి చెందిన బాలిరెడ్డిగారి గురుస్వామి రెడ్డిని జిల్లా విభాగం కమిటీ ఉపాధ్యక్షులుగా నియమించింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అదేవిధంగా మా రాజకీయ గురువు యద్దుల చంద్రశేఖర్ రెడ్డి నాపై నమ్మకం ఉంచి ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి రైతు విభాగం ఉపాధ్యక్షులుగా నాకు ఈ బాధ్యతను అప్పగించి నందుకు జిల్లా వ్యాప్తంగా రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తాను వారి అభ్యున్నతికి కృషి చేస్తానని ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు రైతులకు అందేలా న్యాయం జరిగేలా చేస్తానని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని నా వంతు శక్తి వంచన లేకుండా కష్టపడి చంద్రగిరి ఎమ్మెల్యే గా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని, మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని విజయం సాధించేందుకు బి సి నాయకులు కార్యకర్తలతో కలిసి కృషి చేస్తానన్నారు

# బోనాల జాతరకు ముస్తాబు




**నేటి సాక్షి కమలం భీమాసేవ ప్రతినిధి జులై 11 :** మహాకాళి ఆలయంలో ఆదివారం నిర్వహించే బోనాల జాతరకు ముస్తాబు అవుతున్నా ఆలయ ప్రాంగణం ఏలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం అని బోనాల కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేష్ తెలిపారు భక్తులు అందరూ మధ్యాహ్నం 1,30 నిమిషాలకు శివాజీ చౌక్ వద్ద కు అధిక సంఖ్యలో పాల్గొన్ని శోభ యాత్ర విజయవంతం చేయాలని కోరారు

# కందారపు మురళీ కి మాతృవియోగం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిపిఎం సీనియర్ నేత కందారపు మురళీకి మాతృవియోగం కలిగింది. శ్రీమతి కందారపు రాజమ్మ (82) స్విమ్స్ ఆసుపత్రిలో గత వారం రోజులుగా చికిత్స పొందుతూ, నేటి మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు కన్ను మూశారు. ఆమెకు కందారపు మురళితో పాటు మొత్తం నలుగురు పిల్లలు ఉన్నారు. వృద్ధాప్య సమస్యలతో పాటు మెదడులో బ్లీడింగ్ ఏర్పడడంతో వారం రోజులుగా స్విమ్స్ ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. అంత్యక్రియలు శనివారం నాటి మధ్యాహ్నం కరకంబాడి రోడ్డులోని గోవింద ధామంలో జరుగుతాయని బంధువులు తెలిపారు..నేత్రదానం. తమ తల్లి కందారపు రాజమ్మ నేత్రాలను రుయా ఆసు పత్రి 'ఐ' బ్యాంకుకు దానం చేసినట్లు సిపిఎం నేత కందారపు మురళి తెలిపారు.

# భాదిత కుటుంబాన్ని పరామర్శించిన...



**నేటి సాక్షి, గన్నేరువరం( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని హన్మాజిపల్లి గ్రామానికీ చెందిన వంగ సంపత్ తల్లి ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం రోజున బిజెపి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి 25. కేజీల బియ్యం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు విలాసాగరం రామచంద్రం, నాయకులు పుల్లెల రాము, అటికం రామ చంద్రం,స్వామి రెడ్డి,జీల కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అరవింద్ ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదు

## బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు

**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** ఇక్కడి రైతుల చిరకాల వాంఛ అయిన పసుపు బోర్డును ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు అన్నారు. ఇటీవల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. కొన్ని సంవత్సరాలు చెరుకు రైతులకు లాభదాయకంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2015లో లే ఆఫ్ ప్రకటించిందన్నారు.సక్రమంగా నడుస్తున్న కర్మాకారాన్ని మూసివేయగా సుమారు 15 వేల ఎకరాల్లో పంటను చెరుకు రైతులు నష్టపోయి ఉపాధి లేక వారితో పాటు, వారి పిల్లల సైతం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ప్రస్తుతం చెరుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొంతమంది



చెరుకును పండించలేక, మరి కొంతమంది రైతులు చెరుకును పండించి దూరప్రాంతాల్లో ఉన్న చక్కెర కర్మాగారాలకు తరలించుకుంటూ వ్యయ ప్రయాసాలను ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో చక్కెర కర్మకారాన్ని స్వాధీనం చేసుకొని నడిపిస్తామని హామీనిచ్చి అది నెరవేర్చకుండానే అప్పటి సీఎం కేసీఆర్ రైతులను నయవంచనకు గురి చేశారని గుర్తు చేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికి రెండు నవోదయ పాఠశాలలను మంజూరు చేయించిన ఘనత నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ దక్కు తుందన్నారు. ఇందులో ఒకటి కోరుట్ల నియోజకవర్గం లో మంజూరు చేయించామని అన్నారు. ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కానీ ఇదంతా తెలియని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదన్నారు.గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని, ఇది చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారానికి తెర లేపుతున్నారని అన్నారు.పసుపు బోర్డు ఏర్పాటుతో ఇక్కడే రైతులకు ఎంతో మేలు చేకూరనుందని, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు మేలు కలగడం ఇష్టం లేకనే బీఆర్ఎస్ నేతలు అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి విమర్శలు మానుకొని అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సహకరించాలని కోరారు.

# ఘనంగా బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి వర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ మరెన్నో ఉన్నతమైన పదవులు పొంది ప్రజలకు సేవ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు విలాసాగరం రామచంద్రం, నాయకులు పుల్లెల రాము,అన్నాడి రామకృష్ణారెడ్డి, అటికం రామచంద్రం, బండి తిరుపతి, మచ్చ బాలరాజు, బోడ ప్రతాప్ రెడ్డి , రాజిరెడ్డి, బుర్ర చంద్రశేఖర్ గౌడ్,దొగ్గలి జగన్, బొమ్మడి సురేందర్ రెడ్డి, గీకురు అంజయ్య,అటికం రమేష్, గూడూరి జగన్, మచ్చ సాయి, రంగనవేని కుమార్, బోయినీ వేణు, శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల యువతికి డాక్టరేట్




**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బిట్ల జ్యోతి చేసిన పరిశోధనలకు గాను ఉస్మానియా విశ్వావిద్యాలయం శుక్రవారం డాక్టరేట్ ప్రధానం చేసింది."దళిత్ మూమెంట్ ఇన్ తెలంగాణ అన్ ఇంపాక్ట్ స్టడీ ఆన్ ఎర్ స్ట వైల్ కరీంనగర్ డిస్ట్రిక్ట్" అనే అంశంపై రాజనీతి శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. చలమల్ల వెంకటేశ్వర్ల పర్యవేక్షణలో చేసిన విశిష్ట పరిశోధనకు గాను డాక్టరేట్ డిగ్రీని అందచేసినట్లు వివరించారు. పరిశోధన సమయంలో పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలు, ప్రచురించారు. ప్రస్తుతం జ్యోతి మంచిర్యాల లోని సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగంలో అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ తన పర్యవేక్షకులు మరియు కుటుంబ సభ్యుల సహకారం తోనే డాక్టరేట్ సాధించానని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాయికల్ లో కాంగ్రెస్ సంబరాలు



**నేటిసాక్షి, రాయికల్:** రాయికల్ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి ఆర్డినెన్సు తీసుకొచ్చే విధంగా మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం పై హర్షం వ్యక్తం చేస్తూ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదేశానుసారం భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానాలకు అనుగుణంగా కులగనన చేసి బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందే విషయంలో ఈ రిజర్వేషన్లు దోహదపడతాయని పార్టీ శ్రేణులు ఆనందరం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుమ్యాకల రమేష్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,,నాయకులు కొయ్యడి మహిపాల్, జిల్లాయూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ,షాకీర్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని నాగరాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య రాకేష్ నాయక్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలేటి జలంధర్, బాపురపు నర్సయ్య,,బత్తిని భూమయ్య,,తంగేళ్ల రమేష్ , తలారి రాజేష్, రాజు , మంద రమేష్, కడకుంట్ల నరేష్, కొత్తపెల్లి గోపాల్, భూమా గౌడ్, రాజీవ్, సాగర్, రాంకీ, సంతోష్, రాజేష్, రాజారెడ్డి, కాటిపెల్లి రాంరెడ్డి, మసుద్ , రవి, కటుకం సాయి, సంతోష్, శివ, రాజేష్, కిశోర్, రాజారెడ్డి, నవీన్ , తిరుపతి, పాశం భూమయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ ఆశయాల బాటలో నడుద్దాం

## అణగారిన వర్గాల ప్రజల భవిష్యత్తుకై బాసటగా నిలుద్దాం-పోగుల రాజేష్ మాదిగ

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా : ఇటిక్యాల మండల కేంద్రంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం శుక్రవారం ఎమ్మార్పీఎస్ కార్యకర్త పోగుల రాజేష్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ఇటిక్యాల ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటిక్యాల గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ అధ్యక్షులుగా ఎ. విజయ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. శ్యామ్, అధికార ప్రతినిధి ఎ. ధర్మతేజ్, ఉపాధ్యక్షులు ఎ.రాకేష్, ఎ.సురేష్, ఎ.దినేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎ. రోహిత్, కార్యదర్శి ఎ.రాజు,ఎ. అయ్యన్న,ప్రచార కార్యదర్శి ఎ. చిన్న రాజు,సభ్యులు ఎ.లోకేష్, ఎ. రాజు,ఎ. చిన్న రాజు,ఎం.రాజ్ కుమార్,ఎ. సందీప్ లు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్త పోగుల రాజేష్ మాదిగ మాట్లాడుతూ. 30 ఏళ్ల సుదీర్ఘ ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటంలో భాగంగా ఎస్సీ మాదిగ ఉపకులాల ప్రజల భావితరాల భవిష్యత్తు కోసం పాలకుల గుండెల్లో



రైలు పరిగెత్తించి ఏబీసీ వర్గీకరణ సాధించిన మహనీయుడు మందకృష్ణ మాదిగ అని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే ఏ కార్యక్రమానికైనా గ్రామ కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఆగస్టు 13వ తేదీన హైదరాబాదులో చేపట్టబోయే దివ్యాంగుల మహా గర్జనను విజయవంతం చేయుటకై మన వంతుగా సహకరించాలని అన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చేపట్టాలి

## కాగజ్నగర్ మండల విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ వినతిపత్రం అందజేత

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 11 :** కాగజ్ నగర్.మండలం లో ఉన్న ప్రభుత్వ. ప్రైవేటు విద్యాసంస్థలలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మండల విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయిక్రిష్ణ మాట్లాడుతూ.అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని, వెంటనే పెంచిన ఫీజులను తగ్గించాలని కోరారు అర్హత లేని ఉపాధ్యాయులను నియమించి వారికి చాలీచాలని జీతాలు ఇస్తూ విద్యార్థులకు అన్యాయం చేసే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కనీస సౌకర్యాలు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు.అనుమతులు లేకుండా నడిచే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనేక ప్రభుత్వ పాఠశాలలో నీరు నిలిచి విద్యార్థులకు నడవ డానికి కూడా కష్టంగా ఉందని, దీనివల్ల విద్యార్థులు



రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు మండలంలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై దృష్టి సారించి, చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కొట్రంగి కార్తీక్ నాయకులు దేవి శ్రీ ప్రసాద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే ప్రజల వద్దకు పాలన సాధ్యం

- **సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో ప్రజలకు సత్వర న్యాయం జరుగుతోంది**
- **చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ప్రజలు వద్దకు పాలన సాధ్యమవుతోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా.., శుక్రవారం చిత్తూరు నియోజకవర్గం, చిత్తూరు 16 వార్డు, దుర్గా నగర్ కాలనీలోని రొశి నగర్ కాలనీలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ పాల్గొన్నారు. అంతకుముందు 16వ వార్డుకు చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు రొశి నగర్ కాలనీ కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యేలు ఆ ప్రాంతంలోని గడప గడప కెళ్ళి సుపరిపాలనలో తొలి అడుగుకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ.., ప్రజా సంక్షేమం కోరి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ.., వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో తెలియజేస్తూ.. ముందుకు సాగారు. అంతే కాకుండా స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుంటూ.., కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ.., మరి కొన్నింటిని తక్షణం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వృద్ధాప్య,



వితంతువు, ఒంటరి మహిళలు, కిడ్నీ బాధితులు, ప్రత్యేక ప్రతిభావంతులకు సకాలంలో పింఛన్ ను అందజేస్తున్నారా లేదా.., కూటమి ప్రభుత్వం పాలన ఎలా ఉంది అంటూ ఆరా తీశారు. ఇందుకు ప్రజలు ,లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. తర్వాత చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ... మాది ప్రజా ప్రభుత్వమన్నారు. ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేసి, వారి జీవితాలలో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనాదక్షతను, ఇది మంచి ప్రభుత్వమని కొనియాడు తున్నారని ఎంపీ, ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడా ఛైర్పర్సన్ కఠారి హేమలత, నగరపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, కార్పోరేటర్ అశోక్, 16 వార్డు టిడిపి ఇన్చార్జ్ చిట్టిబాబు , ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
12 జూలై 2025


# విద్యార్థినులకు షీ టీమ్ అవగాహన కార్యక్రమం




## కాగజనగర్ శిశు మందిర్ పాఠశాల లో పోలీస్ షీ టీమ్ అవగాహన కార్యక్రమం

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి జూలై 11 :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్, ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ పర్యవేక్షణ లో కాగజ్నగర్ శిశుమందిర్ పాఠశాలలో ఈరోజు కాగజ్ నగర్ షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జ్ ఎఎస్ఐ సునీత మాట్లాడుతూ. విద్యార్థినులు కు ఈవ్ టీజింగ్,సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికులు , గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్స్, మాదకద్రవ్యాల వంటి వాటిపై వివరించారు. మహిళలు విద్యార్థులు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సప్,ఇంస్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు విద్యార్థులు పిల్లలు వేధింపులకు గురి అయినట్లయితే, లేదా ఇతర ఎవరైనా వేధింపులకు గురి అయినట్లు తెలిస్తే, గమనిస్తే పోలీసులకు నేరుగా సంప్రదించాలని కాగజ్ నగర్ షి టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ నాగబాబు, పాఠశాల సిబ్బంది, షీ టీం సభ్యులు బి.రమాదేవి, ఏ.స్వప్న, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డీఎస్పీ కార్యాలయంని తనిఖీ చేసిన గద్వాల జిల్లా ఎస్పీ

## డీఎస్పీ కార్యాలయం ని సందర్శించి అకస్మాత్తుగా తనిఖీ చేసిన గద్వాల జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస్ రావు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జిల్లాలో శాంతి భద్రతలు, ప్రజలకు అందుతున్న పోలీస్ సేవల నాణ్యతను పర్యవేక్షించేందుకు గద్వాల్ జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస్ రావు, ఐపీఎస్ శుక్రవారం గద్వాల్ డీఎస్పీ కార్యాలయంలో అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు.తనిఖీ సందర్భంగా, ఎసి/ఎస్టి కేసులపై త్వరితగతిన యాక్షన్ తీస్కోవాలి. గ్రేవ్ కేసులపై టైం బౌండ్లు తయారు చేసి త్వరితగతిన ప్లాన్ అఫ్ యాక్షన్ తీసుకోవాలి.కన్విక్షన్ రేట్ పెంచాలి. వర్షాకాలం మొదలైనందువలన రైతులు పొలం పనుల్లో నిమగ్నమై ఉంటారు ఈ సమయంలోనే నకిలీ విత్తనాల పంపిణీ పై దృష్టి సారించాలి. వరకట్న వేధింపు కేసుల్లో త్వరితగతిన యాక్షన్ తీసుకోవాలి. సైబర్ నేరాలు,మత్తు పదార్థాల వినియోగంపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించమని సూచించారు. డి ఎస్పీ కి కార్యాలయ నిర్వహణ, దర్యాప్తు ప్రగతి, రిజిస్టర్లు, హాజరు పుస్తకాలు, ఫిర్యాదుల నమోదు తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. అలాగే, ప్రజల ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు, పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కార పరిస్థితులను సమీక్షిస్తూ, విచారణలో వేగం తీసుకు రావాలని డి.ఎస్పీ కి ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "ప్రజల పట్ల పోలీసుల ప్రవర్తన మర్యాదపూర్వకంగా ఉండాలి. కార్యాలయ వాతావరణం ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలి. ప్రతి పోలీస్ సిబ్బంది విధులను నిబద్ధతతో నిర్వర్తించాలి" అని సూచించారు

# అంగన్వాడీ కేంద్రంలో స్కూల్ బ్యాగ్ లు పంపిణీ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**కలకడ మండలంలోని కోనగ్రామంలో కోన,బంగారు పల్లి, గంగిరెడ్డి గారి పల్లి లో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ స్కూల్లో సుమారు 250 మంది విద్యార్థిని ,విద్యార్థులకు స్కూల్ బ్యాగులను చేనేత కార్మిక చెంగల శివశంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో కలకడ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బరకం శ్రీనివాసులు రెడ్డి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, స్థానిక టిడిపి నాయకులు మాజీ సర్పంచులు సిబ్బాల చంద్రమోహన్, గుదిటి త్యాగరాజు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందించి, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా చెంగల శివశంకర్ విద్యార్థులకు ఉచితంగా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల తెలుగు రైతు అధ్యక్షులు ఎం వి బాబు నాయుడు, చేనేత కార్మికులు గుదిటి గురుస్వామి బాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- బీసీ వర్గాలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి
- తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి
- ధన్యవాదాలు తెలిపిన మఖ్తల్ కాంగ్రెస్ నేతలు



**నేటి సాక్షి,నారాయణపేట, జూలై 11 :** రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది ప్రస్తుతం రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం 2018ను సవరించి ఆర్డినెన్స్ తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లు వర్తింపచేస్తారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి తమ నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు మరియు రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్యులకు మరీ ముఖ్యంగా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది రాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు కు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర పలకడం, అదే సమయంలో తాను శాసనసభలో ఎమ్మెల్యేగా ఉండి బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలిపే అవకాశం కలగడం అదృష్టమని, ఇలాంటి అవకాశాన్ని తనకు కలిగించిన మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. గత అసెంబ్లీ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అన్ని పార్టీలతో మంతనాలు జరిపి రిజర్వేషన్ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా చొరవ చూపిన మంత్రులు, ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. విద్య, ఉద్యోగరంగం తో పాటు రాజకీయంగా, ఇతర అన్ని అంశాల్లో బీసీ రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించి ఫలాలను అందించేలా కృషి చేయాలని అన్ని పార్టీల నేతలను కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు %d% పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ టెండర్లు నిర్వహించాలి

## సాయి హర్షిని ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ బండపల్లి అంజన్ కుమార్



**నేటి సాక్షి కరీంనగర్:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే క్యాటరింగ్ టెండర్లు నిర్వహించాలని సాయి హర్షిని ఏజెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ బండపల్లి అంజన్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇంకా గురుకులాల్లో నూతన క్యాటరింగ్ టెండర్లు పెట్టకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న క్యాటరింగ్ కాంట్రాక్ట్ వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు డైట్ మెనూ చార్జీలు పెంచినందున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. అలాగే కొత్తగా పెరిగిన మెనూ ప్రకారం క్యాటరింగ్ కాంట్రాక్ట్ అందరికీ నెలకు సుమారుగా 15 గ్యాస్ ల భారం అదనంగా పడుతుందని ఆయన అన్నారు. దీనివల్ల క్యాటరింగ్ కాంట్రాక్టర్లు నష్టపో తున్నారంటూ అంజన్ కుమార్ తెలిపారు. కావున ఈ విద్యా సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పాఠశాలలో టెండర్లు వేయాలని, లేనిచో పాత వారందరినీ ఫుల్ రేట్లు ఇచ్చి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వడ్లకొండ మహేందర్, ప్రధాన కార్యదర్శి నసీరుద్దీన్ పాల్గొన్నారు..

# బైక్ ర్యాలీ తాత్కాలిక వాయిదా

## పాకాల మహిపాల్ రెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు



**నేటి సాక్షి, బెజ్జంకి:**పోలీస్ ల అనుమతి లేనందున రేపు (12-07-2025 శనివారం) జరగాల్సిన బైక్ ర్యాలీని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.బెజ్జంకి నుండి బేగంపేట వరకు డబుల్ రోడ్ నిర్మాణం కోసం చేపట్టిన ఈ ఉద్యమం తదుపరి తేదీలో మరల కొనసాగుతుందని తెలిపారు. చట్టబద్ధంగా పరిమిషన్తో ర్యాలీ తేదీ త్వరలో ప్రకటిస్తామని చెప్పారు.ప్రజల మద్దతుతో ఈ రోడ్ నిర్మాణానికి మేము అనివార్యంగా నిలబడి పోరాటం కొనసాగిస్తాం. ఇది ప్రజల హక్కు, అభివృద్ధి కోసం చేపట్టిన ఉద్యమం అని మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఎస్సీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ని ప్రారంభించాలి



**నేటి సాక్షి న్యూస్ ప్రతినిధి చేవెళ్ల :** చేవెళ్ల మండల ప్రజా ప్రతినిధులు అధికారులు వసతి గృహ సమస్యలపై స్పందించాలి.చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్న కళాశాల బాలికల వసతిగృహాన్ని విద్యార్థి సంఘాల నాయకుల చొరవతో 2018 లో చేవెళ్ల ప్రాంతానికి ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. అప్పటినుండి 2024 వరకు ఓ అద్దె భవనంలో కొనసాగించారు. అనంతరం దానిని ఖాళీ చేసి కొన్ని రోజులు ప్రీ మెట్రిక్ బాలికల వసతి గృహంలో కొనసాగించారు. ప్రస్తుతం అందులో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉ ఒడటంతో ఇబ్బందిగా ఏర్పడింది. కాబట్టి ఇప్పుడు ఆ భవనాన్ని ఖాళీ చేయడం జరిగింది. విద్యార్థుల కోసం నూతన భవనాన్ని గత రెండు నెలల హాలిడేస్ రోజుల్లోనే అధికారులు నూతన భవనాన్ని చూసి విద్య అకాడమీక్ కి ముందే హాస్టల్ నీ ప్రారంభించి విద్యార్థులను అడ్మిషన్స్ చేసుకోవాలి కాని సంక్షేమ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు వివిధ కళాశాలలో అడ్మిషన్లు తీసుకొని హాస్టల్ వసతి కోసం అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి బాలికల పోస్ట్మెట్రిక్ హాస్టల్ ని వెంటనే ప్రారంభించి విద్యార్థులను అడ్మిషన్ చేసుకోవాలని PDSU ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ అన్నారు.

# బాధిత కుటుంబాలకు సానుభూతి

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన బెజ్జంకి గ్రామానికి చెందిన కోడూరి రేణుక కుమారుడు భాను ప్రకాష్,లక్ష్మీపూర్ గ్రామంలో చెవెలెదు వద్దప్పదళ్లని గ్రామంలో రాసూరి సాయిలు,రేగులపల్లి గ్రామంలో జంగిటి సంపత్ కుటుంబాలను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలివేరి శ్రీనివాస్ రెడ్డి, బైర సంతోష్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధైర్యం పడకండి..వైఎస్ఆర్సిపి పార్టీ అండగా ఉంటుంది

## మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి

**నేటి సాక్షి, శ్రీరంగరాజపురం :** మండలంలోని తయ్యూరు పంచాయతీ సర్పంచ్ మణి వరదమ్మ, ఆధ్వర్యంలో పెద్ద తయ్యూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, యువకులు కలిశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ ప్రజలు, యువకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎవరు ఆ ధైర్యం పడకుండానే ప్రతి ఒక్కరికి కష్టాల్లో తాను అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు. అలాగే ఇటీవల వైఎస్ఆర్సిపి పార్టీలు వివిధ హెూదాలో పదవులు పొందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామిని, గంగాధర్ నెల్లూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి దుశ్యాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి ఆర్.టి.ఐ విభాగం కార్యదర్శి చిరంజీవులు, శ్రీ రంగరాజపురం మండలం వైఎస్ఆర్సిపి ఆర్.టి.ఐ విభాగం ప్రధాన కార్యదర్శి నరసింహులు, నాయకులు నారాయణస్వామి, నటరాజ్, చంగల్ రాయులు, వెంకటేష్, యువ నాయకులు సుధాకర్, సిద్దు, ప్రభు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, ప్రజల సంక్షేమం కూడ కోరుకునే వ్యక్తి బండి సంజయ్

## మైలారం గ్రామంలో ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**నేటి సాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్) :** మండలంలోని మైలారం గ్రామంలో గ్రామప్రజలు కార్యకర్తలు, బండి సంజయ్ మాస్కలు ధరించి వినూత్నంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి జన్మదినం సందర్భంగా బండి సంజయ్ ప్రియ శిష్యుడు అయిన ముత్యాల జగన్ రెడ్డి మండలంలోని 17. గ్రామాల పారిశ్యద్ధ సోదర, సోదరిమణుల కు వర్షాకాలం లో తడవకుండా విధులు నిర్వర్తించటానికి రెయిన్ కోట్ లు మరియు యాదవ సోదరులకు వర్షాకాలంలో ఉపయోగపడే కవర్లు అందజేశారు. ఖాసీంపేట్ గ్రామంలో బద్దం సుమిత్ రెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్యాల జగన్ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులకు గాను మునుపేన్నడు లేని విధంగా నిధులు మంజూరు చేశారని, అలాగే గన్నేరువరం నుండి మైలారం మీదుగా బేగంపేట్ వరకు 32.కోట్లు మంజూరు చేసి మా గ్రామ దశబ్దాలా కల నెరవేర్చరని దానికి తాము ఎల్లప్పుడు రుణపడి ఉంటామని ,అలాగే ఈజిఎస్ నిధులతో సి సి రోడ్ల నిర్మాణం, ఎంపీ లాడ్స్ నిధులతో హై మాస్ లైట్లు, కమ్యూనిటీ హాల్ల నిర్మాణం చేపట్టారని, అభివృద్ధి తో పాటు ప్రజల సంక్షేమం కూడ కోరుకునే వ్యక్తి బండి సంజయ్ గారని దానికి నిదర్శనం ఇటీవల 10. క్లాస్ విద్యార్థిని /విద్యార్థులకు పార్లమెంట్ పరిధిలో 20.వేల సైకిళ్లు పంపిణీ చేయటమేనని తెలిపారు ఈ కార్యక్రమం లో మాజీ మండల అధ్యక్షులు నగునూరి శంకర్, పకిడె మహేందర్, తాళ్లపల్లి పరశురాం గౌడ్, గాదె వెంకన్న, దానబోయిన రాజకుమార్, బద్దం అనంతరెడ్డి, బోడ బలరాం రెడ్డి, చక్కిళ్ల చంద్రయ్య, అటికం రామచంద్రం, గూడెల్లి మల్లేశం, గడ్డం సుమిత్ రెడ్డి, నల్ల జైపాల్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గీకురు ఆంజనేయులు, కంటె భాస్కర్,బుర్ర శ్రీనివాస్, కంసాని సత్తయ్య, రామిడి కృష్ణమూర్తి, బొమ్మాడి సురేందర్ రెడ్డి, బొమ్మ మహేష్, కోతి ఆంజనేయులు, దొమ్మాటి రాజేందర్, చొక్కల్ల రాజకుమార్, కొంకటి రవి, పొలం వేణు, బుర్ర నరేష్ ,నూకల ఎల్లయ్య, వెంకన్న మరియు పెద్ద సంఖ్యలో ఆయా గ్రామాల కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి, బెజ్జంకి :** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని బెజ్జంకి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన వివిధ గ్రామాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బుర్ర మల్లేశం గౌడ్, సంఘ రవి, కొత్తపేట రామచంద్రం, దొమ్మాటి రాములు, వడ్లూరి సాయిలు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పంచాయతీ కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు..!

## సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్..!



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి అనిత గ్రామంలో పారిశుద్ధ్యం ట్రాక్టర్ నిర్వహణ తడిపొడి చెత్త సేకరణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు అదేవిధంగా కందుకూరు మండలం కొత్తగూడ గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమాదేవి ఎన్నికల విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించి విధులు నిర్వహించడంలో పూర్తిగా విఫలం చెందినందుకు వీరిద్దరిని సస్పెండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు జిల్లాలో విధి నిర్వహణలో అధికారులు ఎవరు నిర్లక్ష్యంగా వ్యవహరించిన శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

# వాహనాల కోసం అవస్థలు పడుతున్న విద్యార్థులు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల్ జిల్లా కు కాలేజ్ స్కూల్స్ చదువు కోసం దూరప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థులు తిరిగి తమ గమ్యస్థానాలకు చేరడానికి ప్రమాదపుటంచున ప్రయాణాలు చేస్తున్నారని, కాలు జారితే ప్రమాదమేనని గద్వాల ప్రజలు అంటున్నారు. బస్సులు సమయానికి లేక ఆటోల్లో ఇలా ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారని చెబుతున్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ



**నేటి సాక్షి,గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గూడూరి లక్ష్మీరాజం మనవ్వాలను మరియు అనారోగ్యంతో బోయిని గంగయ్య ను మరియు కట్టెకొల్ల కృష్ణ మల్లీశ్వరి కూతురు బిందు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి బిందు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. రసమయి వెంట బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి మడుగుల రవీందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల ప్రభాకర్, మాజీ ఎంపీపీ న్యాత సుధాకర్, సమ్మెట అనిల్, బోయిని కుమార్, బొడ్డు బాలయ్య బొడ్డు శ్రీనువాసు తదితరులు ఉన్నారు.

# కల్లేపల్లిలో కమ్యూనిటీ పోలీసింగ్

## నేర నియంత్రణలో గ్రామస్తుల భాగస్వామ్యం అవసరం ఎస్సై బోయిని సౌజన్య

**నేటి సాక్షి, బెజ్జంకి :** నేర నియంత్రణలో గ్రామస్తుల భాగస్వామ్యం అవసరమని బెజ్జంకి ఎస్ఐ బోయిని సౌజన్య అన్నారు. సిద్దిపేట సీపీ అనురాధ ఆదేశాల మేరకు శుక్రవారం కల్లేపల్లి గ్రామాన్ని పర్యటించి కమ్యూనిటీ పోలీస్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో నేర నియంత్రణ కోసం ప్రజలందరూ పోలీసులకు ఎల్లప్పుడూ సహకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సైబర్ మోసాలు, డిజిటల్ ఫ్రాడ్ లపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వాహనదారులందరూ తమ వాహనాలపై సంబంధిత ధృవపత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూ డదని, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా ర్యవేక్షించాలి అని సూచించారు. మత్తు పదార్థాల అమ్మకం లేదా సేవించడం వంటి అక్రమాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత ఉపాధ్యాయులు బిఆర్ఎస్ నాయకులు చేలుకల తిరుపతిరెడ్డి, చేలుకల కొండాల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది కె. శ్రీనివాస్, బి. సునీల్, ఎన్. శ్రీనివాస్ పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ పై పిల్లల లో బీజం నాటిన సింగరేణి



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** భవిష్యత్ తరాల మనుగడ కోసం పసిపిల్లల మనస్సుల్లో పచ్చదనం పెంపొందించటం మరియు పర్యావరణ పరిరక్షణ అనే బీజాన్ని నాటటం పై గౌరవ అడ్వైజరీ ఫారెస్ట్ ఎన్.సి పర్గెన్ మరియు అర్జీ 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, అర్జీ 1 ఏరియా నర్సరిని సందర్శించటం జరిగింది. సందర్భంగా స్థానిక అర్జీ 1 ఏరియా నర్సరిని రెయిన్ బో స్కూల్ విద్యార్థులు సుమారు వంద మంది సందర్శించటం జరిగింది. నర్సరిలో మొక్కలను గింజల స్థాయి నుండి మొక్కల వరకు పరిణామం చెందు విధానాన్ని పరిశీలించి తెలుకోవటం జరిగింది. మొక్కలు గింజ స్థాయి నుండి మొక్కగా పెరుగుటకు వాటి యొక్క పరిణామ ప్రక్రియను మరియు మొక్కల వలన జివవరణం పర్యావరణానికి గల ఉపయోగాన్ని తెలుసుకున్నారు. మొక్కలను పెంచుటకు అవసరమైన విదానం మరియు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను అడ్వైజరీ ఫారెస్ట్ ఎన్.సి పర్గెన్ అర్జీ 1 ఏరియా జిఎం, డి.లలిత్ కుమార్ పిల్లలకు వివరించటం జరిగింది. మొక్కల ను నాటటం ద్వారా కీటకాలు, పక్షులు, తుమ్మెదలు వాటిపై ఆవాసాలుగా ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్థాయి అని అదే విధంగా మొక్కలలో ఫాలినేషన్ జరిగి మొక్కలలో పూలు మరియు ఫలాలా అభివృద్ధి ప్రక్రియ జరుగుతుందని. భూమిపై ఉన్నటువంటి ప్రతి ప్రాణికి ఎంతో ముఖ్యమైన ఆక్సిజన్ ను మొక్కల ద్వారా మాత్రమే లభిస్తుందని, మొక్కలు లేకుంటే భూమిపై ఏ ప్రాణి కుడా జివించలేదు అని తెలిపారు. సందర్భంగా సుమారు వంద మంది విద్యార్థులకు మొక్కలను అందించటం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి కుడా బాల్య దశానుండే మెక్కలను నాటటం హాబీగా చేసుకోవాలని సూచించారు. తదనతరం అడ్వైజరీ ఫారెస్ట్ జిఎం,ఓసి 5 డంపు ను పరిశిలించారు. డంపు పై ఇదివరకే పెట్టిన మొక్కలను పరిశీలించారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా డంపు పై నాటుతున్న వివిధ రకాల మొక్కలను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షన కోసం సింగరేణి ద్వారా విరివిగా మొక్కలను నాటటం ఒక గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో డిజీ.ఎం ఫారెస్ట్ బానోతు కర్ణ, రెయిన్ బో స్కూల్ కరస్పండేంట్ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
12 జూలై 2025


# ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

## ప్రభుత్వ వైఫల్యాలను తెలియచెప్పేందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి :** జగన్ ను తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు కార్యకర్తలు, నాయకులు శాయశక్తులా కృషి చేయాలి బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి రామాపురంలో జరిగిన రామాపురం మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి తో కలసి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను తీసుకెళ్ళుదామని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రామాపురంలోని మండల కన్వీనర్ గడికోట జనార్దన రెడ్డి అధ్యక్షతన జరిగిన రామాపురం మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ, హిందూపురం వైఎస్ఆర్ సిపి పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వైఎస్ఆర్ సిపి కమిటీలు, అనుబంధ విభాగాలు,సర్పంచ్ లు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలుకు ఈ కార్యక్రమంపై స్పష్టమైన దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి కార్యకర్తలు, నాయకులకు దిశ,నిర్దేశం చేస్తూ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టు బడి సాయం ఇంతవరకూ అందలేదన్నారు. బీసీ లకు 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామని చెప్పి ఇవ్వకుం డా మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా,నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. విద్యుత్ బిల్లులను పెంచారన్నారు.

### కూటమి మోసాలను వివరిద్దాం..

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో" పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియ జేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వ పద్నాలుగు నెలల పాలనలో ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ శ్రీకారం చుట్టిన బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల నాయకులు ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ ఈ బృహత్తర కార్యక్రమం పై గ్రామాలలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని అందరికీ తెలియ జేయాలన్నారు.గ్రామ గ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారం చేయాలని, ఆ గ్రామం లో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాలన వైఫల్యాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి క్రమశిక్షణ తో నిర్వహించి రామాపురం మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ప్రజల్లో చైతన్యం నింపి, టి డి పి మోసాలపై స్పష్టత నిస్తూ, జగన్ పాలనలో అమలైన సంక్షేమ పథకాలను వివరించి గత జగన్ పాలనకు, నేటి కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసాలను వివరించాలన్నారు.

### QR కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలి

ప్రజలకు చేరువయ్యేందుకు ఈ కార్యక్రమంలో QR కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని శ్రీకాంత్ రెడ్డి వివరించారు.ప్రజా సమస్యలపై జగన్ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తుంటే ప్రభుత్వానికి భయం పెరుగుతోంది ప్రజా సమస్యలపై జగన్ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తుంటే ప్రభుత్వానికి భయం పెరుగుతోందన్నారు. గుంటూరులో మిర్చి రైతుల సమస్యలపైన,పొదిలో పొగాకు రైతుల సమస్యలపైన, బంగారుపాళ్యం లో మామిడి రైతుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం పై జగన్ ఒత్తిడి చేశారన్నారు.జగన్ ఒత్తిడి చేస్తుంటేనే ప్రభుత్వ పెద్దలు సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లుచున్నారన్నారు. జగన్ బంగారు పాళ్యం పర్యటనలో ఎస్ పి స్థాయి అధికారులే తాళ్ళు పట్టుకుని రైతులను రానీయకుండా అడ్డుకున్నారని, కానీ రైతులు ఆ ఆంక్షలును అభిమానంతో దాటుకుంటూ జగన్ దగ్గరకు వచ్చి తమ సమస్యలను చెప్పుకున్నారన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేయడంతో పాటు నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసా రాయచోటిని జిల్లా కేంద్రం చేయడంతో పాటు నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. తమ హయాంలో వెలిగల్లు నీటిని రామాపురం మండలంలో హసనాపురం గ్రామం లోని చెరువుల వరకు నీటిని అందించామన్నారు. కాలేటివాగు ప్రాజెక్ట్ పనులు నలభై శాతం పూర్తయ్యాయన్నారు. అర్హులందరికీ పక్కా గృహాలను అందివ్వడం జరిగిందన్నారు.

### కార్యకర్తలకు,నాయకులకు తోడుగా నిలుస్తా

వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు, నాయకులకు ఏ ఇబ్బంది జరిగినా తోడుగా నిలుస్తానన్నారు. ఏ గ్రామమంలోనైనా మన పార్టీ వారు ఇబ్బందిపడితే మనమందరం ఏకమై, పిడికిలి బిగించి , అధికార పార్టీ అన్యాయాలు, అక్రమాలను తిప్పిగొట్టాలన్నారు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు.అందరమూ కలసి కట్టుగా, తోడుగా, ఒక కుటుంభంలా ఉండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు.

### హామీలను మరచే చరిత్ర చంద్రబాబుది:

హిందూపురం పరిశీలకు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి హామీలను మరచే చరిత్ర చంద్రబాబుకు ఉందని వైఎస్ఆర్ సిపి హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ సిపి పోరాటాలతోనే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం ను అమలు చేసిందన్నారు. జగన్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అయ్యాయని, ప్రభుత్వ పాఠశాలలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. గత ఐదేళ్లలో అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి రాయచోటిని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. చంద్రబాబుకు ప్రచార యావ ఎక్కువన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు.జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, మాజీ ఎంపిపి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు పెద్దిరెడ్డి,ఆదినారాయణ రెడ్డి, వైస్ ఎంపిపి బాబు, సర్పంచ్ లు అయోధ్యాపురం నాగభూషన్ రెడ్డి, వెంకట రెడ్డి, ఆయూబ్, ముంగర సుబ్బయ్య, ఆంజనేయులు, రఘు, రామాంజులు, సూరం వెంకట సుబ్బారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు మురళీ మోహన్ రెడ్డి , రాజారెడ్డి, విశ్రాంత లెక్షరర్ ఈశ్వర్ రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, హుసేన్, నక్కా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఇచ్చిన హామీ నెరవేర్చనీ అసమర్థ ప్రభుత్వం

## 6000 పెన్షన్ వెంటనే అమలు చేయాలి,లేనిపక్షంలో ఆగస్టు లో మహా ధర్నా -వడ్లూరి పర్శరాములు



**నేటి సాక్షి, బెజ్జంకి:** కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు 6000 రూ . పెన్షన్ వెంటనే మంజూరు చేయాలనీ లేనిపక్షంలో ఆగస్టు 13 న హైదరాబాద్ కేంద్రంగా మహాధర్నాకు దిగుతామని వడ్లురి పర్శరాములు అన్నారు. మండల కేంద్రంలో అంబెడ్కర్ కూడలి వద్ద ఆయన ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులతో కలిసి మాట్లాడారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలను అనుసరిస్తూ సిద్దిపేట జిల్లా ఇంచార్జి మందుకుమార్ మాదిగ సారథ్యంలో మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు ,ఇంచార్జి చింతకింది పర్శరాములు మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు ఆసరా పించన్లు 4000 రూ. లు ,6000 రూపాయలు, స్థానిక ఎన్నికలలో 5% రిజర్వేషన్, తీవ్ర వైకల్యం కలిగిన వారికీ 15 వేల రూపాయల మేనిఫెస్టో లో పెట్టి అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని, పేదలకు అన్యాయం జరుగుతుందని,దానికి నిరసనగా ఛలో హైదరాబాద్ తలపెట్టడం జరిగిందని, ఆగస్టు 13 న వికలాంగుల సమస్యల మహాగర్జన మహా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మోదుంపెల్లి రాజు, బెజ్జంకి శంకర్ ,సీనియర్ నాయకులు మంకాల బాలయ్య, తాడిచెట్టు భూమయ్య, లింగాల బాబు,పెద్ద బాబు, పోతూరి మల్లేశం, పట్టణ అధ్యక్షులు బోనగిరి చంద్రయ్య, దివ్యాంగుల నాయకులు మల్ల అశోక్ , కొంపెల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

## గోసాలకి ఆహారాన్ని ఏర్పాటు చేసిన రామగుండం నియోజకవర్గ బిజేపి ఇంచార్జి కందుల సంధ్యారాణి



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజేపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, హిందూ సనాతన ధర్మ విలువల ఆరాధకుడు శ్రీ బండి సంజయ్ కుమార్. జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు గౌతమీనగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఎన్టిపిసి మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్. ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు మురళీధర్ శర్మ నేతృత్వంలో హనుమాన్ అభిషేకం, హోమం, మరియు ఆశీర్వచనాలతో ఘనంగా నిర్వహించారు. దేశ భద్రత, హిందూ ధర్మ పరిరక్షణ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ సేవల్ని కొనియాడుతూ దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు కలగాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని ఈ సందర్భంగా ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి హాజరై బండి సంజయ్ సేవా కార్యక్రమాలను గుర్తుచేసి నాయకత్వం దేశానికి, రాష్ట్రానికి మరింత వెలుగు తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గోశాలలో ఉన్న ఆవులకు ప్రత్యేక ఆహారాన్ని ఏర్పాటు చేశారు. గోమాత పూజ నిర్వహించి పశు సంరక్షణకు భారతీయ జనతా పార్టీ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది అన్నారు.ప్రజా సంక్షేమం, పశుసంరక్షణ, ధర్మ పరిరక్షణ కార్యక్రమాలు బండి సంజయ్ నాయకత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉరగొండ అపర్ణ బిజెపి సీనియర్ నాయకులు తోట కుమారస్వామి,సిలువేరు అంజి, ఈదునూరి చిరంజీవి,అయోధ్య తిరుపతి,ఆంకరి భరత్,దండు సాయి పవన్,జక్కన బాలు ,సిలారపు కళ్యాణ్,బూడిద హర్ష,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

## కరపత్రం ఆవిష్కరించిన మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నల్లగొండ జిల్లా 23వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కరపత్రాన్ని కార్మికుల అడ్డా వద్ద సహాయ కార్యదర్శి ధనావత్ శాంతి, సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా మహాసభల కరపత్రాన్ని మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ నల్లగొండ జిల్లా 23వ మహాసభ ను దేవరకొండ పట్టణంలో జులై 15 జులై 2025 జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరుపొంగు లక్ష్మయ్య, సుద్దబోయిన రాములు, రమేష్, రవి నాయక్, దాశ్రు, పాస్య, లింగ సైదులు, సూరయ్య, మంగయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈరోజు కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం సమావేశం



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆహ్వాన పత్రిక శనివారం రోజున జోగులాంబ గద్వాల జిల్లా కి ఇంచార్జిగా వ్యవహరిస్తున్న కుసుమ కుమార్ మరియు ఏఐసీసీ కార్యదర్శి, డాక్టర్ఎస్.ఏ.సంపత్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని హరిత టూరిజం హొటల్ నందు ఉదయం 10:30 గంటలకు ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం సమావేశానికి కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి కుసుమ కుమార్ గారు హాజరవుతారు.కావున గద్వాల నియోజకవర్గంలోని వివిధ స్థాయిల చైర్మన్లు, మాజీ చైర్మన్లు, అన్ని మండలాల, గ్రామాల ముఖ్య నాయకులు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, యువజన, విద్యార్థి నాయకులు, బ్లాక్ ,మండల అధ్యక్షులు,పెద్ద ఎత్తున పాల్గొనగలరు

# సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ కు వినతి

## వినతి పత్రం ఇచ్చిన వార్డు అసిస్టెంట్లు



**నేడు సాక్షి గోదావరిఖని (రమేష్) :** సింగరేణి వార్డు అసిస్టెంట్ లకు గ్రేడ్ ఈ ప్రమోషన్ లు ఇప్పించండి సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పని చేస్తున్న వార్డు అసిస్టెంట్ లకు గ్రేడ్ ఈ ప్రమోషన్ లు ఇవ్వాలని కోరుతూ గురువారం గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ కు వచ్చిన సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ను వార్డు అసిస్టెంట్ లు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. తమకు కోల్ ఇండియాలో ఇచ్చిన విధంగా గ్రేడ్ ఈ ప్రమోషన్ లు ఇవ్వాలని వార్డు అసిస్టెంట్ లు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్య వైద్యాధికారి తగు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వార్డు అసిస్టెంట్ లు సంతోష్, అనిల్ భాస్కర్, అఫ్సర్ పాషా, విద్యా సాగర్, గోపిక్రిష్ణ, పోచంపల్లి శ్రీనివాస్, కుమారస్వామి, శ్రీకాంత్ , అఖిల్, రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

# నూతన పంచాయతీ భవనం



**నేటి సాక్షి, కోటపల్లి :** చెన్నూరు నియోజక వర్గంలోని కోటపల్లి మండలం మల్లంపేట గ్రామంలో మంజూరైన గ్రామ పంచాయతీ నూతన భవనానికి ముగ్గు పోయడం జరిగింది.భవన్ నిర్మాణ పనులు కూడా త్వరగా పూర్తి చేస్తామని పంచాయతీ రాజ్ ఏఈ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీవిద్య , కాంగ్రెస్ పార్టీ కోటపల్లి మండల మాజీ అధ్యక్షులు కాట్రాల మల్లయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**నేటి సాక్షి ప్రతినిధి (బాపట్ల)జూలై11 :** ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో బాపట్ల పట్టణంలోని 1వ వార్డులో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమా లను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికా రులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నా మని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, క్లస్టర్ , యూనిట్ , బూత్ ఇన్ ఛార్జ్, వార్డు కమిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డులో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

- డ్రైనేజీ పూడిక తీత పనులను స్వయంగా పరిశీలన
- మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి (బాపట్ల)జూలై11 :** బాపట్ల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పలు వార్డులో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి అన్నారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డ్ లలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. సూర్యలంక రోడ్డు నందు వివేక ఫాస్టర్ స్కూల్ దగ్గర డ్రైనేజీ పూడిక తీత పనులను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. గత కొంతకాలం నుండి పూడిక పనులను చేయనందువల్ల డ్రైనేజీ నందు మట్టి నిల్వలు అధికంగా పేరుకుపోయి ఉండడం ద్వారా పారుదల సరిగా లేనందున దుర్గంధం వెదజల్లుతూ ఆ ప్రాంతవాసులు చాలా ఇబ్బందులు పడ్డారు. కమిషనర్ చొరవతో యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీ పూడిక పనులు పూర్తిస్థాయిలో పూర్తవడం ద్వారా ఆ ప్రాంతవాసులు కమిషనర్ కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కర్లపాలెం రోడ్ లోని మార్కెట్ యార్డ్ ఎదురుగా గల పురపాలక సంఘ స్థలాన్ని కమిషనర్ పరిశీలించారు. స్థలం అంతా పిచ్చి మొక్కలతో పూర్తిగా నిండి ఉండడం వలన జె.సి.బి ద్వారా పిచ్చి మొక్కలు మొత్తాన్ని తొలగించడం, సదరు స్థలమును చదును చేయు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. తదుపరి 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ నందు P-4 ద్వారా కమిషనర్ గారు దత్తత తీసుకున్నటువంటి బంగారు కుటుంబమైన ముదిగండి సంధ్య వారి స్వగృహాన్ని సందర్శించారు. కుటుంబ పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. వారి పిల్లలైన ఆదిలక్ష్మి,శివయ్య, దుర్గబాబులతో కాసేపు సరదాగా ముచ్చటించారు. పాఠశాలకు వెళుతున్నారా లేదా అని ఆరాతీశారు . అనంతరం వారు చదువుతున్న ట్యూషన్ దగ్గరకు స్వయంగా వెళ్లారు అక్కడ ఉన్న ట్యూషన్ అధ్యాపకునితో పిల్లల యొక్క చదువు తీరును గురించి స్వయంగా కొంచెం సేపు మాట్లాడి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాను తనను స్వయంగా కలవాలని భరోసా ఇచ్చారు. అనంతరం సూర్యలంక రోడ్ లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ఆహార నాణ్యత గురించి అక్కడికి వచ్చిన ప్రజలను అడిగి తెలుసుకున్నారు

# బాధితుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తా

## చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య



**నేటి సాక్షి ప్రతినిధి (చీరాల) జూలై11 :** రాష్ట్రంలో ఉన్న ప్రజల సమస్యను పరిష్కారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా దర్బార్ అనే కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం చీరాల క్యాంపు కార్యాలయం నందు శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ప్రజలు నేరుగా ప్రజాదర్బార్లో ఎమ్మెల్యేని కలిసి తమ సమస్యలను స్వయంగా చెప్పుకున్నారు వెంటనే ఎమ్మెల్యే ప్రతి అర్జీ చూసి మీ సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రజా దర్బార్ దర్వాజా ప్రతి సమస్యలను పరిష్కారం చేసే దిశగా పనిచేస్తామన్నారు .బాధితుల సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో సుమారుగా 165 అర్జీలు రాగా అందులో పింఛన్ 45 ఇళ్ల స్థలాలు 120 అర్జీలు ఇతర సమస్యలు ఐదు అర్జీలు వచ్చాయని ఇందుకు సంబంధించిన అధికారులకు త్వరగా పరిష్కారం చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ ,ఏఎంసీ చైర్మన్ జనార్ధన్, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం ,తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బైక్ ర్యాలీని వాయిదా వేస్తున్నాం



## మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**నేటిసాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :**డబల్ రోడ్డు పనులు జరగడం లేదని వెంటనే డబుల్ రోడ్డు వేయాలని ఈనెల 12. బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గన్నేరువరం నుండి గుండ్లపల్లి వరకు నిర్వహించనున్న బైక్ ర్యాలీని పోలీసుల సూచన మేరకు చట్టాన్ని గౌరవించి మరో నెల రోజులు వాయిదా వేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాము డబుల్ రోడ్డు పనులు చేయాలని ఉద్దేశంతో ప్రజల కోరిక మేరకు బైక్ ర్యాలీ నిర్వహించడానికి సిద్ధమయ్యామని ఆ ఉద్దేశంతోటే పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని, బదులుగా కాంగ్రెస్ నాయకులు అసభ్యకరమైన పోస్టర్ల ఆవిష్కరించి ఉద్రిక్త వాతావరణంను సృష్టించారని ఆరోపించారు. వారి అధికార బలంతో అనుమతి లేకుండా చేయడం జరిగిందని అయినప్పటికీ. చట్టాన్ని గౌరవించి మరో నెల రోజులు కార్యక్రమాన్ని వాయిద వేస్తూ కాంగ్రెస్ నాయకులకు రోడ్డు పూర్తి చేయడానికి మరో నెల రోజులు సమయం ఇస్తున్నామని అప్పటికి పనులు పూర్తి చేయకపోతే అన్ని అనుమతులతో బైక్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ రసమయి బాలకిషన్ అని అది ప్రజలు గుర్తిస్తారని అన్నారు. గడచిన పదేళ్లలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేసి గన్నేరువరం మండలాన్ని ఏర్పాటు చేసి కాళేశ్వర జలాలు తీసుకొచ్చిన ఘనత రసమయ బాలకిషన్ అని అన్నారు. ఇప్పటికైనా కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెట్టి తన హయాంలో మొదలుపెట్టిన అన్ని రోడ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. తాను తీసుకొచ్చిన రోడ్లు, అభివృద్ధి పనులు పూర్తి చేసే వరకు ప్రజా క్షేత్రంలో పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంప వెంకన్న మాజీ జెడ్పిటిసిలు సిద్ధం వేణు, మాడుగుల రవీందర్ రెడ్డి, శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పాకాల మైపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, న్యాత సుధాకర్, పుల్లెల లక్ష్మణ్ మీసాల ప్రభాకర్, బోయిని కుమార్, బొడ్డు శ్రీనివాస్, సమ్మెట అనిల్ అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

## బిఆర్ఎస్ శ్రేణులు



**నేటి సాక్షి(జగదీశ్వర్) వెల్గటూర్ :**జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట గ్రామం లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కిషన్ రావుపేట గ్రామ శాఖ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం వెల్గటూర్ మండల పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచందర్ గౌడ్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్ల గురించి గ్రామ మండల నాయకులు చర్చించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో, జూపాక కుమార్, మూగల సత్యం, ముల్కల గంగారం, పత్తిపాక వెంకటేష్, కొప్పుల సురేష్, గంగుల నగేష్, కుశనపల్లి రవి, కనపర్తి సుధాకర్ రావు, దోర్నెట్టి మల్లేశం, భోగె రాజయ్య, అలుగునూర్ సతీష్, కుమ్మరి వెంకటేష్, మేరుగు కొమరయ్య, పూదరి రాజేందర్, నైనాల అజయ్, అన్నమనేని వెంకటేశ్వరరావు, పిట్టల సంతోష్, బాలసాని సత్యం, మోకనపల్లి బాబు, కొదురుపాక అనిల్, గౌరు తిరుపతి, తరాల చంద్రయ్య, తరాల తిరుపతి, తాళ్ల పెల్లి సత్తయ్య, అలుగునూర్ మల్లేష్, కళ్ళు ప్రశాంత్, కీకల ఆదిత్య, ఏదునూరి చందు, పులి పోచయ్య, మోకిన పెల్లి సాగర్, కళు ళ సంజయ్, గౌరు సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు త్రాగి యువకుడు మృతి

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** తేదీ 08.07. 2025 నాడు వంగపహాడ్ గ్రామానికి చెందిన దుప్పటి లితిన్ తండ్రి రాజు, వయస్సు 25 సంవత్సరాలు అతను తమ గ్రామం లోని గుట్టల వద్ద గడ్డి మందు త్రాగి ఆపస్మరక స్థితిలో పడి ఉండగా అతన్ని ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. తండ్రి రాజు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని హసన్ పర్తి పోలీసులు తెలిపారు.

# ఖబర్ధార్ రేవంత్ రెడ్డి

## బీఆర్ఎస్ శ్రేణులు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** 42 శాతం బీసీ రిజర్వేషన్ల పై రేవంత్ రెడ్డి సర్కార్ డ్రామాలు నిరసిస్తూ ర్యాలీ, దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్ శ్రేణులు. ఈ సందర్భంగా రాష్ట్ర స్పోర్ట్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, బీఆర్ఎస్ వీ ప్రెసిడెంట్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ లను బలవంతంగా అరెస్ట్ చేసి,బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినా బిఆర్ఎస్ యువ నాయకులు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు రామకృష్ణ ముదిరాజ్, పిడి ఎస్ యు గంజిపేట రాజు, బిసి శ్రీనివాస్ రాజు, నడిగడ్డ వీరేష్, అంజి, వీరేష్ గౌడ్, వీరేష్, చిన్న, మరియు తదితరులు పాల్గున్నారు

# ప్రజా క్షేత్రంలో పల్లా నిండు నూరేళ్ళు సేవలు అందించాలి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** కాకతీయ యూనిర్సిటీ బిఆర్ఎస్వీ కేయూ ఇంచార్జ్ డాక్టర్ జెట్టి రాజేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాకతీయ విశ్వ విద్యాలయంలో భారత రాష్ట్ర సమితి జనగామ శాసన సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాకతీయ విశ్వ విద్యాలయం ప్రాంగణం లోని గ్రంథాలయంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్వి సీనియర్ నాయకులు డాక్టర్ పాలమాకుల కొమురయ్య మరియు డాక్టర్ ఆరూరి రంజిత్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజా క్షేత్రంలో ప్రజలకు మరింత సేవ చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాకతీయ విశ్వ విద్యాలయం బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కందికొండ తిరుపతి కేయూ నాయకులు సురేష్ ప్రవీణ రాజేష్ రాకేష్ అనిల్ కుమార్ అనిల్ కుమార్ సునీల్ కుమార్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
12 జూలై 2025


# ఆడపిల్లల భద్రతపై సఖి టీం వారిచే అవగాహన

**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శుక్రవారం విద్యార్థులకు సఖి టీం వారిచే ఆడపిల్లల భద్రత విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు సఖి టీం CA కట్కూరి లావణ్య మరియు వారి బృందం హైస్కూలు విద్యార్థులకు అవగాహన సదస్సు లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఫోక్సో చట్టం యొక్క విశిష్టతను ఫోక్సో చట్టం వలన చెడు మార్గంలో పయనించేవారు జైలుకు వెళ్తారని, అలాగే మైనర్ మరియు మేజర్ వయస్సు యొక్క తేడాలను అలాగే ఆడపిల్లలకు భద్రతాపరమైన ఏవైనా సమస్యలు ఉంటే, ధైర్యంగా 181 సఖి టీం టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి విషయాలను చెప్పి సహాయం తీసుకోవచ్చునని, సమాజంలో నేడు యువత చెడు మార్గంలో ప్రయాణిస్తుంది. కాబట్టి సాధ్యమైనంత వరకు అనవసరమైన విషయాలలో జోక్యం చేసుకోకుండా చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలని,మరియు ఎవరైనా ఏ రకంగానైనా బయట వ్యక్తులు గాని స్కూలు వ్యక్తులు గాని ఇబ్బంది కలిగించిన వెంటనే స్కూల్ యాజమాన్యానికి తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి వెంటనే తెలియజేయడం వలన సమస్యను రాకుండా చేసుకోవచ్చని వివరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ ప్రబంధకారిణీ మరియు సమితి సభ్యులు అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.



# బల్దియా ప్రధాన కార్యాలయ ఆకస్మిక తనిఖీ

**విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మలేరియా ఉద్యోగి నెల జీతం నిలుపుదలకు ఆదేశించిన కమిషనర్**

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ, ఉద్యోగులు పనిచేసే వాతవరణాన్ని కల్పించాలని వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పాత భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్, మొదటి, 2వ అంతస్తుల లోని అన్ని విభాగాలను కమీషనర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డ్ ల గది, కంట్రోల్ రూమ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, మలేరియా, అకౌంట్, కంప్యూటర్, ఎస్టాబ్లిష్మెంట్ విభాగాలను పరిశీలించి ఆయా విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది జాబ్ చార్ట్, ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. ఆయా అంతస్తులోని పలు విభాగాలలో మరమ్మతులు నిర్వహించుటకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని అదనపు కమిషనర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా మలేరియా విభాగంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మలేరియా విభాగం ఉద్యోగిని గమనించిన కమిషనర్ వెంటనే అతని ఈ నెల జీతం మంజూరు చేయకూడదని (నిలుపుదల) అదనపు కమిషనర్ ను ఆదేశించారు. కమిషనర్ వెంట బల్దియా అదనపు కమీషనర్ జోనా, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఎంహెచ్ఓ రాజేష్, పర్యవేక్షకులు ఆనంద్, రామకృష్ణ, దేవేందర్, ఐటి మేనేజర్ రమేష్ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించిన జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉన్న ప్రజలకు నిర్వహిస్తున్నటువంటి పరీక్షలలో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎక్స్ రే పరీక్షల తీరును అలాగే ఇంకా ఎక్కువ మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ టీబీ హాస్పిటల్ ను సందర్శించారు. ఆసుపత్రిలో ప్రతి రోజు ఎన్ని ఎక్స్ రే లు తీస్తున్నారు, ఇంకా ఎక్కువ చేయడానికి అవకాశం ఉందా, ఇప్పటివరకు ఎన్ని ఎక్స్ రే లు తీశారని అని జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా ప్రస్తుతం 30 నుంచి 40 వరకూ తీస్తున్నామని, ఇప్పటి వరకు 220 తీశామని 90 నుండి 100 వరకు తీసే అవకాశం ఉందని కానీ ఒక్కరే రేడియోగ్రాఫర్ అందుబాటు లో ఉన్నారని టీబీ ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలుపగా పీహెచ్సీలలో ఎక్కడైనా రేడియోగ్రాఫర్ ఉన్నట్లయితే టీబీ ఆసుపత్రికి డిప్యూటీ చేయాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. ఆసుపత్రిలోని ఓపి విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి లో ఉన్న డయాగ్నొస్టిక్ విభాగాన్ని సందర్శించి అక్కడ ఉన్న ఎక్స్ రే మిషను అలాగే రోజువారి సామర్థ్యాన్ని అందుబాటు లో ఉన్న టెక్నీషియన్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం టీబీ చికిత్స పొందుతున్నటువంటి వ్యాధిగ్రస్తులందరికీ ముందుగా ఒక నెల పోషకాహార కిట్ అందించాలని మిగతా చికిత్స కాలంలో కూడా వారికి పోషకాహార కిట్ అందించే దిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ అప్పయ్య టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు టీహబ్ మేనేజర్ కౌముది, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ లకు 42% రిజర్వేషన్ ల పేరు తో మరో మోసం



**కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ ల పేరు తో మరో మోసం**

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రం లో విద్యార్థి విభాగ మండల అధ్యక్షుడు అవారి చందు ఆధ్వర్యం లో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అవారీ చందు మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్ పేరుతో మరో మోసానికి ప్రభుత్వం తెరలేపారని విమర్శించడం జరిగింది. గతం లో సొంతంగా ఆర్డినెన్సు తీసుకొచ్చిన ఒక్క రాష్ట్రం లో కూడా రిజర్వేషన్ లు అమలు కాలేదు అని అన్నారు.చట్టబద్దత లేని ఆర్డినెన్సు కోర్టు లో నిలబడదు అని తెలిసి ముందుకు సాగి ఇస్తున్నాం అని ప్రచారం చేసుకొని ఎవరో కోర్టు కి పోతే ప్రతిపక్షాల మీద నెట్టాలి అనే దుర్బుద్ధి తో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుంది అని అన్నారు.స్థానిక ఎన్నికల నుండి తప్పించుకునేందుకే ఈ తరహా మోసాలు చేస్తున్నారు అని అన్నారు.చివరికి ప్రభుత్వమే ఎవరితో ఒక్కరితో కోర్టు లో కేసు వేసి ఎన్నికల నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని జోస్యం చెప్పారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ లు ఇవ్వకుంటే బీసీలు స్థానిక ఎన్నికల్లో మీకు రాజకీయ సమాధి కడుతారు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బొల్లం రమేష్ విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బలభక్తుల కిషన్,యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్, ఉపాధ్యక్షులు కూన రాజేందర్, మాటేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# నదితీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తం




**నేటి సాక్షి,వేమనపల్లి :** ప్రాణహిత తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు కోరారు.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తోడు ప్రాజెక్టుల నుంచి విడుదల చేయగా ప్రాణహిత బ్యాక్ వాటర్ ద్వారా వేమనపల్లి నుండి సుంపుటం రోడ్డు,ముల్కలపేట నుండి రాచర్ల రోడ్డును శుక్రవారం చెన్నూరు రూరల్ సిఐ బన్సీలాల్,నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్,కోటపల్లి ఎస్సై రాజేందర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ ప్రాణహిత వరద ఉధృతి తగ్గుముఖం పడడంతో శనివారం వరకు ఈ రెండు మార్గాలు ప్రయాణికులను అనుమతిస్తామనీ అలాగే చేపలు పట్టేవారు ప్రాణహిత నదిపై నాటుపడవల ద్వారా వెళ్లకూడదని తెలియజేసారు.

# మున్సిపల్ సిబ్బందికి వైద్య సేవలు




**నేటి సాక్షి: ఎడ్ల శివకుమార్.రాజేంద్రనగర్ ప్రతినిధి, జులై 11 :** నార్సింగి పురపాలక సంఘం కమీషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం జరిగింది.కమీషనర్ డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేటివ్ గారి ఆదేశముల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమంలో భాగంగా ఈ వైద్య ఆరోగ్య శిబిరం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డి నరేష్ కుమార్ సార్, డాక్టర్లు, ఎంపిహెచ్ఎ (ఎఫ్)లు, వార్డ్ ఆఫీసర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్ పిలు, ఆశా వర్కర్లు,శానిటరీ జవాన్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ దీపక్ కుమార్**



**నేటి సాక్షి, కోటపల్లి:** కోటపల్లి మండలంలోని ప్రాణహిత నది సరిహద్దు ప్రాంతాలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఎగువన భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలంలోని శీర్ష గ్రామం, వేమనపల్లి మండలం లోని రాచర్ల గ్రామాలను సందర్శించారు.నది లోకి చేపల వేటకు వెళ్లొద్దని, నాటు పడవలలో ప్రయాణం చేయొద్దని అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాఘవేంద్ర రావు, సీఐ బన్సీలాల్ , ఎస్సై రాజేందర్, ఎంపీడీవో లక్ష్మయ్య, ఏవో సాయి కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



**నేటి సాక్షి,వేమనపల్లి :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా నాగారం అడవిలో తాత్కాలిక రోడ్డు గుంతలు పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన మాజీ జడ్పీటీసీ ఆర్.సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకు వెళ్లగా శుక్రవారం రోజు చెడిపోయిన గుంతలలో ట్రాక్టర్ సాయంతో మెటల్ కంకర పోసి రోడ్డును తాత్కాలిక మరమ్మతులు చేయించారు.వారు మాట్లాడుతూ ఇట్టి రోడ్డును శాశ్వతంగా రోడ్డు వేయడానికి అటవీశాఖ అనుమతుల కొరకు ఉన్నత అధికారులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇప్పటికే అనేక సార్లు విన్నపించడం జరిగిందని అటవీశాఖ అనుమతులు రాగానే ఇట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.వీరితో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ,మాజీ వైస్ ఎంపీపీ ఒడిల రాజన్న,మాజీ సర్పంచ్ లు గాలి మధు,తోకల రాంచందర్,నీకాడి భగవంత్,ఇగురం జగన్,మాజీ ఎంపీటీసీ అదే శంకర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
20
శనివారం
12 జూలై 2025

# తప్పిపోయిన బాలికను తల్లి దండ్రులకు అప్పగింత



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** తాడిచర్ల మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకి చెందిన ఉల్లిగంటి సంపత్ కుమార్తె అయిన నిత్య 9 సంవత్సరాలు హనుమకొండ హంటర్ రోడ్ లో గల టిజిఎస్ఆర్ యస్ సోషల్ వెల్ఫేర్ లో 5వ తరగతి చదువుతుంది. గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో హాస్టల్ నుండి నిత్య అకస్మాత్తుగా బయటికి వెళ్లగా హాస్టల్లో విధులు నిర్వహించే జూనియర్ అసిస్టెంట్ బైరి ఉమా పాప లేదని తెలిసి ఎంత వెతికినా కనిపించక పోగా సుబేదారి ఇన్స్పెక్టర్ యం. రంజిత్ కుమార్ కి తెలుపగా వారి సిబ్బందితో సి సి కెమెరాలు పరిశీలించి పద్మాక్షమ్మ గుట్ట దగ్గర ఉందని తెలుసుకుని పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి శ్రీ నిత్య తల్లిదండ్రులకి అప్పగించారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :**జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున గొల్లపల్లి ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి మరియు తమ సిబ్బందితో యుక్తంగా వాహన తనిఖీలు నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని 8 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించనైనది. వాహనదారులు ప్రతి ఒక్కరూ విధిగా వాహన పత్రాలు మరియు వాహనాలకు నెంబర్ ప్లేట్లు బిగించుకోవాలని కోరనైనది. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి సూచించారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలు సీజ్

**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని చిల్వకోడూర్ గ్రామ శివారులో బసంత్ నగర్ నుండి నిజామాబాద్ కు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్ లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు

# పిచ్చి కుక్క స్వైర విహారం

## ఎనిమిది మందిని గాయపర్చిన పిచ్చి కుక్క



**నేటి సాక్షి, మెట్ పల్లి :** మెట్ పల్లి పట్టణంలోని బోయవాడలో శుక్రవారం పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది.కాలనిలోని విద్యార్థులు పాఠశాలకు వెళుతున్న ఆరుగురుపైన దాడి చేసి కరిచింది.అలాగే తన కూతురితిని పాఠశాలకు తీసుకెళు తుండగా ఆ పాపను, మహిళను కూడా అదే కుక్క గాయపరిచింది.ఎనిమిది మందిని కుక్క కరిచి గాయాలపాలు చేసింది. స్థానికులు గాయపడిన వారిని వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థులకు తొడ మోకాలి భాగంలో రక్త గాయాలు అయ్యేలా కుక్క గాయపరిచింది. కుక్క కరిచిన ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే పిచ్చి కుక్కలను పట్టణం నుండి బయటకు తరలించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.గాయపడిన ఎనిమిది మందికి చికిత్స చేసినట్లు డాక్టర్ సాజిద్ చెప్పారు. ప్రస్తుతం వారికి ఎలాంటి హానీ లేదని డాక్టర్ పేర్కొన్నారు.

# స్కూల్ వ్యాన్ బోల్తా..

## ఆరుగురికి తీవ్ర గాయాలు



**నేటి సాక్షి,మంచిర్యాల జిల్లా :** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం నర్వ గ్రామ సమీపంలో శ్రీరాంపూర్2లోని ఓ పబ్లిక్ స్కూల్ టాటా ఎస్ వ్యాన్ బోల్తా పడింది.23 మంది విద్యార్థులలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి.డ్రైవర్ సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ..అజాగ్రత్తగా నడపడంతో ప్రమాదం జరిగిందని విద్యార్థులు తెలిపారు.గాయపడినవారిని మెడిలైఫ్ ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణం అయిన డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు.

# నెంబర్ ప్లేట్స్ లేని 316 వాహనాలు సీజ్



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రిజిస్ట్రేషన్ నంబర్ లేని, నంబర్ ప్లేట్ దాచి,కొన్ని నంబర్లు తొలగించిన వాహనాలను గుర్తించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది వివిధ టీంలు గా ఏర్పడి ఏక కాలంలో ముమ్మర తనిఖీ లు చేసారు. వాహనాల తనిఖీ చేయగా ఇందులో సరైన నెంబర్ ప్లేట్స్ లేని 316 వాహనాలను సీజ్ చేయడం జరిగింది. నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలను, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గుర్తించి వాటికి సరైన నెంబర్ ప్లేట్లను బిగించిన తర్వాత వాహనాలను విడిచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా , ఇష్టారీతిన వాహన నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేయడం కొందరు వాహనదారులు ట్రాఫిక్ ఈ చలాన్ నుంచి తప్పించుకోవడం కోసం వాహనాలపై ఫ్యాన్సీ నంబర్ తో పాటు తప్పుడు నంబర్ లు సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆయా నంబర్ ప్లేట్లపై వివిధ ఆకారాలు, డిజైన్లు, పదాలు, అక్ష రాలు గుర్తించలేనంతగా ఉంటున్నాయి. కొందరు కావాలనే వాటిని తొలగించడం, నంబర్ గుర్తించకుండా నెంబర్ ప్లేట్ విరగ్గొట్టడం చేస్తున్నారు. ఇలాంటి వారు వాహన తనిఖీల్లో పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించి తమ వాహనాల నెంబర్ ప్లేట్స్ నిబందనల ప్రకారం బిగించు కోవాలని, లేని పక్షం లో వాహనాలపై నంబర్ లేకుండా, నిబందనలకు విరుద్ధంగా నెంబర్ ప్లేట్ ఏర్పాటు చేసి వాహనం నడిపితే వాహనదారుడి పై ఛీటింగ్ కేసులను నమోదు చేయబడుతాయని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ఉపయోగించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న దృష్ట్యా ఈ యొక్క తనిఖీలు నిరంతర నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లా పరిదిలోని ప్రజలు అందరు పోలీస్ వారికీ సహకరించలని కోరారు.

# కార్పోరేట్ నుంచి కేంద్ర మంత్రిగా బండి సంజయ్

## ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్.

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్ ఆద్వర్యంలో శుక్రవారం రుద్రంగి మండలకేంద్రంలో కేంద్రసహాయక మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేష్ మాట్లాడుతూ... విద్యార్థి పరిషత్ నాయకుడి నుంచి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తగా, కరీంనగర్ కార్పోరేట్ నుంచి బీజేపీలో సామాన్య నాయకుడికి, నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి ఎంపీ నుంచి కేంద్ర మంత్రి గా ఎదగడం బీజేపీ పార్టీ నిదర్శనం అని తెలిపారు. భారతీయ జనతా పార్టీ గ్రామ గ్రామాన విస్తరించడంలో బండి సంజయ్ కృషి ఎనలేనిదని



కొనియాడారు. కార్యకర్తకు భరోసా కల్పించడంలో బండి సంజయ్ ముందుం టారన్నారు. అటు కేంద్రమంత్రిగా ఇటు కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా సక్రమంగా బాధ్యతను నిర్వహిస్తూ గొప్ప పేరు సంపాదించుకున్నారన్నారు. బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు 20 వేల సైకిళ్లను పంపిణీ చేయడం ఆయన గొప్ప మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు.

# ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ వైద్యుల రాష్ట్ర స్థాయి సదస్సు

## ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** కాకతీయ మెడికల్ కాలేజీలో ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ వైద్యుల రాష్ట్రస్థాయి రెండు రోజుల సదస్సుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ మెడికల్ విభాగంలో ఫోరెన్సిక్, పాథాలజీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. నేర విచారణలో ఫోరెన్సిక్ ఆధారాల ప్రధానమని తెలిపారు. వైద్య పరమైన ఆధారాలను విశ్లేషించడం తో పాటు న్యాయ ప్రక్రియలో ఫోరెన్సిక్ వైద్యులు సహాయం చేస్తారని పేర్కొన్నారు. అనుమానాస్పద మరణాలు, హత్యలు, ప్రమాదాలు, ఆత్మహత్యల వంటి సందర్భాల్లో ఫోరెన్సిక్ వైద్యులు పాత్ర గొప్పదని అన్నారు. ఫోరెన్సిక్ వైద్యుల సమస్యలను పార్లమెంట్ వేదికగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.




ప్రతి ఏడాది ఫోరెన్సిక్ స్టేట్ కాన్ఫరెన్స్ నిర్వహించాలని తద్వారా ఏమైనా సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించు కోవచ్చని ఎంపీ తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ, కె యం సి ప్రిన్సిపల్ సంధ్య , ఫోరెన్సిక్ వైద్యుల రాష్ట్ర అధ్యక్షులు అభిజిత్ సుబేదా, ఉస్మానియా హెచ్ ఓ డి శ్రీధరాచారి, గాంధీ హెచ్ ఓ డి కృపా సింగ్, ఇతర ఫోరెన్సిక్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షణకు ముందస్తు చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నేటి సాక్షి,మంచిర్యాల జిల్లా :** ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల రక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.భారీ వర్షాలు సంభవించినప్పుడు ఏర్పడే వరదలు,విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు,ఆస్తులు నష్టపోకుండా సత్వరమే సేవలు అందించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.వరదలు,విపత్తులు సంభవించినప్పుడు సహాయం కోసం ప్రజలు కంట్రోల్ రూమ్ నం.08736- 250501 లో సంప్రదించవచ్చని,విద్యుత్ బిల్లులకు సంబంధించిన సమస్యలు సైతం వినియోగదారులు ఈ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. విద్యుత్ బిల్లుకు సంబంధించిన డాక్యుమెంట్లను వాట్సాప్ నం. 9492120078 కు పంపించాలని తెలిపారు.జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు,వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,జిల్లా అధికార యంత్రాంగం ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందిస్తుందని,ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

# కాంగ్రెస్ పై నిందలు వేస్తే బుద్ధి చెబుతాం

## మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగభూషణం

**నేటి సాక్షి - లక్షెట్టిపేట, (రేగుంట ప్రసాద్) :** కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఇందిరమ్మ ఇండ్ల విషయంలో లంచం అడుగుతున్నట్లు నిందలు వేస్తే గట్టిగా బుద్ధి చెబుతామని మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ఐబీ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఓ వ్యక్తి కుట్ర పూరితంగా వీడియోలు తీసి వాటిని విలేకరులకు, సోషల్ మీడియా లో వచ్చేలా ప్రోత్సహించా డన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా బలరావు పేట్ మాజీ సర్పంచ్ కందుల మోహన్ పై అసత్య ఆరోపణలతో వీడియోలు తీయించి విలేకరులకు పంపినట్లు తెలిసిందన్నారు. వేల్పుల భీమక్క కు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు రాలేని పరిస్థితి ఉంటే మానవతా దృక్పథంతో ప్రొసీడింగ్స్ ఇప్పించే ప్రయత్నం చేసినట్లు వివరించారు. తప్పుడు వీడియోలు చిత్రీకరించి కాంగ్రెస్ పార్టీని అభాసుపాలు చేస్తే సహించేది లేదన్నారు.ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మవద్దని కోరారు. విలేకరుల ముసుగులో కొందరు కాంగ్రెస్ పార్టీ ని బద్నామ్ చేయండి సరి కాదన్నారు. అంతేకాకుండా మీడియా కూడా బాధితుల నుంచి స్పష్టత తీసుకున్న తర్వాతనే కథనాలు రాయాలని తొందరపాటు పనికి రాదనీ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు పలువురు



నాయకులు మాట్లాడుతూ బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు పింగళి రమేష్, పట్టణ అధ్యక్షులు ఆరీఫ్, ఆర్టీఏ మెంబెర్ అంకతి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్, మాజీ సర్పంచ్ కందుల మోహన్, నలిమెల రాజు, గుత్తికొండ శ్రీధర్, యువజన నాయకులు సుమన్, వెంకటేష్,గోప రమేష్ పాల్గొన్నారు.